RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



12లో

రాఖీ పౌర్ణమి పై తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :114 శనివారం , ఆగుష్టు 09, 2025, పేజీలు -20 వెల :5/-




# కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

-ప్రతి పథకం వెనకా కమీషన్ల బాగోతం

-ఏ పనిచేసినా దోచుకేవడమే లక్ష్యం

-బిఆర్ఎస్ ఎదురుదాడితో తప్పించుకునే ఎత్తుగడ

-ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మంత్రి పొంగులేటి విమర్శలు

**హనుమకొండ,ఆగస్ట్ 8(ఆర్ఎన్ఎ):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమీషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. వారు ఏ పని చేసినా కమీషన్ల కోసమే చేశారని అన్నారు. తెలంగాణను అడ్డంగా దోచుకున్నారని మండిపడ్డారు. ప్రతి పథకంలో కమీషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. హన్మకొండ జిల్లాకేంద్రం బాలసముద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటు-న్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. - మిగతా2లో

# 11న బిజెపిలోకి గువ్వల బాలరాజు




-2లో

## మాటల్లేవు..మాట్లాడుకోవడాలు లేవు

-భారత్‌పై సుంకాల విషయంలో ట్రంప్ మంకుపట్టు

వివరాలు2లో

## బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం



- ఓట్ల దొంగతనానికి ఇసి సహకారం
- తన ఆరోపణలపై ఇసి ఎందుకు మౌనం
- వెంటనే ప్రజలకు నిజాలు వెల్లడించాలి
- బెంగళూరు సమావేశంలో రాహుల్ తీవ్ర విమర్శలు

వివరాలు 2లో..

2లో..



## కెటిఆర్‌కు రాఖీ కట్టిన లగచర్ల గిరిజన మహిళలు

## బిజెపితో బిఆర్ఎస్ పొత్తు సాధ్యమేనా

-బిసి బిల్లుపై ఇరుపార్టీలకు కాంగ్రెస్ సవాల్

-తాజా రాజకీయాలపై సర్వత్రా ఆసక్తి

వివరాలు2లో

## ఆవరిస్తున్న క్యుములో నింబస్

భారీ వర్షాలు పడతాయని హెచ్చరిక 2లో

## మెదక్ ఎంపి రఘునందన్‌కు బెదరింపులు

-సాయంత్రంలోగా చంపేస్తామంటూ ఫోన్ కాల్

**హైదరాబాద్,ఆగస్ట్ 8(ఆర్ఎన్ఎ):** బిజెపి మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి దుండగులు ఫోన్ చేసి బెదిరించారు. హైదరాబాద్‌లోనే ఉన్నామని, సాయంత్రంలోగా చంపేస్తామని హెచ్చరించారు. ఆయనకు ఇలా బెదిరింపు ఫోన్ కాల్ రావడం ఆరోసారి. తాజాగా 9404348431 నెంబర్ నుంచి ఫోన్ వచ్చినట్లు- పోలీసులకు ఫిర్యాదు అందింది. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. మొదటిసారి రఘునందన్ రావుకు జూన్ 23న బెదిరింపు కాల్ వచ్చింది. మావోయిస్టుల పేరుతో ఆయన్ను సాయంత్రంలోగా చంపేస్తామంటూ బెదిరించారు. దీంతో ఆయనకు భద్రతను పెంచారు. ఆ తర్వాత పలు మార్లు బెదిరింపు కాల్స్ వచ్చాయి. ప్రతీసారి కూడా ఆయనకు కాల్ చేసి ఇదే విధంగా దుండగులు బెదిరిస్తున్నారు. ముఖ్యంగా ఆపరేషన్ కగార్ ఆపాలని లేకుండా చంపేస్తామని.. దమ్ముంటే కాపాడు కోవాలని దుండగులు హెచ్చరిస్తున్నారు. దీంతో పోలీసులు ఆయనకు కట్టుదిట్టమైన భద్రతను కల్పించారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల



సిట్ విచారణ అనంతరం మీడియాతో బండి సంజయ్

-వ్యాపార, సినీ, రాజకీయ ప్రముఖుల బ్లాక్‌మెయిల్

-ఎన్నికల్లో పట్టుబడ్డ వందలకోట్లు కెసిఆర్ ఖాతాలోకే

-భార్యాభర్తల ఫోన్లుకూడా ట్యాప్ చేసిన దుర్మార్గులు

-అత్యధికంగా నా ఫోన్ ట్యాప్ జరిగింది

-ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష వేసినా తక్కువే

-సిట్ విచారణతో ఒరిగేదేమీ లేదు

-సిబిఐ విచాణతోనే దొంగలను పట్టుకునే ఛాన్స్

**హైదరాబాద్,ఆగస్ట్8:** ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోమారు డిమాండ్ చేశారు. ఇందులో లోతుగా విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. హైదరాబాద్‌లోని దిల్‌కుషా అతిథి గృహంలో సిట్ విచారణకు హాజరైన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని ఆరోపించారు. అందుకే కేసీఆర్ కుటుంబానికి సీఎం క్లీన్ చిట్ ఇచ్చారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సిట్‌కు అధికారాలు లేవని, విచారణతో కాలయాపన తప్ప ఇంకేం జరగదని అన్నారు. గతంలో భారత రాష్ట్ర సమితి దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోందని దుయ్యబట్టారు. సిబిఐ విచారణకు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అత్యధికంగా నా ఫోన్ కాల్స్‌నే ట్యాప్ చేశారు. నా కుటుంబ సభ్యులు, పని మనుషుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. భార్యాభర్తల ఫోన్లూ ట్యాప్ చేసి విన్నారు. నా వద్ద ఉన్న ఆధారాలు, సమాచారం అధికారులకు ఇచ్చాను. వాస్తవానికి మావోయిస్టులకు సంబంధించిన - మిగతా2లో

## కాళేశ్వరం నివేదిక ఇవ్వండి

-సిఎస్‌ను కోరిన హరీష్ రావు-

**హైదరాబాద్,ఆగస్ట్ 8:** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన పూర్తి నివేదికను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కోరారు. శుక్రవారం ఆయన సచివాలయానికి వెళ్లి సీఎస్ రామకృష్ణరావును కలిశారు. జస్టిస్ ఘోష్ ఇచ్చిన 665 పేజీల నివేదిక ప్రతులను ఇవ్వాలని కోరుతూ.. కేసీఆర్, హరీష్ రావు పేరుతో వేర్వేరు వినతి పత్రాలను అందజేశారు. అనంతరం వినతిపత్రాలు ఇచ్చినట్లు- రశీదులు తీసుకున్నారు. హరీశ్‌రావు విజ్ఞప్తిని పరిశీలించి చెబుతామని సీఎస్ చెప్పినట్లు- సమాచారం. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తదితరులు హరీష్ రావు వెంట ఉన్నారు.

## విద్యార్థులకు గుడ్‌న్యూస్..



**హైదరాబాద్ :** ఐటీఐ కోర్సుల్లో చేరాలనుకొనే విద్యార్థులకు టీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. హైదరాబాద్ శివారులోని హకీంపేట్‌లో TSRTC ఐటీఐ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఎనిమిది, పదో తరగతి విద్యార్హతతో మోటార్ వెహికల్ మెకానిక్, మెకానిక్ డీజిల్, వెల్డర్, పెయింటర్ ట్రేడ్‌లలో కోర్సులు అందిస్తున్నట్లు పేర్కొంది. అర్హులైన, ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆగస్టు 28లోగా తమ వెబ్‌సైట్‌లో http://iti.telangana.gov.in దరఖాస్తులు చేసుకోవాలని సూచించింది. వాక్ ఇన్ ఫేజ్‌లో ఆన్‌లైన్ అడ్మిషన్లు నిర్వహించనున్నారు. ఐటీఐ కోర్సుల్లో చేరాలనుకొనే విద్యార్థులు మరింత సమాచారం కోసం 9100664452, 6302649844, 040-69400000 ఫోన్ నంబర్లను సంప్రదించాలని టీజీఎస్ఆర్టీసీ సూచించింది. మెకానిక్ డీజిల్, వెల్డర్ కోర్సులు ఒక ఏడాది కోర్సులు కాగా.. మెకానిక్ (మోటర్ వెహికల్), పెయింట్ కోర్సులు రెండేళ్ల వ్యవధితో అందిస్తున్నారు. వెల్డర్, పెయింటర్ కోర్సులకు ఎనిమిదో తరగతి విద్యార్హతగా నిర్ణయించారు. ఈ కోర్సులకు ఏడాదికి రూ.16,500 చొప్పున ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

# షాంఘై సదస్సుకు హాజరుకానున్న మోడీ

-స్వాగతించిన చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి



**న్యూఢిల్లీ,ఆగస్ట్ 8 :** ఆగస్టు చివరలో తియాంజిన్ వేదికగా జరగనున్న షాంఘై సహకార సదస్సు లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ వెళ్లనున్నారని వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించి షెడ్యూల్ ఖరారైనట్లు- తెలుస్తోంది. ఈ పరిణామాలపై స్పందించిన బీజింగ్.. ప్రధాని మోదీ పర్యటనను స్వాగతించింది. ఈ శిఖరాగ్ర సమావేశం సభ్యదేశాల మధ్య సంఘీభావం, స్నేహం, ఫలవంతమైన ఫలితాలకు వేదిక కానుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ద్వైపాక్షిక వార్షిక సదస్సులో భాగంగా ప్రధాని మోదీ ఆగస్టు 30న జపాన్‌లో పర్యటించనున్నారు. అనంతరం ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో షాంఘై సహకార సంస్థ సదస్సులో పాల్గొనేందుకు చైనా వెళ్లనున్నారు. ఇదే విషయంపై చైనా విదేశాంగ అధికార ప్రతినిధి గువా జియాకున్ స్పందిస్తూ.. ఎస్‌సీవో సభ్యదేశాలు సహా 20 దేశాల నేతలు, 10 అంతర్జాతీయ సంస్థల అధిపతులు ఇందుకు హాజరుకానున్నారని చెప్పారు. అయితే, ప్రధాని జపాన్, చైనా పర్యటనలకు సంబంధించి అధికారికంగా ఇప్పటివరకు ఎటువంటి ప్రకటన వెలువడలేదు. ప్రధాని మోదీ చైనాలో చివరిసారిగా 2018లో పర్యటించారు. అనంతరం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ 2019లో భారత్‌లో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటి పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే గతేడాది రష్యాలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ భేటీ-అయ్యారు. తాజాగా మోడీ షాంఘై సదస్సులో పాల్గొనడానికి వెళ్లనుండడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## 11న బిజెపిలోకి గువ్వల బాలరాజు

-మొదటిపేజీ తరువాయి

-ఐదుగురు ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు

-తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు

హైదరాబాద్,ఆగస్ట్ 8:

బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిజెపిలో చేరబోతున్నారు. ఇప్పటికే ఈ విషయం ప్రకటించారు. అయితే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు. ఆ ఎమ్మెల్యేలు.. మా పార్టీలో చేరే తేదీలు సైతం తెలియజేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్‌తో రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు. బీజేపీలో చేరికలకు ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలా పార్టీలో చేరే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగిస్తేనే అసలు దోషులు బయటకు వస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం లేదన్నారు. అయితే ఓటర్ల జాబితా అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అయన అసహనానికి పరాకాష్టగా తెలంగాణ బీజేపీ చీఫ్ అభివర్ణించారు. బీసీల మీద ప్రేమ.. సీఎం రేవంత్ రెడ్డికి కొత్తగా వచ్చిందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే అచ్చంపేట బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో భేటీ అయ్యారు. తార్నాకలోని నివాసంలో ఆయన సమావేశమయ్యారు. ఇటీవలే గువ్వల బాలరాజు భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేశారు. ఈ నెల 11న ఆయన భాజపాలో చేరనున్నారు.

## కెటిఆర్‌కు రాఖీ కట్టిన లగచర్ల గిరిజన మహిళలు

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,ఆగస్ట్8:

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కొడంగల్ నుంచి వచ్చిన గిరిజన సోదరీమణులు రాఖీ కట్టి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ప్రభుత్వం తమ జీవితాలను, జీవనాధారమైన వ్యవసాయ భూములను లాక్కున్నప్పుడు, తమకు ఒక అన్నలా అండగా నిలిచిన కేటీఆర్‌కు రాఖీ కట్టామని వారు తెలిపారు. కొడంగల్ మండలం లగచర్ల గ్రామం రోటిబండ తండాకు చెందిన జ్యోతి, మరికొంతమంది మహిళలు కేటీఆర్ నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. లగచర్ల భూ పోరాటం సమయంలో నిండు గర్భిణిగా ఉన్న జ్యోతిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసులు దౌర్జన్యం చేశారని, ఆమె భర్తను జైలుకు పంపిన, సమయంలో కేటీ-ఆర్ ఢిల్లీ వెళ్లి పలు కమిషన్లకు ఫిర్యాదులు చేసి, జ్యోతితో పాటు- లగచర్ల గిరిజనులకు, పేద రైతన్నలకు జరుగుతున్న అన్యాయాన్ని ఢిల్లీ వేదికగా ఎండగట్టారు. దీని ఫలితంగా, ప్రభుత్వం భూసేకరణను వెనక్కి తీసుకుందని వారు తెలిపారు. కేసుల కారణంగా జైలుపాలైన లగచర్ల సోదర సోదరీమణులందరికీ కేటీఆర్ అన్నగా అండగా నిలబడి, న్యాయ సహాయం అందించారని, అందరినీ జైలు నుంచి విడిపించారని వారు తెలియజేశారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల

-మొదటిపేజీ తరువాయి

ఫోన్లు ట్యాప్ చేయాలి. కానీ, ఆ జాబితాలో మా పేర్లు పెట్టి ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటిసారి వాంగ్మూలం ఇచ్చింది నేనే. కేసీఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేసింది. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. గత ప్రభుత్వంలో సాధారణ ఫోన్ కాల్స్ మాట్లాడేందుకు భయపడి వాట్సప్ కాల్స్ మాట్లాడేవాళ్లు. అప్పటి భారత రాష్ట్ర సమితి మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బండి అన్నారు. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు ట్యాప్ చేశారు. వారినీ విచారణకు పిలవాలి. ఎస్ఐబీని సొంత అవసరాలకు అడ్డాగా కేటీఆర్ మార్చారు.నాయకులు, లాయర్లు, వ్యాపారులు, సినీ నటులు,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. టీ-ఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు విచారిస్తున్న హైకోర్టు జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారు. ఫోన్ల ట్యాపింగ్ ద్వారా అనేక లావాదేవీలకు సంబంధించి లబ్ధి పొందారు. ప్రభాకర్‌రావు, రాధా కిషన్‌రావు బాగోతం చెబుతుంటే నాకే సిగ్గనిపించింది. వారిద్దర్నీ సమాజం క్షమించదు. ఇద్దరికీ ఉరిశిక్ష వేస్తే ఒకేసారి చనిపోతారు.. క్షణక్షణం బాధపడాలి. మా కార్యకర్తలను, ఇతర పార్టీ నాయకులను క్షోభకు గురి చేశారు. ఇద్దరు నిందితులను కాపాడే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. వ్యాపారుల లావాదేవీలు తెలుసుకొని కేటీఆర్ బ్లాక్‌మెయిలింగ్ చేశారని బండి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు దోచుకున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి వద్ద రూ.7 కోట్లు- పట్టుకున్నారు. ఆ డబ్బు ఏమైందో తెలియదు. చాలామంది నాయకుల వద్ద రూ.వందల కోట్లు- సీజ్ చేసి పట్టుకున్నారు. పట్టుబడిన డబ్బులను కేసీఆర్, కేటీఆర్‌కు ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు పంపారు. రూ.20 కోట్లు- దొరికితే.. కేసీఆర్, కేటీఆర్ ఫోన్ చేశాక రూ.2 కోట్లు- అవుతాయి. రూ.వేల కోట్లు- అక్రమాలు జరిగితే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోదా? ఈడీకి లేఖ రాస్తే విచారణ జరుపుతుంది. సిట్ అధికారులు నిజయితీ పరులు, వారిపై మాకు అనుమానం లేదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపైనే మా అనుమానం అంతా. ఫోన్లు ట్యాప్ చేసినట్లు- ఆధారాలున్నా ఎంతకాలం గడుపుతారు. కమిషన్లు వేసి కాలయాపన చేస్తారు. నివేదికలు ఇచ్చినా చర్యలు లేవు. ఏడాది గడిచినా ఒక్క నాయకుడిని అరెస్టు చేయలేదని బండి సంజయ్ అన్నారు. తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సిట్ అధికారులు అందించిన వివరాలు చూసి తాను షాక్ అయినట్లు- మంత్రి బండి సంజయ్ తెలిపారు. తన ఫోన్, తన కుటుంబ సభ్యులతోపాటు- తన ఓఎస్డీ, వ్యక్తిగత సిబ్బంది ఫోన్ ట్యాప్ అయినట్లు- చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అవుతున్నట్లు- తాను గుర్తించానని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్లు ఎక్కువ సార్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మావోయిస్టుల జాబితాలో తమ పేర్లు పెట్టి ట్యాప్ చేశారని మండిపడ్డారు. పార్టీ కార్యకర్తల నుంచి రాష్ట్ర స్థాయి నాయకులతో తాను మాట్లాడిన అన్ని కాల్స్ ట్యాప్ చేశారని వివరించారు. టీ-బీజేపీ చీఫ్‌గా ఉన్న సమయంలో తన చుట్టూ నిఘా పెట్టారని విమర్శించారు. వావివరసలు లేకుండా ఫోన్లు ట్యాప్ చేశారంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ ఫోన్ల ట్యాపింగ్ వెనుక బీఆర్ఎస చీఫ్ కేసీఆర్ పాత్ర ఉందని కుండ బద్దలు కొట్టారు. కేసీఆర్ పాలనలో సామాన్యులు సైతం ఫోన్లు మాట్లాడ లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో భార్యాభర్తల ఫోన్ సంభాషణలూ కూడా విన్నారంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలకంగా వ్యవహరించిన ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ నిందితులను రేవంత్ ప్రభుత్వం కాపాడుతోందని ఆరోపించారు. వ్యాపారస్తుల ఫోన్లు ట్యాప్ చేసి బ్లాక్‌మెయిల్ చేశారన్నారు. ఎన్నికల సమయంలో దొరికిన నగదంతా కేసీఆర్ ఖాతాల్లోకి వెళ్లాయని ఆరోపించారు. ఈ కేసును ఇంకా ఎంత కాలం సాగదీస్తారు? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ కేసులో ఇప్పటివరకు కేసీఆర్ కుటుంబంలో ఒక్కరినైనా అరెస్టు చేశారా? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బండి సంజయ్ నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని సిట్ కార్యాలయంలో అధికారుల విచారణకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. దాదాపు రెండు గంటలపాటు- బండి సంజయ్‌ను సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ కేసులో సాక్షిగా బండి సంజయ్ అందించిన వాంగ్మూలాన్ని వారు రికార్డు చేశారు. అందుకు సంబంధించిన ఆధారాలను సిట్ అధికారులకు బండి సంజయ్ అందజేశారు. తెలంగాణ బీజేపీ చీఫ్ అయినప్పటి నుంచి మీ ఫోన్ ట్యాప్ అయినట్లు- బండి సంజయ్‌కు సిట్ అధికారులు వివరించారు. అలాగే ఎవరితో ఎంత సేపు మాట్లాడారన్న డేటాను సైతం ఆయనకు వారు సాక్ష్యాలతో సహా చూపించారు. మునుగోడు, హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో రాజకీయ నేతలతో బండి సంజయ్ మాట్లాడిన డేటాకు సంబంధించిన వివరాలను ఆయనకు సిట్ అధికారులు ఈ సందర్భంగా అందజేశారు.

# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం





-మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు- మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఏ పార్టీ కార్యకర్త అని కూడా చూడకుండా ఎంపిక చేసినట్లు చెప్పారు. 'పార్టీలకు అతీతంగా పేదవాడైతే చాలు.. ఇళ్లు ఇవ్వాలని అధికారులకు చెప్పాం. పేదల ముఖంలో నవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లను కొందరికి మాత్రమే ఇచ్చింది. పదేళ్ల పాటు- ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 6.50 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం. రైతుభరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు- జమ చేశాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం వేల కోట్ల కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది. నిర్మాణంలో జరిగిన అక్రమాలను విచారణ కమిషన్ బయటపెట్టింది. బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులను కేంద్రంలోని భాజపా ఆమోదించలేదు. బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న భాజపాకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పొంగులేటి తెలిపారు.

## మాటల్లేవు..మాట్లాడుకోవడాలు లేవు

-మొదటిపేజీ తరువాయి

వాషింగ్టన్,ఆగస్ట్8:

భారీ సుంకాలతో భారత్‌పై అన్యాయంగా కాలుదువ్వుతున్న ట్రంప్ తాజాగా మరో బాంబు పేల్చారు. భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండవని స్పష్టం చేశారు. దీంతో, భారత్- అమెరికా సంబంధాలు మునుపెన్నడూ చూడని స్థాయిలో పతనమై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. భారత్‌పై సుంకాల విధింపు అనంతరం చర్చలు కొనసాగుతాయా? అన్న మీడియా ప్రశ్నకు ట్రంప్ ఉండవని తెలిపారు. 'విషయం కొలిక్కి వచ్చేంత వరకూ చర్చలు ఉండవు' అని స్పష్టం చేశారు. అంతకుముందు కూడా భారత్‌పై ట్రంప్ రెచ్చి పోయారు. రష్యాతో వాణిజ్యం నెరపే దేశాలపై మరిన్ని సుంకాలు ఉంటాయని హెచ్చరించారు. ఇతర దేశాలూ రష్యాతో వాణిజ్యం జరుపుతుండగా భారత్‌పైనే అక్కసు ఎందుకని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ ఈ మేరకు సమాధానం ఇచ్చారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 25 శాతం సుంకం విధిస్తోంది. అదనంగా మరో 25 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కొత్త సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో, భారత్‌పై మొత్తం సుంకం 50 శాతానికి చేరుకుంది. అమెరికా చర్యలను భారత్ ఖండించింది. సుంకాల విధింపు అన్యాయం, నిర్హేతుకర, చట్టపరంగా సమర్థనీయం కాదని తేల్చి చెప్పింది. జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ విషయంలో మా వైఖరిని ముందే స్పష్టం చేశాం. మా దిగుమతులన్నీ మార్కెట్ పరిస్థితులు, 1.4 బిలియన్‌ల భారతీయులకు ఇంధన భద్రత అందించడంపై ఆధారపడి ఉంటాయి' అని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా సుంకాలపై ప్రధాని మోదీ కూడా ఘాటుగా స్పందించారు. గురువారం ఎమ్ఎస్ స్వామినాథన్ సెంటెనరీ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించిన ప్రధాని.. దేశ ప్రయోజనాల కోసం తాను వ్యక్తిగతంగా ఎంతటి మూల్యం చెల్లించుకునేందుకైనా సిద్ధమేనని అన్నారు. ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. రైతులు, మత్స్యకారులు, డెయిరీ రంగం విషయంలో భారత్ రాజీ పడదని స్పష్టం చేశారు.అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను కూడా భారత్ ఎండగట్టింది. రష్యా చమురును కొనుగోలు చేస్తున్న చైనా, టర్కీపై సుంకాలు ఎందుకు విధించట్లేదని ప్రశ్నించింది. ఇక చైనా ఉత్పత్తులపై గతంలో ప్రకటించిన 145 శాతం సుంకాలను అమెరికా ఇప్పటికీ అమలు చేయని విషయాన్ని కూడా భారత్ ప్రస్తావించింది.

## ఆవరిస్తున్న క్యుములో నింబస్

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,ఆగస్ట్8:

రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. అయితే దక్షిణ తెలంగాణకు భారీ వర్ష సూచన ఉన్నట్టు-వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ఆవర్తనంతో మరో నాలుగు రోజులు వానలు దంచికొట్టనున్నాయని పేర్కొంది. నల్లగొండ, యాదాద్రి, నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లోనే బయటకు రావాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక క్యుములో నింబస్ మేఘాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇవాళ సాయంత్రం, రాత్రి సమయాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. శుక్రవారం సాయంత్రం కూడా నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. నిన్నటి అంత వర్షం కురిసే అవకాశం లేదని స్పష్టం చేశారు. మధ్యాహ్నం వరకు ఎలాంటి వర్ష సూచన లేదన్నారు. సాయంత్రం వేళ పలుచోట్ల ఉరుములు, మెరుపులు సంభవించనున్నాయి.మరో ఐదు రోజులపాటు- తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. 9, 10 తేదీల్లో నల్గొండ, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. 11, 12వ తేదీల్లో తెలంగాణవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కరిసే అవకాశం ఉందని తెలిపింది. 13వ తేదీన తెలంగాణలోని అన్ని జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

## ప్రైవేట్ డ్రైవర్లనూ వదలని సర్కార్

బీమా ఎగ్గొట్టారని మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్,ఆగస్ట్8:

కేవలం 20 నెలల్లోనే అన్ని వర్గాలను వంచించిన దగాకోరు రేవంత్ సర్కార్.. ప్రైవేట్ రంగంలోని డ్రైవర్లను సైతం నట్టేట ముంచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు అసంఘటితరంగ కార్మికులకు, గిగ్ వర్కర్లకు అరచేతిలో వైకుంఠం చూపించిన రేవంత్.. గద్దెనెక్కాక ఉన్న పథకాన్ని కూడా ఊడగొట్టాడు! అని ధ్వజమెత్తారు.మహోదాత్త హృదయంతో, మానవీయ కోణంతో కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన డ్రైవర్లకు రూ. 5 లక్షల ప్రమాద బీమా పథకానికి ఇన్స్యూరెన్స్ ప్రీమియం ఎగ్గొట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ పెట్టింది.. నిరుపేద డ్రైవర్ల కుటు-ంబాలకు క్షోభను మిగిల్చింది అని కేటీ-ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 2024 అక్టోబర్ నుండి పథకాన్ని ఆపేసి.. ప్రమాదవశాత్తు మరణించిన డ్రైవర్ల కుటు-ంబాలను రేవంత్ రోడ్డున పడేశాడు అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. రైతు బీమా, నేతన్నకు బీమా, డ్రైవర్లకు బీమా వంటి ఎన్నో పథకాలతో సబ్బండ వర్ణాల ప్రజల భవిష్యత్తుకు కేసీఆర్ ధీమా అందిస్తే.. ఒక్కో పథకానికి మంగళం పాడి పేద కుటు-ంబాల భవిష్యత్తును అగమ్యగోచరంగా మారుస్తోంది ఈ కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వం. రూ. 5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని తిరిగి ప్రారంభించాలని, పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే సెటిల్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.. లేకుంటే డ్రైవర్ల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి, ఈ అమానవీయ సర్కార్ మెడలు వంచుతామని కేటీ-ఆర్ హెచ్చరించారు.

## బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం

-మొదటిపేజీ తరువాయి

బెంగళూరు,ఆగస్ట్ 8:

ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన సంస్థ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలించేందుకు ఎన్నికల సంఘం సహకరిస్తోందని ఆయన విమర్శించారు. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మరోసారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా విమర్శించారు.ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రజలు చైతన్యంతో ఉండాలని, ఈ ఎన్నికల్లో న్యాయం నిలవాలంటే అధికార యంత్రాంగం కక్ష సాధింపులు చేయకుండా వ్యవహరించాలంటూ రాహుల్ గాంధీ హితవు పలికారు. అంతేకాదు, కర్ణాటకతో పాటు- ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో మీరు రాజ్యాంగాన్ని తాకాలని అనుకుంటే, ఒకసారి ఆలోచించాలని సూచించారు. ఈ విషయంలో మీరు ఎంత తెలివిగా దాక్కున్నా, మేము మిమ్మల్ని పట్టుకుంటామన్నారు. ఇందుకు కొంచెం సమయం పట్టొ-చ్చు, కానీ తప్పకుండా పట్టుకుంటామని రాహుల్ గాంధీ ఎన్నికల సంఘానికి వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలు దేశ గుండె చప్పుడని, అలాంటి క్రమంలో ఒక్క ఓటు- దొంగిలించబడినా అది జనాభా గొంతును నొక్కేయడమేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఇలాంటి ఘటనలు జరిగితే, అది రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా డెమాక్రసీకి సవాల్‌గా మారుతుందన్నారు. నిజంగానే ఎన్నికల సంఘం ఎవరి పక్షం వైపు ఉందని ప్రశ్నలు పలువురిలో వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక్క కర్ణాటక సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల సమగ్రత గురించి చర్చకు దారితీస్తుంది. కానీ, రాహుల్ గాంధీ ఇక్కడితో ఆగలేదు. ఆయన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దాన్ని కాపాడటానికి తాము ఎంతకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘానికి రాహుల్ గాంధీ ఐదు ప్రశ్నలు సంధించారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు?. సీసీ ఫుటేజీని ఎందుకుఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోంది. భాజపా ఏజెంట్‌గా ఈసీ మారిపోయిందా?అంటూ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని ఈ సందర్భంగా రాహుల్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలోని మహదేవపుర అసెంబ్లీ స్థానంలో లక్ష కంటే ఎక్కువ దొంగ ఓట్లున్నాయి. ఎన్నికల సంఘం బిజెపితో కుమ్మక్కయ్యిందని రాహుల్ ఆరోపించారు. 40 మందితో కూడిన బృందం ఆరు నెలలపాటు- నిర్వహించిన విశ్లేషణలో వేలాది నకిలీ ఎంట్రీలు, నకిలీ చిరునామాలు చెల్లని ఫొటోలు, అనుమానాస్పద ఫారం 6 దరఖాస్తులు బయట పడ్డాయని రాహుల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్, సిఎం సిద్దరామయ్య, డిప్యూటి సిఎం డికె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రాహుల్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది. తను చేసే వాదనలను ధృవీకరిస్తూ అధికారిక ప్రకటనపై సంతకం చేయాలి లేదా దేశానికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఎన్నికల సంఘం సవాల్ విసిరింది. రాహుల్ గాంధీ దగ్గర రెండు ఆప్షన్‌లే ఉన్నాయి. ఒకటి ఆయన చేసే ఆరోపణలు నిజమనుకుంటే.. డిక్లరేషన్‌పై సంతకం చేయడం లేదా.. ఇసిఐపై అసంబద్ధ ఆరోపణలు చేసినందుకు దేశానికి క్షమాపణలు చెప్పడం అని ఎన్నిక సంఘం వర్గాలు తెలిపాయి.

# బిజెపితో బిఆర్ఎస్ పొత్తు సాధ్యమేనా?

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,ఆగస్ట్8:

పదేళ్లపాటు అధికారం అనుభవించి, ఆర్థికంగా బలపడి, ఇష్టారాజ్యంగా పాలన చేసిన బిఆర్ఎస్‌కు ప్రస్తుత పరిస్థితులు మింగుడు పడడం లేదు. వరుసగా మూడోసారి అధికారం తమదే అనుకున్న తరుణంలో పరిస్థితులు తలకిందులు అయ్యాయి. ఈ ఉక్కపోతను కెసిఆర్ కుటంబం భరించకోలేక పోతున్నది. అందుకే తరవాత తమదే అధికారం అని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. రేవంత్ సర్కార్‌ను విధానాల పరంగా కాకుండా వ్యక్తిగతంగా విమరశలకు దిగుతున్నారు. ఓ వైపు విచారణ, మరోవైపు విమర్శలు, ఇంకోవైపు కూతురు కవిత సొంత రాజకీయాలు వంటి విషయాలు కెసిఆర్‌ను ఆందోళనకు గురి చేస్తున్నాయి. అందుకే దీనిని నుంచి బయటపడే మార్గాల గురించి ఆలోచన చేస్తున్నట్లు చర్చ సాగుతోంది. కాంగ్రెస్ ప్రధానంగా ఈ రెండు పార్టీల మధ్య అవగాహన ఉందన్న ప్రచారం జోరు పెంచింది. ప్రధానంగా రేవంత్ సిఎం కావడాన్ని బిఆర్ఎస్ తట్టుకోలేక పోతోంది.ఈ క్రమంలో దీనికి చెక్ పెట్టాలన్న ఆలోచన నుంచే బిజెపికి చేరువ కావాలన్న సూత్రం పుట్టిందన్న ప్రచారం సాగుతోంది. బిసి రిజర్వేషన్ల విషయంలో బిఆర్ఎస్, బిజెపి రెండూ ఒక్కటేనని కాంగ్రెస్ విమర్శిస్తోంది. బిజెపికి దగ్గర కావడానికి బిఆర్ఎస్ యత్నించిందని కవిత కూడా సంచలన ఆరోపణలు చేసింది. ప్రధానంగా రెండు విషయాలపై బిఆర్ఎస్‌లో అంతర్గతంగా చర్చ సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ బిఆర్ఎస్ అంటే కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు లాంటి వారి మధ్యనే అని గుర్తించాలి. ఇకపోతే ఎమ్మెల్యేల అనర్హతపై బిఆర్ఎస్ పట్టుబడుతోంది. మూడునెలల సమయం ఇవ్వడంతో దీనిని గట్టిగా ప్రచారం చేస్తోంది. ప్రస్తుత రాజకీయాలను మలుపు తిప్పాలన్నదే వారి ఎత్తుగడగా ఉంది. బిఆర్ఎస్‌కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు. ఐదుగురిలో కేశవరావు జారుకుని రాజీనామా చేశారు. బిజెపికి కూడా రాజ్యసభలో బలం అవసరం. నలుగురు రావడం అంటే తక్కువేమీ కాదు. అందుకే బిఆర్ఎస్, బిజెపిల విలీనపై ఈ మధ్య పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. ఇందులో ప్రధానంగా బిఆర్ఎస్ విలీనం అయితే కెసిఆర్ కేంద్రమంత్రిగా ఢిల్లీకి వెళ్లడం.. ఒప్పందంగా ఉండొచ్చు. తదుపరి కాలంలో తెలంగాణలోనూ షిండేలను సృష్టించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అన్నది కావచ్చు. ఇవన్నీ కూడా ఊహాజనితమే అయినా ..వీటిచుట్టే ప్రచారం సాగుతోంది. బిఆర్ఎస్, బిజెపి ఎమ్మెల్యేలు కలిశాక వారి బలం ఇప్పుడున్న పరిస్థితుల్లో 36కు చేరుకుంటుంది. ఓ పదిమంది కాంగ్రెస్‌లో చేరారు. వారిని కూడా వెనక్కి రప్పించడం జరగవచ్చు. లేదా కోర్టు ద్వారా ఒకరిద్దరి పై వేటు వేయించి దారికి తెచ్చుకునే ప్రయత్నాలు కూడా సాగుతున్నాయి.అందుకే తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయనే భ్రమను కలిపిస్తున్నాయి. భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీల మధ్య విలీన చర్చలు జరుగుతున్నాయని విస్తృత ప్రచారం ప్రారంభమయింది. గత నాలుగైదు నెలలుగా ఈ తరహా ప్రచారం అంతర్గతంగా సాగుతోంది.కానీ ఎవరూ స్పందించలేదు. ఇప్పుడు ప్రచారం మరింత ఊపందుకుంది. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం ఖండించారు. ఓ ట్వీట్ ద్వారా వీలైనంత బలంగా విలీనం ప్రచారం కుట్ర పూరిత ప్రచారం అన్నారు కానీ.. ఆ వాదనలో బలం ఉందని రాజకీయవర్గాలు భావించడం లేదు. బీఆర్ఎస్ పార్టీ విలీనంపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి బీఆర్ఎస్ వ్యూహాత్మక నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. అందుకే ఎక్కువ మంది విలీన చర్చలు నిజమేనని అనుకుంటున్నారు. గతంలో కెటిఆర్, హరీష్ రావుల ఢిల్లీ టూర్‌పై కాంగ్రెస్ పార్టీ సెటైర్లు వేసింది. రేవంత్ రెడ్డి అయితే పార్టీని తాకట్టు పెట్టడానికి వెళ్లారని విమర్శించారు. బీజేపీ నేతల కోసం పడిగాపులు పడుతున్నారని మండిపడ్డారు. బీజేపీతో కలిసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శలు గుప్పించారు. అయితే ఈ విషయంలో బీఆర్ఎస్ వైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఇదే క్రమంలో సుప్రీం తీర్పుకు అనుగుణంగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేయించేందుకు న్యాయనిపుణులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. నిజానికి నిప్పులేనిదే పొగరాదు. ఎక్కడో ఒకచోట ఏదో ఒక సందర్భం లేకుండా ఇలాంటి వార్తలు రావు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఎలాంటి పొత్తు చర్చలు జరగకపోతే.. ఈ విషయాన్ని ఖండించడానికి రెండు పార్టీలు ఎందుకు తటపటాయిస్తున్నాయన్నది రాజకీయవర్గాల నుంచి వస్తున్న మొదటి ప్రశ్న. నిర్మోహమాటంగా ఖండించడానికి బీఆర్ఎస్ ముఖ్య నేతలు సిద్దంగా లేరు. బీజేపీతో పొత్తు లేదా విలీనం అంటూ జరుగుతున్న ప్రచారంపై స్పందించడానికి నిరాకరిస్తున్నారు. తెలంగాణ కోసం రాజీలేని పోరాటం చేస్తామని కెటిఆర్ చెబుతున్నారు. తెలంగాణ ఉన్నంతవరకు గులాబీ జెండా ఎగురుతుందన్నారు. కాంగ్రెస్‌కు బిజెపి సహకరిస్తోందని కూడా ఎదురుదాడి చేస్తున్నారు. విలీనం లేదా పొత్తు కుదిరితే బీఆర్ఎస్ పార్టీకి ఉన్న క్యాడర్ బలం..బీజేపీకి కలసి వస్తుందని.. కింది స్థాయి వరకూ పార్టీ నిర్మాణం ఏర్పడుతుందని ..ఇతర సీనియర్ నేతలు పాజిటివ్‌గా స్పందిస్తున్నారని అంటున్నారు. అయితే బీఆర్ఎస్ క్యాడర్ మాత్రం.. అలాంటి పరిస్థితి రాదని.. కేసీఆర్ తన పార్టీని ఇతర పార్టీల్లో కలిపేంత నిర్ణయం తీసుకోరని, పొత్తులకు కూడా దూమని అంటున్నారు. రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

# స్థానిక సంప్రదాయాలను ప్రజా చైతన్యం కోసం వినియోగించాలి

**-అంగన్వాడి టీచర్లకు ప్రత్యేక పోషణ రాఖీలు పంపిణీ**

**-15 వేల గృహాలకు అంగన్వాడీ టీచర్లు వెళ్లి పోషణ బంధం ప్రచారం చేయాలి**

**-పోషణ బంధం కార్యక్రమం ద్వారా పోషకాహారం ప్రాముఖ్యత పై అవగాహన కల్పన**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





పెద్దపల్లి , ప్రతినిధి ఆగస్టు8 (తెలంగాణ పత్రిక )

రాఖీ పండుగ వంటి స్థానిక సంప్రదాయాలను ప్రజా చైతన్యం కోసం వినియోగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష కు సంక్షేమ శాఖ లోనే అంగన్వాడీ టీచర్లు మహిళా సిబ్బంది రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం పంచినప్పటికీ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు అది సరిగ్గా స్వీకరించక పోవడానికి పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యత పై ప్రజలలో అవగాహన లోపం ప్రధాన కారణంగా గమనించామన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు ప్రచార కార్యక్రమాలు చేపట్టినప్పటికీ, ప్రజలు ప్రభుత్వ పథకాలను స్వీకరించడం లో నిర్లిప్తత ప్రదర్శిస్తున్నారని, బలహీనంగా ఉన్న పిల్లలు సాధారణ స్థితికి చేరుకోవడానికి అంగన్వాడీల ద్వారా 'బాలామృతం', 'బాలామృతం ప్లస్' వంటి పోషకాహార పొట్లాలను తల్లిదండ్రులకు అందజేసినా, వాటిని పిల్లలకు సరిగ్గా ఇవ్వడం లేదని ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు పోషణ బంధం'పేరిట రాఖీ పండగ సందర్భంగా ప్రత్యేక 'పోషణ రాఖీలు' తయారు చేయించి, వాటిని జిల్లాలోని అన్ని అంగన్వాడీ టీచర్లకు పంపిణీ చేశామని , ప్రతి అంగన్వాడీ టీచర్ తమ పరిధిలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల ఇళ్లకు స్వయంగా వెళ్లి, ఆ ఇంటిలోని పురుషులకు రాఖీ కట్టి, పోషకాహారం యొక్క అవసరాన్ని వివరిస్తారని అన్నారు. అంగన్వాడీలలో అందించే పూర్వ ప్రాథమిక విద్య, ఒకపూట పూర్తి భోజనం, 'బేటి బచావో, బేటీ పడావో' పథకం కింద బాలికల విద్య, సంక్షేమం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారని, వారి పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీకి పంపాలని కోరతారని, జిల్లాలో దాదాపు 15000 గృహాలకు ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు వెళ్ళి చైతన్యం కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు. పోషణ బంధం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా సంక్షేమ అధికారి , సిడిపిఓ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తేజపూర్ పాఠశాలకు రహదారి సౌకర్యాన్ని కల్పించాలి

**-డి.వై.ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్షులు: టికనంద్**

వాంకిడి. ఆగష్టు 8 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని తేజపూర్ ప్రాథమిక పాఠశాలలో సుమారు 55 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. దాంతో పాటు పక్కనున్న ఆదర్శ అంగన్వాడి కేంద్రంలో సుమారు 25 మంది ఉన్నారు. కానీ అక్కడ ప్రధాన సమస్యగా మారింది. రోడ్డు మీద మురికి నీళ్ళు చేరి విద్యార్థులకు మరియు అంగన్వాడి కేంద్రం లోని బాల, బాలికలు గర్భిణీ మహిళలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు గెడం టికానంద్ అన్నారు.



మురికి కాలువ లేక పాఠశాల అంగన్వాడి కేంద్రం ముందు

మురికి నీళ్ళు చేరి విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది దాంతోపాటు మురికి నీళ్ళలో దోమలు ఎక్కువగా ఉండటం వల్ల దోమల కాటుతో విద్యార్థులకు విషజ్వరాలు బారిన పడే అవకాశం ఉంది. కావున ఇకనైనా అధికారులు స్పందించి విద్యార్థుల ఆరోగ్యానికి భద్రత కల్పించి, విద్యార్థుల చదువు కు ఆటంకం కలగకుండా నిలువ ఉన్న మురికి నీటిని త్వరగా తొలగించి, సరైన రోడ్డు మార్గం కల్పించాలని, సంబంధిత అధికారులను భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు గెడం టికానంద్ డిమాండ్ చేశారు . జిల్లా సహాయ కార్యదర్శి వడ్లురి శ్రీకాంత్ ఉన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించిన ప్రగతి పాఠశాల విద్యార్థులు

రాయికల్ ఆగష్టు 08(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన ప్రగతి ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు రక్షాబంధన్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం ఈ వేడుకల్లో విద్యార్థినిలు రాయికల్‌లోని రక్షకబట నిలయం,తహసిల్దార్ కార్యాలయం ,ఎంపీడీవో కార్యాలయం ,మరియు మున్సిపల్ కార్యాలయాలను సందర్శించి అక్కడ విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైనికుల పట్ల, ప్రభుత్వ ఉద్యోగుల పట్ల తమ గౌరవాన్ని వ్యక్తపరిచారు. రాఖీలు కడుతూ అందరికీ రక్షణ మరియు స్నేహ బంధం అనే సందేశాన్ని చేరవేశారు. నేను నీకు రక్ష... నువ్వు నాకు రక్ష... మనిద్దరం కలిసి దేశానికి,ధర్మానికి రక్ష అని అంటూ అధికారులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా





అధికారులు విద్యార్థుల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందిస్తూ, దేశభక్తి, నైతిక విలువల పట్ల అంకితభావంతో ఎదగాలని ఆశించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల అధ్యాపకులు, నిర్వాహకులు సమర్థవంతంగా ఏర్పాటుచేశారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఈ తరహా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్, డైరెక్టర్ నిఖిల్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమైన కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**-అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు, 08)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డులను బోయినిపల్లి మండల కేంద్రంలో చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం, ఆదేశాల మేరకు రేషన్ కార్డు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సంబ లక్ష్మీరాజం, పిట్టల రమేష్, నల్లమోహన్, ధ్యావ మహిపాల్ రెడ్డి, మ్యాన కరుణాకర్, పొత్తూరి మహేందర్, మొగులోజి శ్రీకాంత్, బోయిని పరశురాం, గుంటి జలంధర్, బోయిని మల్లేశం, మాడిశెట్టి పురుషోత్తం, నల్లగొండ





శ్రీనివాస్,పాల్గొన్నారు. కోరేం బోయినిపల్లి మండలం కోరేం గ్రామం లో ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఆదేశాల మేరకు ఈరోజు కోరం గ్రామంలో పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రోమాల అజయ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దం వెంకటేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి రవి, నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

# ఝాన్సీ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు

**-43వ పెండ్లి వార్షికోత్సవం సందర్భంగా పాలకుర్తిలో గెస్ట్ హౌస్‌కు భూమి పూజ**

పాలకుర్తి,(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయంలో శుక్రవారం టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ, అంతర్జాతీయ హృద్రోగ నిపుణుడు డా. హనుమాండ్ల రాజేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 43వ పెండ్లి వార్షికోత్సవం సందర్భంగా కుటుంబ సభ్యులు, కుమారుడు రాజా రామ్మోహన్ రెడ్డి తో కలిసి స్వామివారి ఆశీస్సులు పొందారు. తాను రాజకీయ రంగప్రవేశం చేసిన రోజున ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆలయ ప్రాంగణంలో గెస్ట్ హౌస్ (సత్రం) నిర్మాణానికి దంపతులు భూమి పూజ నిర్వహించారు. నిర్మాణ వ్యయం మొత్తం తమ స్వంత నిధులతో భరిస్తామని స్పష్టం చేశారు.





భక్తులు, యాత్రికుల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలతో వసతి గృహాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. భూమి పూజ అనంతరం దంపతులు మాట్లాడుతూపాలకుర్తి ప్రజలు చూపిన గౌరవం, ప్రేమ, విశ్వాసం ఎప్పటికీ మరువలేం,ఈ నేలకు మేము ఋణపడి ఉన్నాం,అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాం అని పేర్కొన్నారు. భక్తులు ఇబ్బంది పడకుండా సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బ్లాక్, మండల, పట్టణ, మహిళ, యువజన కాంగ్రెస్ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ తనిఖీలు

వేములవాడ ఆగష్టు 08తెలంగాణ దినపత్రిక

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం డాగ్ స్క్వాడ్ బాంబ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. నేడు వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. దీంతో ఆలయంలోని క్యూలైన్లు, ప్రసాదం కౌంటర్లు, క్యూలైన్లు ప్రసాదం కౌంటర్లు, కళ్యాణ కట్ట తదితర ప్రదేశాలలో తనిఖీలను నిర్వహించారు. భక్తుల భద్రత పట్ల శ్రద్ధ వహిస్తూ పలు సందర్భాలలో డాగ్స్ కార్డు బాంబు స్క్వాడ్ తనిఖీలను నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.





# మల్లంపల్లి బ్రిడ్జి కూలిపోవడం కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే

**-బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న**

మంగపేట ములుగు,ఆగస్టు 08(తెలంగాణ పత్రిక )



కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పనులలో నాణ్యతా లోపం భద్రతా ప్రమాణాలు పాటించకపోవడమే మల్లంపల్లి దగ్గరలోని కెనాల్ పై పాత బ్రిడ్జి కూలిపోవడానికి ప్రధాన కారణం" అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తీవ్రంగా విమర్శించారు. 163 జాతీయ రహదారిపై మల్లంపల్లి సమీపంలోని కెనాల్‌పై ఉన్న పాత బ్రిడ్జి గురువారం సాయంత్రం వేళలో కూలిపోయింది. పక్కనే నూతన బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం జరిగిన లోతైన తవ్వకాల కారణంగా పాత బ్రిడ్జి బలహీనపడి కూలినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. బ్రిడ్జి కూలిపోవడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యామ్నాయ మార్గాల కోసం కిలోమీటర్ల మేర అదనంగా ప్రయాణించాల్సి వస్తోంది. ఈ ఘటనపై సంబంధిత శాఖలు తక్షణమే దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భూక్య జంపన్న డిమాండ్ చేశారు.

# స్వామి వివేకానంద స్టేడియం లో బేస్ బాల్ సెలెక్షన్స్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 8

జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ స్వామి వివేకానంద మినీ స్టేడియం మైదానంలో 10వ తేదీ రోజున జగిత్యాల జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ పురుషులకు,మహిళలకు సెలెక్షన్స్ జరుపబడతాయి కావున ఆసక్తి గల క్రీడాకారులు,క్రీడాకారిణిలు పదహారు సంవత్సరాల పైబడి ఉండాలి. ఆధార్ కార్డు,మూడు ఫోటోలు తీసుకొని ఉదయం 10 గంటల లోపు రావాలని ప్రెసిడెంట్ యాల్ల అమర్నాథ్ రెడ్డి,కార్యదర్శి కొప్పుల గంగాధర్ తెలియజేశారు. జగిత్యాల జిల్లా జట్టుకు ఎంపికైన వారు ఆగస్టు 16 నుండి 18 వరకు ఆదిలాబాద్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలలో పాల్గొంటారు. మరిన్ని వివరాలకు 7306224589 నెంబర్ కు కాల్ చేయవలసిందిగా కోరారు.

# ప్రతిభ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల జిల్లా ఆగష్టు (తెలంగాణ ప్రతిక):



అభిలాష్ హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ దేఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారిని మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ప్రతిభ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు ఇంటర్నేషనల్ ప్రతిభ అవార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని అభిలాష హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ సరోజనమ్మ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషి చేసిన వారికి విశ్వమాత మదర్ థెరిస్సా ఇంటర్నేషనల్ ప్రతిభ పురస్కారం, తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ నేషనల్ ప్రతిభ పురస్కారం, స్వాతంత్ర్య ఉత్తమ ప్రతిభ పురస్కారం, స్వాతంత్ర్య సమర యోధుడు కొమురం భీమ్ ఉత్తమ ప్రతిభ పురస్కారం , సమరయోధురాలు చాకలి ఐలమ్మ ఉత్తమ ప్రతిభ పురస్కారం తదతర మహనీయులు పేరిట పురస్కారాలతో సత్కరించి , వారి సేవలను అభినందిస్తూ వారిని ప్రోత్సహించడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. సామాజిక సేవా, పర్యావరణ సంరక్షణ, చెట్ల పెంపకం, కాలుష్య నివారణ, ఆధ్యాత్మికం,జానపద, శాస్త్రీయకళలు, సాహిత్యం,సంగీ,గానం, నాట్యం,చిత్రకళ, ఫోటో గ్రఫీ,నీటిని, దర్శకత్వం,విద్య, వైద్యం,క్రీబూా, వృత్తి కళ, సినిమా రంగం షార్ట్ ఫిలిం, యూట్యూబర్స్,గ్రామ సేవా సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, ఎంపీటీసీలు,నాటన రంగం తదితర రంగాలకు చెందిన వారు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆగష్టు 18 తేదీ 2025 వరకు తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. అవార్డును ప్రధానం అందించే వేదిక రవీంద్ర భారతి 24-8-2025 తేదీన మధ్యాహ్నం 12 గంటల నుండి 5 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మరికొన్ని వివరాలకు 6302908528 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు. షరతులు వర్తిస్తాయని తెలిపారు.

# పేకాట స్థావరంపై మెరుపు దాడి

**-పేకాట ఆడుతున్న వ్యక్తులపై కేసు నమోదు చేసిన బోయినిపల్లి పోలీస్ లు**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు, 08)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం జగ్గారావుపల్లి గ్రామ శివారులోని వరద కాలువ పక్కన కొంతమంది పేకాట ఆడుతున్నారని సమాచారం అందిన వేంటనే బోయినిపల్లి ఎస్ ఐ,తన సిబ్బందితో మెరుపు దాడి చేయడం తో పేకాట ఆడుతున్న వారిలో ఐదుగురినీ పట్టుకోగా అందులో ముగురు పారిపోయినారు వారు గంగాధర మండలానికి సంబంధించినవారు ,వాళ్ళ వద్ద నుండి 4మొబైల్ ఫోన్ లు 1. బైక్, 7200/-డబ్బులు లను స్వాధీనం చేసుకొని ,వారిపై కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు ప్రారంబించినట్టు ఎస్ ఐ రాజకుమార్. తెలిపారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ అమోదించాలి

**-రజక సంఘం అధ్యక్షుడు అలువాల ధర్మయ్య**

బోయినిపల్లి, ఆగస్టు 8 (తెలంగాణ పత్రిక):



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన ద్వారా బీసీలకు న్యాయం జరగాలని ఆశను వ్యక్తం చేస్తూ, రజకుల స్థాయిని గుర్తించాల్సిన అవసరం ఉందని రజక సంఘం అధ్యక్షులు అలువాల ధర్మయ్య, మాట్లాడుతూ, బీసీ బిడ్డలు రాజకీయంగా, విద్యా, ఉద్యోగ రంగాల్లో పురోగమించేందుకు 42 శాతం రిజర్వేషన్ అవసరమన్నారు. బీసీలు ఎవరికంటే తక్కువ కాదు. మనకూ రాజ్యాధికారం సాధించే అర్హత ఉంది. అందుకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం కావాలి. దీనికోసం మనం ఒక్కతాటిపైకి వచ్చి పోరాడాలి అని ధర్మయ్య పిలుపునిచ్చారు. రజకులు అంటే ఏమిటో ప్రపంచానికి తెలియజెప్పేలా తమ సామర్థ్యాన్ని చాటాలని ఆయన స్పష్టం చేశారు.

## వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తు చేసుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి జి సరిత**

తెలంగాణ పత్రిక/ ఆగస్టు 8/ అడవిదేవులపల్లి :



వ్యవసాయ యాంత్రికరణ పధకం 2025-26 సంవత్సరంలో అడవిదేవులపల్లి మండలంలోని ఎస్సీ,ఎస్టీ,చిన్నసన్నకారు మహిళల రైతులకు 50% సబ్సిడీ,పెద్ద రైతులకు 40% సబ్సిడీలో వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారిని జి సరిత ఒక ప్రకటనలో తెలిపారు. 15-08-2025 వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.రైతులు దరఖాస్తుకు పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు,బ్యాంక్ ఎకౌంట్,పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ట్రాక్టర్ ఆర్ సి,ట్రాక్టర్ కి సంబంధించిన పనిముట్లు కాపీలతో పాటు దరఖాస్తు ఫారంను నింపి సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారులకు ఇవ్వాలని అన్నారు.ల

## గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



వాంకిడి ఆగష్టు 8 (తెలంగాణ పత్రిక):-

ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు గురువారం రాత్రి వాంకిడి మండలం ఖమాన గ్రామంలో పోలీసులు నాకా బంది నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని వాంకిడి మండల సీఐ సత్యనారాయణ, ఎస్సై ప్రశాంత్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో పలు ప్రాంతాలలో 25మంది పోలీస్ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. సరైన ధ్రువ పత్రాలు లేని 25 ద్విచక్ర వాహనాలకు జరిమాన విధించారు. మద్యం తాగి వాహనాలను నడుపుతూ, ,పట్టుబడిన నలుగురిపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఏ ఎస్సై ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంత సంతోషంగా ఉండాలి

**-నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్**

రాజేంద్రనగర్ ప్రతినిధి ఆగస్టు 08 తెలంగాణ పత్రిక.



శుక్రవారం నాడు విఐపి బ్రేక్ దర్శనం సమయంలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శన భాగ్యాన్ని నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్ కుటుంబ సభ్యులు పెద్దగోల్కొండ మాజీ సర్పంచ్ నర్సింహా గౌడ్,స్వరూప,శ్రీవాణి, శ్యామాల,శ్రీధర్ గౌడ్ తో కలిసి శుక్రవారం నాడు రెండు తెలుగు రాష్ట్ర ప్రజలు ఎంతో పవిత్రంగా భావించే రోజు వరలక్ష్మి వ్రతం సందర్భంగా దర్శించుకున్నట్లు తెలిపారు. తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అనే గౌని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. స్వామి వారి ఆశీస్సుల తో శంషాబాద్ మండల ప్రజలందరు సుఖ సంతోషల తో ఆయురారోగ్యాలతో ఉండాలి అని స్వామి వారిని మొక్కుకున్నానని తెలిపారు.

## కరాటేలో హంసిని , ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్ ల విద్యార్థుల ప్రతిభ

**-బంగారు, వెండి పతకాలు కైవసం**

**-స్కూల్ కరెస్పాండెంట్ నరాల సంతోష్**



వేములవాడ, ఆగస్టు, 08, తెలంగాణ పత్రిక.

వేములవాడ, సిరిసిల్ల పట్టణంలోని తేదీ 04-08-25 రోజున గోజు రోయ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ స్థాయి కరాటే పోటీల్లో వేములవాడ పట్టణ హంసిని ,ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్ ల విద్యార్థులు 5 మంది వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి బంగారు, వెండి, పత కాలు సాధించినట్టు హంసిని స్కూల్ కరెస్పాండెంట్ నరాల సంతోష్ తెలిపారు.పతకాలు సాధించిన విద్యార్థులు, గెలుపొందిన విజేతలను ఉపాధ్యాయుల బృందం, తల్లిదండ్రులు అభినందించారు.ల

## తండ్రియాలలో యూరియా కోసం బారులు తీరిన రైతులు

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 8



కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామంలో అగ్రోస్ రైతు సేవ కేంద్రం వద్ద యూరియా కోసం శుక్రవారం ఉదయం నుండి రైతులు బారులు తీరారు రైతులు వరి,మొక్కజొన్న పంట సాగు చేయగా మొక్కలు ఎదగడంతో యూరియా అవసరం ఎక్కువగా వుండంతో యూరియా తక్కువగా సరఫరా కావడంతో అగ్రోసు కేంద్రంలో యూరియా నిల్వలు ఉన్నాయి అని తెలుసుకున్న రైతులు శుక్రవారం ఉదయం రైతులు అక్కడికి చేరుకున్నారు 350 యూరియా బస్తాలు వున్నాయి అని తెలుసుకున్న రైతులు 500 మంది వరకు బారులు తీరారు

# రిజర్వేషన్ విద్యా ఉద్యోగాల్లో మాత్రమే వర్తిస్తుంది

**- అమలుపై ఇందిరా భవన్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 8

ప్రజాస్వామ్యంలో అత్యున్నత స్థానం రాష్ట్రపతి.తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి సామాజిక న్యాయం కల్పనలో భాగంగా ఓబీసీలకు ప్రస్తుతం అమలు చేస్తున్న 29 శాతం కు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు శాసన సభలో బిల్లు ఆమోదం తెలిపి గవర్నర్ కు నివేదిస్తే గవర్నర్ రాష్ట్రపతికి పంపి 4 నెలలు గడుస్తుంది.సెప్టెంబర్ లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ జాప్యం తో కేంద్రం నుండి వచ్చే 1500 కోట్లు నష్టపోయే ప్రమాదముంది. 2018 లో గత ప్రభుత్వం పంచాయతీ రాజ్ చట్టం అమలు చేసింది. స్థానిక సంస్థల్లో 50 శాతం మించకుండా చట్టం చేసింది.50 శాతం సీలింగ్ తొలగించేలా సీఎం రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చేయాలని సంకల్పించింది.ఆర్డినెన్సు జారీ కోసం గవర్నర్ కు నివేదించగా, గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారు.స్థానిక సంస్థల్లో, విద్యా,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగులో ఉంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం,ప్రతినిధి,సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రపతినీ కలిసేందుకు అనుమతి కోరగా సమయం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యంలో ఇంత కన్నా అవమానం ఏదీ ఉండదు.భారత ప్రజాస్వామ్య విధానాన్ని ప్రపంచమే హర్షిస్తున్నది.సామాజిక న్యాయం కల్పనలో భాగంగా



ముఖ్యమంత్రి రాష్ట్రపతిని కలిసేందుకు ప్రయత్నం చేస్తే రాష్ట్రపతి సమయం ఇవ్వడం పోవడం దురదృష్టకరం. అప్రజాస్వామికం.రాష్ట్రపతిని కలిసేందుకు అనుమతి ఇవ్వకపోవడం నాలుగు కోట్ల ప్రజల అధినేత రేవంత్ రెడ్డి నీ కాదు తెలంగాణ సమాజాన్ని అవమానించినట్లు.తెలంగాణ రాష్ట్రం భారత దేశంలో భాగమా కాదా చెప్పాలి.రామచంద్రరావు న్యాయకోవిదుడు రిజర్వేషన్ కోసం కొత్త గా కలిపిన కులం ఏదైనా ఉన్నదా చెప్పాలి.భారత దేశంలో మతపరమైన రిజర్వేషన్ కల్పించే అవకాశం లేదు.బీ ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం లో స్పష్టంగా సామాజికంగా వెనకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని చెప్పారు.మైనారిటీలలో సామాజిక వెనకబాటుకు గురి అవుతున్న వర్గాలకు రిజర్వేషన్ 4 శాతం అమలు చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో సామాజికంగా వెనకబడిన ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ సుప్రీం కోర్టు అనుమతించింది. రిజర్వేషన్ 29 శాతం నుండి 42 శాతం పెంచితే 13 శాతం మాత్రమే పెరుగుతుంది. గతంలో ఉన్న 29 శాతం రిజర్వేషన్ స్థానంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే హిందూ సామాజిక వెనకబాటు గురైన వారికి 36.20 శాతం రిజర్వేషన్ అమలు అవుతుంది.ముస్లింలకు 1.80 శాతం రిజర్వేషన్ పెరుగుతుంది. ముస్లింలకు మొత్తం 5.80 రిజర్వేషన్ విద్యా,ఉద్యోగాల్లో మాత్రమే అమలు అవుతుంది. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అన్ని వర్గాలకు వర్తిస్తుంది. కులాల వారీగా వర్గీకరణ లేదు అని గమనించాలి. ముస్లింలకు ప్రత్యేకంగా రిజర్వేషన్ అమలు కాదు అనే విషయాన్ని గమనించాలి. బీజేపీ నాయకులు సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం మానుకోవాలి. ఇందిరా సహాని కేసు 50 శాతం మించకూడదు అని చెప్పినా 50 శాతం రిజర్వేషన్ సీలింగ్ తెలంగాణ రాష్ట్రంలో గతంలో నుండే 29 శాతం బీసీ,ఎస్సీ 15 శాతం,ఎస్టీ 10 శాతం మొత్తం 54 శాతం అమలు చేస్తున్నారు.ప్రత్యేక పరిస్థితుల్లో 50 శాతం మించవచ్చు అని స్పష్టంగా పేర్కొన్నారు తమిళనాడు 69 శాతం అమలు చేస్తుంది.9 వ షెడ్యూల్ లో చేర్చి రిజర్వేషన్లు అమలు చేయాలి.కాంగ్రెస్ పార్టీకి,రాహుల్ గాంధీకి ఎక్కడ పేరు వస్తాదో అని రిజర్వేషన్ అమల్లోకి రాకుండా అడ్డుకుంటున్నారు రాష్ట్రపతికి, కేంద్రమంత్రికి వినమ్రపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాం ఇకనైనా 50 శాతం సీలింగ్ తొలగించి 42 శాతం రిజర్వేషన్ బిల్లు యధావిధిగా ఆమోదించాలి స్థానిక సంస్థల ఎన్నికల జాప్యం తో 1500 కోట్ల నిధులు కోల్పోతాం. రాష్ట్ర అత్యున్నత కోర్టు ఆదేశాలకు అనుగుణంగా సర్పంచుల ఎన్నికలు నిర్వహించాలి అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 111 జీవోలో అక్రమ షెడ్ల నిర్మాణాలు

**-అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్.**

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఆగస్టు 08. తెలంగాణ పత్రిక.

విచ్చలవిడిగా పుట్టగొడుగుల్లా అనుమతి లేకుండా నిర్మిస్తున్న అక్రమ షెడ్ల నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని తొండుపల్లి ఇందిరమ్మ కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి ఇందిరమ్మ కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతూ అన్ని పర్మిషన్లు ఉన్నాయి అంటూ ఎలాంటి పర్మిషన్ లేకపోయినా నిబంధనలు ఉల్లంఘించి పెద్ద ఎత్తున నిర్మాణాలు చేస్తున్నారని తొండుపల్లి ఇందిరమ్మ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. జీవో 111 నిబంధన మేరకు ఎలాంటి భవన నిర్మాణాలు షెడ్లు నిర్మించకూడదు. అయినప్పటికీ



పరిసర ప్రాంతాల్లో నిబంధనలు తుంగలో తొక్కి పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపడుతుండడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదవాడు చిన్న ఇల్లు కట్టుకుంటే నిబంధనలు అంటూ ఆగమేఘాల మీద వచ్చి వాలే అధికారులు మరి ఇక్కడ ఇంత పెద్ద ఎత్తున అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ నిబంధనలు తుంగలో తొక్కి పెద్ద మొత్తంలో షెడ్ల నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు ఎందుకు ఉదాసీనత వైఖరి అనుసరిస్తున్నారో తెలపాలని డిమాండ్ చేస్తున్నారు. గుట్టు చప్పుడు కాకుండా అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా నిబంధనలు విస్మరించి నిర్మించే అక్రమ నిర్మాణాలపై చెడ్లపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు పురపాలక కమిషనర్ సుమన్ రావు జీవో 111 నిబంధనల మేరకు ఇక్కడ ఇలాంటి అనుమతులు లేవని ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే అట్టి నిర్మాణాలపై తప్పనిసరిగా చర్యలు చేపట్టడం జరుగుతుందని శంషాబాద్ పురపాలక కమిషనర్ సుమన్ రావు తెలిపారు. నిబంధనలు విస్మరించి నిర్మాణాలు చేపడితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# జీవన ఎరువులపై సబ్సిడీని తీసుకురావాలి

**- కేంద్ర ప్రభుత్వం రసాయన ఎరువులపై సమతుల్యతను పాటించాలి.**

**-బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు మణి కుమార్**

ఆగస్టు, 07 గద్వాల్ (తెలంగాణ పత్రిక)

జోగులాంబ ::(జిల్లా కేంద్రం )::- జీవన ఎరువుల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీని తీసుకురావాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మణికుమార్ డిమాండ్ చేశారు. సహజ వ్యవసాయం, జీవన ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మిషన్ ను ఏర్పాటు చేసిందని కానీ సహజ వ్యవసాయం, జీవన ఎరువులపై సబ్సిడీ గురించి నేటి వరకు ఎందుకు మాట్లాడలేదని విమర్శలు చేశారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలోని స్మృతి వనంలో ముఖ్య కార్యకర్తలతో కలిసి



మాట్లాడారు. వ్యవసాయ రైతులు ఉపయోగించే ఎరువులపై కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ తమ వైఖరిని మార్చుకోవాలన్నారు. యూరియా పై 90 శాతం సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఇవ్వడంతో జిల్లాలోని వ్యవసాయ రైతులకు యూరియా కొరత ఏర్పడిందన్నారు. డి ఏ పి, కాంప్లెక్స్ ఎరువుల విషయంలో అధిక ధరలు ఉండి సబ్సిడీ తక్కువగా ఉండటంతో రైతులు యూరియా పై మొగ్గు చూపుతున్నారని అన్నారు. రసాయన ఎరువుల మధ్య కేంద్ర ప్రభుత్వం అసమతుల్య విధానాన్ని అవలంబిస్తుందని అన్నారు. రైతులు ఉపయోగించే రసాయన ఎరువుల పై కేంద్ర ప్రభుత్వం సమర్ధవంతమైన ధరల విధానాన్ని రూపొందించాలన్నారు. లేనిపక్షంలో వ్యవసాయ రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వము రైతులు ఉపయోగించే రసాయనక ఎరువులపై సమతుల్యతను పాటిస్తూ,సహజ వ్యవసాయం, జీవన ఎరువుల విషయంలో సబ్సిడీని అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గద్వాల అసెంబ్లీ కమిటీ సభ్యులు ఆకె పోకు వెంకట్, రామ్ పోగు నరేష్ కుమారులు పాల్గొన్నారు.

# దాడి ఘటనపై డిఎస్పీనీ కలిసిన మాజీ మంత్రి కొప్పుల

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 8

గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ పైన జరిగిన దాడి ఘటనపై జగిత్యాల జిల్లా డిఎస్పీని కలిసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాడి సంఘటనపై తక్షణమే విచారణ జరిపించాలని,దాడి వెనుక ఉన్న నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పూర్తిగా అరాచక పాలన నడుస్తోందన్నారు.ఈ సంఘటన వెనుక ఉన్న నిందితులకు ఇదివరకే నేరచరిత్ర ఉందని,వీరిని ఓ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపాడుతున్నారని బాధిత కుటుంబ సభ్యులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కి వివరించారు.ఈ సంఘటనపై డిఎస్పీ మాట్లాడుతూ నిందితులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టామని నిందితులు పరారీలో ఉన్నారని,వారిని ట్రేస్ చేసి పట్టుకుంటామని మాజీ మంత్రి



కొప్పుల ఈశ్వర్ కి తెలిపారు.ఈ సంఘటనపై బాధితుడి భార్య మాట్లాడుతూ దాడికి యత్నించిన వారితో ప్రాణహానీ ఉందని డిఎస్పీ తో వాపోయింది.అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కార్యకర్తని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన



వైద్యం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు గొస్కుల జలెంధర్,జగిత్యాల పట్టణ ఉప అధ్యక్షుడు వొల్లెం మల్లేశం, పిఎసిఎస్ చైర్మన్ వెంకట మాధవ రావు,మండల యూత్ అధ్యక్షులు చెవుల రవింధర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలి

**-నియోజవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:



అర్హులైన ప్రతి ఒక్కరూ కల్యాణ లక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలను హన్మంత్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం శ్రీ రామ్ నగర్ పరిధిలోని బేకరి గడ్డ వాసులు మధుపతి ప్రభు లింగం కుమార్తె మధుపతి సంగీత కి రూ. 1,00116/- ల కల్యాణ లక్ష్మి చెక్కును నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలని, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గఫ్ఫార్, ఖలీమ్, అసిఫ్, అహ్మద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి వినతుల వెల్లువ

తెలంగాణ పత్రిక,



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలతో కలిసి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాచుపల్లి శ్రీ ముత్యాలమ్మ దేవి బోనాల జాతర, తోట్టెల కార్యక్రమంలో ముఖ్యతిధిగా పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానాన్ని అందజేశారు. దుండిగల్ శ్రీ రాజరాజేశ్వరి దేవి, శ్రీ పోచమ్మ తల్లి బోనాలు, ఫలహారం బండి కార్యక్రమంలో ముఖ్యతిధిగా పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానాన్ని అందజేశారు. అనంతరం జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరు కావాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ NSUI మాజీ అధ్యక్షులు కూన రాఘవేందర్ గౌడ్ కు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు ఆహ్వానాన్ని అందజేశారు. కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# రక్షా బంధన్ భారతదేశంలో: ప్రేమ మరియు రక్షణకు అంకితమైన పండుగ

వేములవాడ ఆగస్టు 8 తెలంగాణ దినపత్రిక

భారతదేశం అనేది సంపన్నమైన సంప్రదాయాలు, లిలివైవిధ్యభరితమైన పండుగలు, మరియు బలమైన కుటుంబ బంధాలకు ప్రసిద్ధి. ఇలాంటి ఎన్నో పండుగల్లో లిరక్షా బంధన్‌లి అనే పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. లిరాఖీలి అనే పేరుతో ప్రసిద్ధమైన ఈ పండుగ, అన్నా-చెల్లెళ్ల బంధాన్ని, ప్రేమను మరియు పరస్పర బాధ్యతను గుర్తుచేస్తుంది.

"రక్షా బంధన్" అనే పదం రెండు సంస్కృత పదాల నుండి వచ్చింది 'రక్షా'లి అంటే రక్షణ, 'బంధన్' అంటే బంధం లేదా గాఢమైన అనుబంధం. ఈ పండుగలో చెల్లెల్లు తమ అన్నల చేతికి రాఖీ అనే పవిత్ర తాడు కడుతూ, వారు సురక్షితంగా ఉండాలని ప్రార్థిస్తారు. అన్నలు ఆమెను రక్షిస్తానని వాగ్దానం చేస్తారు. ఇది ప్రేమ, నమ్మకం, మరియు పరస్పర బాధ్యతలకు ప్రతీక.

– చారిత్రక మరియు పౌరాణిక ప్రస్తావనలు

రాఖీ పండుగకు అనేక లిపౌరాణిక, చారిత్రక, మరియు సాంస్కృతిక నేపథ్యాలులి ఉన్నాయి:

ద్రౌపది మరియు శ్రీకృష్ణుడు (మహాభారతం): శ్రీకృష్ణుడు తన వేటలో గాయపడినప్పుడు, ద్రౌపది తన చీరను చించి ఆయన గాయానికి కట్టింది. అప్పటి నుండి శ్రీకృష్ణుడు ఆమెను ఎల్లప్పుడూ రక్షిస్తానని ప్రతిజ్ఞ చేశాడు. ఈ కథ రాఖీ పండుగకు ప్రాచీన ప్రాధాన్యతను చూపిస్తుంది. యముడు మరియు యమున: ఒక కథ ప్రకారం, యమున అనే దేవత తమ్ముడైన యమునకు రాఖీ కడుతుంది. ఆమె ప్రేమను మెచ్చిన యముడు ఆమెకు చిరంజీవిత్వాన్నిలి ప్రసాదిస్తాడు రాణి కర్ణావతి మరియు హుమాయూన్:లి చరిత్ర ప్రకారం, మెవార్‌కు చెందిన రాణి కర్ణావతి మొఘల్ చక్రవర్తి హుమాయూన్‌కు రాఖీ పంపి రక్షణ కోరింది. హుమాయూన్ కూడా ఆమెకు సహాయం చేసేందుకు రావడం ద్వారా, రాఖీకి ఉన్న ఆత్మీయతను మరియు గౌరవాన్నిలి చాటిచెప్పాడు.

-భారతదేశంలో సాంస్కృతిక ప్రాముఖ్యత రాఖీ అనేది కేవలం ఓ సంప్రదాయ చర్య కాదు ఇది ఒక లిసాంస్కృతిక భావప్రకటన. ఇది కుటుంబ బంధాలను గాఢం చేయడం, ప్రేమను చాటడం, మరియు బాధ్యతను గుర్తుచేయడంలి కోసం పాటించబడే పండుగ. ఇప్పుడీ పండుగ కేవలం అన్నా-చెల్లెళ్ల మధ్య మాత్రమే కాకుండా, కజిన్లు, స్నేహితులు, సైనికులు, మరియు డాక్టర్లు, పోలీసులులి వంటి సామాజిక రక్షకులకు కూడా రాఖీ కట్టడం జరుగుతుంది. ఇది కుటుంబాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చే శక్తివంతమైన సాధనంగా మారింది, ముఖ్యంగా లిన్యూక్లియర్ కుటుంబాల విస్తరణలి సాంప్రదాయ పద్ధతిలో వేడుకలు రాఖీ పండుగను హిందూ క్యాలెండరులో శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి నాడులి జరుపుకుంటారు.

ఈ పండుగలోని ప్రధాన కార్యక్రమాలు ఇలా ఉంటాయి:

1. సిద్దతలు: చెల్లెల్లు ఒక పూజా థాళీ సిద్ధం చేస్తారు. అందులో రాఖీ, అక్షింతలు, రొల్లి (కుంకుమ), మిఠాయిలు మరియు దీపం ఉంటాయి. 2. రాఖీ కట్టే కార్యక్రమం: చెల్లెల్లు అన్నలకి ఆరతి చేసి, నుదుటి మీద తిలకం పెట్టి, వారి చేతికి రాఖీ కడతారు. అనంతరం మిఠాయిలు తినిపిస్తారు. అన్నలు ఆమెకు బహుమతులు ఇస్తారు మరియు జీవితాంతం రక్షణ వాగ్దానంలి చేస్తారు. 3. కుటుంబ సమావేశం: కుటుంబ సభ్యులు ఒకచోట చేరి భోజనాలు పంచుకుంటారు, ఆనందంగా గడుపుతారు. ఇది పునర్మిళనానికి ఒక శు భావకాశంగా మారుతుంది. ఆధునిక రూపం – మారుతున్న సంప్రదాయం కాలం మారుతోందంటే, సంప్రదాయాలూ మారుతాయి. రాఖీ కూడా ఆ మార్పును స్వీకరించి, కొత్త సాంప్రదాయాలను తీసుకొస్తోంది: ఆన్‌లైన్ రాఖీలు మరియు బహుమతులు: వేరే దేశాల్లో ఉన్న సోదరులకు ఇంటర్నెట్ ద్వారా రాఖీలు, బహుమతులు పంపడం సాధారణమైపోయింది. లింగ సమానత్వం: ఇప్పుడు చెల్లెల్లు తమ చెల్లెళ్లకూ, స్త్రీ స్నేహితులకు, లేదా వేరే మహిళలకు కూడా రాఖీ కడుతున్నారు. ఇది పరస్పర గౌరవాన్ని సూచిస్తోంది. సామాజిక రాఖీ సైనికులు, పోలీసులు, వైద్యులు వంటి సామాజిక సేవకులకు రాఖీ కడుతూ, వారి రక్షణ సేవకు గౌరవం చూపిస్తున్నారు. అనురక్తి: ఇప్పటివాళ్ళు పునర్వినియోగ పదార్థాలతో తయారైన రాఖీలు, లేదా విత్తనాలతో తయారైన రాఖీలు వాడుతూ, ప్రకృతిని గౌరవిస్తున్నట్టు చూపుతున్నారు. మతాలకూ, ప్రాంతాలకూ అతీతంగా ఇది తేలికైన హిందూ సంప్రదాయం అయినప్పటికీ, రాఖీ పండుగను భారతదేశంలో ఇతర మతాల



వారు కూడాలి జరుపుకుంటారు. సిక్కులు, జైనులు, ముస్లింలు కూడా ఈ పండుగను భ్రాతృభావాన్ని, స్నేహాన్ని, లిలికుటుంబ బంధాన్నిలి గుర్తుచేసే పండుగగా పాటిస్తారు. వేర్వేరు రాష్ట్రాల్లో రాఖీకి వేర్వేరు పేర్లతో పిలుస్తారు: మహారాష్ట్రలో, ఇది నారాళీ పౌర్ణిమగా జరుపుకుంటారు. దక్షిణ భారతదేశంలో, ఇది అవని అవిట్టంలిగా బ్రాహ్మణులు జరుపుకుంటారు. నేపాల్‌లో, ఇది జనై పౌర్ణిమలిగా ప్రసిద్ధి. అంతరార్థం – ఉన్నత విలువల ఉత్సవం రాఖీ పండుగ అనేది: నమ్మకం, ప్రేమ, గౌరవానికి ప్రతీక స్త్రీల పట్ల గౌరవ భావనకు గుర్తు బంధాలను గాఢం చేసే ఉత్సవం విభిన్నతలో ఐక్యతనులి ప్రోత్సహించేది ఇది వ్యక్తిగత భావోద్వేగాలను మరియు సామాజిక విలువలనులి ఒకేలా ముడిపెడుతుంది. రక్షా బంధన్ అనేది కేవలం ఒక పండుగ కాదు – ఇది జీవితాంతం నిలిచే అనుబంధానికి నిదర్శనం. ఈ పండుగ ద్వారా మనం పూర్వీకుల సంప్రదాయాలను గౌరవించడం, కుటుంబ బంధాలను మెరుగుపరచడం, మరియు అన్యోన్య సహకారానికి ప్రాధాన్యతనివ్వడం నేర్చుకుంటాం. ఈ వేడుక ప్రతి సంవత్సరం మనకు కుటుంబ విలువలు, ప్రేమ, మరియు రక్షణ బాధ్యత గురించి గుర్తు చేస్తుంది. ఇది కేవలం తాడుకట్టే కార్యక్రమం కాదు – అది మనిషి హృదయాలను బంధించే శక్తి కలిగిన లిపవిత్ర బంధం.

ముస్కు సంతోష్ రెడ్డిఉపాధ్యాయుడు. సెల్: 7997907090

# అత్యవసర వినియోగానికి ఎరువుల గోదాం ఏర్పాటు : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-100 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో అపెరల్ పార్కులో అందుబాటులోకి..

-జిల్లాలో రైతులకు సరిపడా ఎరువులు

-ప్రారంభించిన కలెక్టర్, సిరిసిల్ల ఏ.ఎం.సీ చైర్ పర్సన్, డీఏఓ

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక ఆగస్టు 08

జిల్లాలో అత్యవసర సమయంలో వినియోగించేందుకు ఎరువుల గోదాంను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్కులో 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఎరువుల గోదాంను ఏర్పాటు చేయగా, శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ఎప్పుడైనా ఎక్కడైనా అత్యవసర పరిస్థితిలో ఎరువులు కొరత ఏర్పడినప్పుడు అందజేసేందుకు



ముందస్తుగా ఎరువుల గోదాం ఏర్పాటు చేసినట్లు వివరించారు. 100 మెట్రిక్ టన్నుల ఎరువులు బఫర్ లో అందుబాటులో పెడతామని తెలిపారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం మాట్లాడుతూ..జిల్లాకు అవసరమైన ఎరువులు గతంలో కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల నుంచి మాత్రమే జిల్లాకు తెప్పిస్తున్నామని తెలిపారు. అత్యవసర సమయంలో ఎరువులు కావాల్సివస్తే ఇబ్బందులు ఎదురయ్యేవని గుర్తు చేశారు. ఈ ఇబ్బందులు అన్ని దూరం చేసేందుకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



ప్రత్యేక చొరవతో అపెరల్ పార్కులో 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఎరువుల గోదాంను ఏర్పాటు చేయించారని వెల్లడించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు.

# ఇంటింటా కొలువు దిరిన వరలక్ష్మి దేవత

-శ్రావణ మాసం శుక్రవారం వరలక్ష్మి వ్రతం ఇంటింటా శుభప్రదం.

-లక్ష్మీదేవి అనుగ్రహం కలగాలని కోరుకుంటూ వేడుకుంటున్న మహిళలు

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 08 ( తెలంగాణ పత్రిక )

సౌభాగ్యం, సంపదలు, కుటుంబ శ్రేయస్సు కోసం మహిళలు ఈ మాసంలో ఆచరించే వాటిలో శ్రీవరలక్ష్మీ వ్రతం ప్రధానమైనది. శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున ఈ వ్రతాన్ని చేసుకోవడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. అష్టలక్ష్మిల్లో వరలక్ష్మి దేవికి ప్రత్యేకత స్థానం ఉంది. మిగిలిన లక్ష్మీ పూజల కంటే వరలక్ష్మీ పూజ శ్రేష్టమని శాస్త్ర వచనం. శ్రీహరికి ఇష్టమైన, పైగా విష్ణువు జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణమాసంలో ఈ వ్రతం చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయంటారు. సర్వ మంగళ సంప్రాప్తి కోసం, సకలాభీష్టాల కోసం, నిత్య సుమంగళిగా తాము వర్ధిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతం చేస్తారు. దక్షిణ భారత దేశంలో ఈ వరలక్ష్మీ వ్రతాన్ని వివిధ సంప్రదాయా ల్లో ఆచరిస్తారు. ఎవరు ఏ పద్ధతులు పాటించిన శ్రీలక్ష్మీని కొలిచే తీరు మాత్రం అందరిది ఒక్కటే. వరాలనిచ్చే వరలక్ష్మీ తల్లిని ప్రతి ఒక్కరూ ఎంతో నిష్టగా, నియమ నిబంధనలతో పూజించుకుంటారు. శ్రావణ మాసంలో శుక్లపక్షం, పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున ఈ వరలక్ష్మీ వ్రతాన్ని చేసుకుంటారు. హిందువులందరూ ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఇక వివాహమైన స్త్రీలందరూ ఉపవాసం ఉంటూ, ఈ దేవతను పూజించుకుంటారు. అష్టలక్ష్మిల్లో వరలక్ష్మీ దేవికి ప్రత్యేకత స్థానం ఉంది. మిగిలిన లక్ష్మీ పూజల కంటే వరలక్ష్మీ పూజ శ్రేష్టమని శాస్త్ర వచనం. శ్రీహరికి ఇష్టమైన, పైగా విష్ణువు జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణమాసంలో ఈ వ్రతం చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయంటారు. సర్వ మంగళ సంప్రాప్తి కోసం, సకలాభీష్టాల కోసం, నిత్య సుమంగళిగా తాము వర్ధిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతం చేస్తారు. దక్షిణ భారత దేశంలో ఈ వరలక్ష్మీ వ్రతాన్ని వివిధ సంప్రదాయా ల్లో ఆచరిస్తారు. ఎవరు ఏ పద్ధతులు పాటించిన శ్రీలక్ష్మీని కొలిచే తీరు మాత్రం అందరిది ఒక్కటే. దక్షిణ భారత దేశంలో ఈ పండుగను ఎక్కువగా జరుపుకుంటారు. వరలక్ష్మీ వ్రతం రోజు ఉదయమే లేచి



స్నానం చేసి పట్టు వస్త్రాలు ధరించి జగన్మాత వరలక్ష్మీ దేవి వ్రతాన్ని ఆచరించడం మన సాంప్రదాయం. ఇంటిని మామిడి తోరణాలు, బంతి పువ్వులతో అందంగా అలంకరించుకోవాలి. గుమ్మానికి పసుపు కుంకుమలతో బొట్లు దిద్దాలి. ముందుగా పసుపుతో గణపతిని చేసి పూజించి, కలశంలోనికి వరలక్ష్మీ దేవిని ఆవాహన చేసి షోడశోపచార పూజ తర్వాత అథాంగ పూజ చేయాలి. దాని తర్వాత అష్టోత్తరశతనామ పూజతో నామాలను చదివి, దూప, దీప నైవేద్యాలను తాంబూలాలను సమర్పించి కర్పూర నీరాజనం, మంత్ర పుష్పం సమర్పించి మంగళ హారతి ఇవ్వాలి. తోరగ్రంథి పూజ చేసి తోరబంధన మంత్రం పఠిస్తూ ఆ నవసూత్రాన్ని కుడి చేతికి కట్టుకోవాలి. పిండి వంటలు, పండ్లు మొదలైన వాటిని అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. భారతీయ ఆచార వ్యవహారాల్లో కనిపించే అరుదైన దృశ్యం వాయనాలు. 'ఇస్తినమ్మ వాయనం, పుచ్చుకొంటినమ్మ వాయన' మంటూ మంగళకరమైన వస్తువుల్ని ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా ఇతరులతో పంచుకునే స్వభావం అలవాటవుతుంది. పైగా వ్రతం రోజు ఎదురుగా నిలుచున్న స్నేహితురాల్ని సాక్షాత్తూ వరలక్ష్మీదేవిగా భావిస్తాం. దీంతో మనసులో మనకు ఆ



వ్యక్తిపై గౌరవభావం పెరుగుతుంది. అప్పటివరకూ ఆమెతో ఉన్న చిన్నచిన్న అభిప్రాయభేదాలూ తొలగిపోతాయి. ఆధునిక వ్యక్తిత్వ వికాస నిపుణులూ సూచించని, మనస్పర్థలు తొలగించే సూత్రమిది. సామాజికంగా ఆత్మన్యూనతలో మగ్గిపోతున్న స్త్రీలు ఈ వ్రతాల వల్ల, అలాంటి మానసిక స్థితి నుంచి బయటపడతారు. ఆత్మవిశ్వాసం పెరిగి, ముందుకు సాగుతారు. మగువలు చేసుకునే వ్రతాలు, నోముల ప్రభావం కుటుంబం అంతటిపైనా పడుతుంది. ఆమె ఆచారాలు భర్త, పిల్లల దినచర్యల్లో మార్పులు తెస్తాయి. ఇంటి వాతావారణాన్నీ మార్చేస్తాయి. బద్ధకం, ఆలస్యం వంటి తమోగుణాలు తొలగి, సాత్విక భావనలు ప్రేరేపితం అవుతాయి. ఇంట్లో కళాకాంతులు ప్రసరిస్తాయి. చారుమతిని అనుగ్రహిస్తూ 'వ్రతాన్ని నియమనిష్ఠలతో పూర్తి చేస్తే నీ ఇంట్లో సిరిసంపదలు కురుస్తాయి. నీ జీవితంలో శుభపరిణామాలు సంభవిస్తాయి' అని ఆశీర్వదించిందట వరలక్ష్మీదేవి. కుటుంబ బాంధవ్యాలు, సామాజిక సంబంధాలు మెరుగవ్వడం కన్నా సిరిసంపదలు, శుభపరిణామాలు జరగాలని అందుకే ఆ వరలక్ష్మీదేవిని ఆరాధించి వేడుకుంటారు

## డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించండి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి పైప్ లైన్ రోడ్ జీడిమెట్ల లో గురువారం కురిసిన భారీ వర్షానికి వర్షపు నీరు, డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని స్థానిక అపార్ట్మెంట్స్ వాసులు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ని కలిసారు. అనంతరం అపార్ట్మెంట్స్ వాసులతో కలిసి పర్యటించి సంబంధిత కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నర్సింహులు, జిహెచ్ఎంసి అధికారులు, హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ వాటర్ వర్క్స్ అధికారులను కలిసి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో ప్రభాకర్ రెడ్డి, రమణ రెడ్డి, మూర్తి, బోస్ బాబు, అనిల్ దేశయ్, నాగేందర్, సరస్వతి, అచ్చుత్ రెడ్డి,నాయుడు, రూపేష్, కౌశిక్, కృష్ణయ్య, సంతోష్, సతీష్ చక్రవర్తి, శ్రవణ్, అర్జున్ ముదిరాజ్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేద హైస్కూల్లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 8.



కోటగిరి మండల కేంద్రంలోని శ్రీవేద హైస్కూల్లో శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ తెల్ల అక్షర రవికుమార్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని బాలికలు బాలురుకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనమందరం దేశానికి రక్షణ అంటూ ప్రతిజ్ఞ చేస్తూ రక్షాబంధన్ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో పాటు పాఠశాల కరస్పాండెంట్ తెల్ల అక్షర రవికుమార్ ఉపాధ్యాయులు సంగీత సురేఖ గంగాధర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన

-నానో యూరియా వల్ల ఎన్ని లాభాలు అని రైతులకు వివరించిన

-వ్యవసాయ అధికారి ప్రణిత



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు, 08)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లోని ప్రాథమిక సహకార సంఘం, కోరేం, బోయినిపల్లి మండల కేంద్రం లోని ఎరువుల దుకాణాల్లో రైతులను కలిసి నానో యూరియా ఉపయోగాలు వివరించడం జరిగింది. 500 మి. లీ. నానో యూరియా ఒక బస్తా యూరియా తో సమానం. ఇందులో 20 శాతం నత్రజని ఉంటుంది. నేల, గాలి, నీటి కాలుష్యము తగ్గించి, కీటకాల తెగుళ్ల ఉధృతిని తగ్గిస్తుంది. వరి, మొక్కజొన్న, ప్రత్తి పంటలలో 2వ ,3 వ దఫల్లో పై పాటుగా వేసే యూరియా ని ఈ నానో యూరియా పూర్తిగా భర్తీ చేయగలదు . మరియు ఈ నానో యూరియా ని పురుగుమందులతో కలిపి డ్రోన్ల ద్వారా పిచికారీ చేస్తే రైతుకు ఖర్చు తగ్గి, మరింత సమర్థవ%శీ%తంగా పని చేస్తాయని మండల వ్యవసాయ అధికారిణి కె ప్రణీత, తెలిపారు. అలాగే వర్షాలు కురుస్తున్నప్పుడు ఎరువులు వేయడం కానీ, పిచికారీ చేయడం కానీ చేయకూడదు అని రైతులకు సూచించారు.

## విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం విడాలి

-సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్.

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:



గురువారం కురిసిన భారీ వర్షాలకు రింగ్ బస్తి, సీసల బస్తిలలో గృహలలో విద్యుత్తు సరఫరా కు అంతగాయం కలిగిందని ఉమా మహేశ్ అన్నారు. అధికారులకు గురువారం సాయంత్రమే సమాచారం ఇచ్చినపటికి ఇప్పటివరకు పట్టించుకోకపోవడం, ప్రజలు సబ్ స్టేషన్ కు వస్తే వాళ్ళతో అమర్యాదగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఇదే విషయాన్నీ ఏఈ కి ఫిర్యాదు చేస్తే వారితో కూడా సిబ్బంది ప్రసాద్ దురుసుగా మాట్లాడటం వారికి ప్రజల పట్ల ఉన్న నిర్లక్ష్యం తెలియచేస్తుందని అలాంటి సిబ్బందిని వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేసారు. బుధవారం మధ్యాహ్నం వరకు కూడా ఏఈ కార్యాలయానికి రాకపోవడం, సిబ్బంది ఎవరు ఉన్నారు, ఎవరు లేరు అనేది తెలియకపోవడం నిలువెత్తు నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. యదా రాజా తధా ప్రజా గా, అధికారుల, సిబ్బంది పనితీరు కనిపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి పనులు సకాలంలో పూర్తి చెయ్యాలని, లేని పక్షంలో ఇక్కడి నుండి రిలీవ్ అయ్యి వెళ్లిపోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావ్, మండల్ కౌన్సిల్ సభ్యులు బాబు, ఇమామ్,జంబూ రాంరెడ్డి లు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

దేవరుప్పుల, ఆగస్టు 8 (తెలంగాణ పత్రిక):



శ్రావణమాసం పురస్కరించుకొని మండల కేంద్రంలోని మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాత ఆలయంలో శుక్రవారం మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతాలు ఘనంగా జరుపుకున్నారు. శ్రావణమాసం పౌర్ణమికి ముందు శుక్రవారం రోజున వరాలిచ్చే కల్పవల్లి అమ్మవారికి ప్రత్యేకంగా వ్రతాలు జరుపుకుంటారు. ఈ వ్రతాలు చేయడం వల్ల లక్ష్మీదేవి కృపా కటాక్షలు కలిగి అష్టైశ్వర్యాలు లభిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. అంతేకాకుండా సకల శుభాలు కలుగుతాయని, స్త్రీలు దీర్ఘ కాలంగా సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం ఆచరించడం తప్పని సరే అని హిందూ పురాణాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో దేవరుప్పులకు చెందిన ఆర్యవైశ్య మహిళలు వాసవి ఆలయంలో పళ్లెంలో కలశం పెట్టుకొని అమ్మ వారిని బంగారు ఆభరణాలు, పట్టు వస్త్రాలు, తమలపాకులు, ఫల పుష్పాలతో అలంకరించారు. ఆలయ అర్చకులు అవసరాల ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఇరుకుల శ్రీనివాస్, యామ సంతోష్, బుక్కరామయ్య,గజ్జి సోమయ్య, వనమాల సురేష్, వనమాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దాడి ఘటనపై డిఎస్పీని కలిసిన మాజీ మంత్రి కొప్పులఈశ్వర్

గొల్లపల్లి ఆగస్టు 08తెలంగాణ పత్రిక




గొల్లపల్లి మండల కేంద్రంలోని నల్లగుట్ట కాలనీకి చెందిన దండ్ల శ్రీనివాస్ పైన జరిగిన దాడి ఘటనపై జగిత్యాల జిల్లా డిఎస్పీని కలిసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాడి సంఘటనపై తక్షణమే విచారణ జరిపించాలని,దాడి వెనుక ఉన్న నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పూర్తిగా అరాచక పాలన నడుస్తోందన్నారు.ఈ సంఘటన వెనుక ఉన్న నిందితులకు ఇదివరకే నేరచరిత్ర ఉందని,వీరిని ఓ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపాడుతున్నారని బాధిత కుటుంబ సభ్యులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కి వివరించారు.ఈ సంఘటనపై డిఎస్పీ మాట్లాడుతూ నిందితులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టామని నిందితులు పరారీలో ఉన్నారని,వారిని ట్రేస్ చేసి పట్టుకుంటామని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కి తెలిపారు.ఈ సంఘటనపై బాధితుడి భార్య మాట్లాడుతూ దాడికి యత్నించిన వారితో ప్రాణహానీ ఉందని డిఎస్పీ తో వాపోయింది.అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కార్యకర్తని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గొస్కుల జలెంధర్, మాజీ వైసిపి ఆవుల సత్యం, పిఎసిఎస్ చైర్మన్ వెంకట మాధవ రావు, మాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్ , బలభక్తుల కనుకుంట్ల లింగారెడ్డి, కిషన్ , బోయపోతు వనిత,సామల వీరస్వామి,మారం శేఖర్, చెవుల మద్ది సంతోష్, కలకోట సత్యం, యూత్ అధ్యక్షులు చెవుల రవింధర్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

-రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మఠ్రిపల్లి అంజయ్య యాదవ్

-మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో గడప గడపకు బీజేపీ



యాచారం ఆగష్టు 08 (తెలంగాణ పత్రిక ):-

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మఠ్రిపల్లి అంజయ్య యాదవ్ అన్నారు.శుక్రవారం యాచారం మండలం చింతుళ్ళ,ధరన్నగూడ గ్రామాలలో బూత్ అధ్యక్షులు,మండల పార్టీ అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం జరిగింది.మఠ్రిపల్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో జరిగిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే జరిగినవని ఇప్పుడు లోకల్ బాడీ లు లేక కేంద్రం నుండి వచ్చే నిధులు ఆగిపోయి గ్రామాలలో చిన్న చిన్న పనులు చేయడానికి కూడా డబ్బులు లేకుండా పోయిందని రాబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పీటీసీ లను గెలిపించాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగిని యాదయ్య,ఆంబోజి జగదీశ్ యాదవ్,గోగికర్ రమేష్,జిల్లా కార్యదర్శి దేరంగుల రాజు,మాజీ మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్,బీజేవైఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శాంతి కుమార్,నాగని రామదాసు,దేవరకొండ ఈశ్వర్,పల్లపు నరేష్,కుంచారం సందీప్ రెడ్డి,కొండాపురం నాగరాజు,నర్సింహా,నాగిని కుమార్,పాండు,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

### బోథ్ శిశు మందిర్ లో ఘనంగా వరలక్ష్మి వ్రతం పూజ కార్యక్రమం



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 08 :-




ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రం లోని స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం రోజునా వరలక్ష్మీ వ్రతం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ రాజేంద్ర గౌడ్ వరలక్ష్మీ వ్రతం విశిష్టతను , వరలక్ష్మిని పూజిస్తే అష్టలక్ష్మి పూజలకు సమానమని, అష్టైశ్వర్యాలు అయినా సంపద ,భూమి ,శిక్షణ, ప్రేమ, కీర్తి ,శాంతి ,సంతోషము, శక్తి వంటివి లభిస్తాయని తెలియజేశారు.పాఠశాల మహిళ ఉపాధ్యాయినిలు, మహిళ పోషకులకు, సాంప్రదాయ పద్ధతి లో వాయనం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

## మార్త భద్రయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన

మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి

పరకాల నియోజకవర్గం ఆగస్టు 8 తెలంగాణ పత్రిక



వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఏలుకుర్తి హావేలి లో నిమ్స్ లైజా నింగ్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ తండ్రి అనారోగ్యంతో ఇటీవల మరణించగా విషయం తెలిసి శుక్రవారం రోజు పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి మృతుని కుమారులను. డాక్టర్ మార్త రమేష్ , అడ్వకేట్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు రవి కృష్ణ, లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో లో మాజి జడ్ పి టి సి పోలీస్ ధర్మారావు , విశ్వనాదాపురం మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు , మచ్చాపూర్ మాజీ సర్పంచి ప్రకాష్ ఏలుకుర్తి మాజీ సర్పంచ్ జయపాల్ రెడ్డి ,గ్రామ నాయకులు రఘుపతి రెడ్డి, విజయ్, కైలాష్, మంద భాస్కర్ ,మంద రమేష్,దుకేరే రమేష్, అభిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు

## రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





-క్రిటికల్ కేర్ భవనం త్వరలో ప్రారంభించాలి

-ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-సీజనల్ వ్యాధుల నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

-నగరంలో పారిశుధ్య నిర్వహణ అత్యంత ప్రాధాన్యత కల్పించాలి

పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు8 ( తెలంగాణ పత్రిక )

గోదావరిఖని జనరల్ ఆసుపత్రి లో క్రిటికల్ కేర్ భవనం నిర్మాణం పెండింగ్ పనులు పూర్తి చేసి త్వరలో ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షరామగుండం ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు.రామగుండం ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అర్బన్ హెల్త్ సెంటర్, గోదావరిఖని జనరల్ ఆసుపత్రి, తబిత ఆశ్రమం, రామగుండం మున్సిపల్ కార్యాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్దేశించిన లక్ష్యం మేరకు క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఎన్.సి.డి సర్వే పకడ్బందీగా నిర్వహించి బీపీ మధుమేహం ఉన్న వారికి అవసరమైన మందుల కిట్ అందించి మందులు వాడేలా రెగ్యులర్ ఫాలోఅప్ చేయాలన్నారు.ఏ.ఎన్.ఎమ్, ఆశా కార్యకర్తల పనితీరు ప్రతివారం సమీక్షించాలన్నారు.పి.హెచ్.సి, అర్బన్ హెల్త్ సెంటర్ లలో ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ సేవలు, ప్రసవాలు పెంచాలని అన్నారు. జనరల్ ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి క్రిటికల్ కేర్ భవనం నిర్మాణ పనులు పూర్తి చేసి క్రిటికల్ కేర్ భవనం త్వరలో ప్రారంభించాలని అన్నారు. ఆసుపత్రిలో సమస్యల పట్ల కమిటి ఏర్పాటు చేసి నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు.సీజనల్ వ్యాధుల వ్యాప్తి వర్షాకాలంలో అధికంగా జరిగే అవకాశం ఉన్నందున తబితం ఆశ్రమంలో ఉన్న పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆశ్రమంలో ఏమైనా సమస్యలు ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకునిరావాలన్నారు. నగర కార్పొరేషన్ లో పారిశుధ్య నిర్వహణ పట్ల కలెక్టర్ అధికారులతో చర్చించి వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, సిజనల్ వ్యాధుల వ్యాప్తి జరగకుండా చూడాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వంటివి వేయాలని కలెక్టర్ తెలిపారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రాజు, వైద్య అధికారులు డాక్టర్ అతుల్య, డాక్టర్ శ్రీధర్, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిపిఎం నాయకులు సందర్శించారు

-ప్రజలకు అందుతున్న సేవలను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు,

-ప్రభుత్వం నిరుపేదలకు వైద్యంఅందించడంలోపూర్తిగా విఫలమైందని

-వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చిన గత పాలకులు నేటికీ అది హామీగానే మిగిలిపోయిందని

-మెదక్ జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు మల్లేశం మండిపడ్డారు

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,08 (తెలంగాణ పత్రిక):




మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సిపిఎం నాయకులు సందర్శించారు. ఆస్పత్రిలో ప్రజలకు అందుతున్న సేవలను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు, ఆస్పత్రి పరిసరాలు, మౌలిక వసతులను వారు పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేశం మాట్లాడుతూ.. ప్రభుత్వం నిరుపేదలకు వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేవలం ఒకే వైద్యురాలు, ఒక స్టాఫ్ నర్స్ తో సేవలు అందించడంపై మండిపడ్డారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడతామని 2 014 లో హామీ ఇచ్చిన గత పాలకులు నేటికీ అది హామీగానే మిగిలిపోయిందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వసతులు కల్పించాలని, సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గౌరీ, సాయిలు, యాదగిరి, బాబు, సురేష్, మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రాబోయే 10వ తరగతి పరీక్షలో గురుకుల విద్యాలయాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

-ప్రతి రోజూ గురుకులాల్లో స్టడీ అవర్స్ నిర్వహించాలి

-పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

-గురుకులాల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 8 ( తెలంగాణ పత్రిక )



రాబోయే 10వ తరగతి పరీక్షలో గురుకుల విద్యాలయాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురుకులాల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చదివే 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఆ దిశగా అవసరమైన కార్యాచరణను ఇప్పటినుంచి అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు గురుకులంలో స్టడీ అవర్స్ నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి బాగా చదువుకునేలా చూడాలన్నారు.జిల్లాలో వర్షాలు ఉధృతంగా కురుస్తున్న నేపథ్యంలో గురుకులాల వద్ద అప్రమత్తంగా ఉండాలని, పిల్లల ఆరోగ్య అంశంలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వవద్దని అన్నారు. పిల్లలకు చల్లబడిన ఆహారం అందించడానికి వీలు లేదని, రెగ్యులర్ గా తాజా ఆహారం వేడి వేడిగా అందించాలన్నారు. పిల్లల భోజనంలో ఉపయోగించే కూరగాయలు, ఇతర వంట సామాగ్రి నాణ్యతను ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో అందుతున్న త్రాగునీరు నాణ్యతను చెక్ చేయాలన్నారు. గురుకులం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గురుకులాలోకి దోమలు రాకుండా పూర్తిస్థాయిలో మెష్ ఏర్పాటు చేయాలని అన్నారు. గురుకుల విద్యాసంస్థల్లో అవసరమైన మరమ్మత్తు పనుల ప్రతిపాదనలు అందిస్తే ప్రాధాన్యత ప్రకారం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా బీసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## "బహుజన ఐక్యతకు ప్రతీక - పండుగ సాయన్న"

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం చౌరస్తాలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పండుగ సాయన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాబిన్ హుడ్ గా ప్రజా వీరుడుగా ఆయనను కీర్తించారని గుర్తు చేశారు.

"పేదల ఆకలిని తీర్చిన మహావీరుడు"

పండుగ సాయన్న తన జీవితాన్ని బహుజన పేద ప్రజల సేవకే అంకితం చేశారని, ఆధిపత్య వర్గాలపై ధైర్యంగా యుద్ధం చేసి, నిజాం పాలనలో పీడితులకు ఆశాకిరణంగా నిలిచారని అన్నారు. భారత స్వాతంత్ర సమరంలో, నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లలో ఆయన పాత్ర ఒక చరిత్ర పుట అని గర్వంగా గుర్తుచేశారు.



చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలి

నాయకులు మరింతగా డిమాండ్ చేస్తూ పండుగ సాయన్న 38 ఏళ్ల పోరాట గాథను పాఠ్య పుస్తకాలలో చేర్చి రాబోయే తరాలకు తెలియజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని కోరారు. గాజులరామారం సహా రాష్ట్రవ్యాప్తంగా విగ్రహాలు ప్రతిష్టించి ఆయన జ్ఞాపకాన్ని రాబోయే తరాలకు అందించాలని అన్నారు.

బహుజన ఐక్యతకు ప్రతీక

బహుజనుల ఐక్యత అభివృద్ధికి పండుగ సాయన్న ఆధ్వర్యంలో సహపంక్తి భోజన కార్యక్రమాలు వంటివి ఏర్పాటు చేసి బహుజన, పేద ప్రజల ఆకలిని తీర్చాలని కోరారు. సమాజంలో ఐక్యత, సమానత్వం, న్యాయం కోసం ఆయన జీవితమంతా కృషి చేశారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దొంతుల రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ జర్నలిస్టు సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, కార్యదర్శి బక్కని పాండురంగం ముదిరాజ్, ఎన్.ఎం.ఆర్ యువసేన కుత్బుల్లాపూర్ అధ్యక్షులు పుట్టి శివ ముదిరాజ్, ముదిరాజ్ యువ నాయకులు విష్ణువర్ధన్ ముదిరాజ్, కిష్టయ్య ముదిరాజ్, భూపేష్ ముదిరాజ్, గోపాల్ ముదిరాజ్, సంజయ్ ముదిరాజ్, కార్తీక్ ముదిరాజ్, దత్తు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జగద్గురువుల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని లక్ష బిల్వార్చన

-అధ్యక్షులు చీల మల్లన్న

సదాశివపేట, ఆగస్టు 8, (తెలంగాణ పత్రిక)




సదాశివపేట లో వీరశైవ సమాజం, చౌకి మఠం శ్రీ జగద్గురు పంచాచార్య బసవ సేవా సదన్ లో శ్రీమద్ కాశీ జ్ఞాన సింహాసనాదీశ్వర శ్రీశ్రీశ్రీ 1008 డా. చంద్రశేఖర శివాచార్య మహాస్వామి వారి శ్రావణమాస ధర్మ ప్రచార,అనుష్టాన,79 వ జన్మదినోత్సవానికి పురస్కరించుకొని ఉదయము మంగళ స్నానము మహిళలచే 79 కలశ జలములచే పాదాభిషేకం, తదుపరి సామూహిక ఇష్టమైన మరియు పాదపూజ కార్యక్రమంలో విశేషంగా జన్మదినని పురస్కరించుకొని లక్ష బిల్వర్చన కార్యక్రమం నిర్వహించినట్లు అధ్యక్షులు చీల మల్లన్న అన్నారు. అదేవిధంగా జగద్గురువుల జన్మదినోత్సవాన్ని పరిష్కరించుకొని విశ్వనాథ్ శాస్త్రి గారి ఆధ్వర్యంలో పంటపారాధన, మృత్యుంజయ హవనం, ఒక లక్ష జప నిర్వహించినట్లు ప్రధాన కార్యదర్శి పిల్లోడే విశ్వనాథం వెల్లడించారు. అర్చకులు 79 జ్యోతులను ఏర్పాటు చేసి జగద్గురువులచే వెలిగింప చేశారు. ఈ కార్యక్రమంలో శివాచార్యులు శ్రీ గురు సిద్ధ మణికంఠ శివాచార్య, శ్రీ జ్ఞానసిద్ధ ఓంకార్ శివాచార్య మహాస్వామి, మరియు మల్లికార్జున స్వామి జగద్గిరిగుట్ట వేదాగామ పాఠశాల ప్రధానాచార్యులు, సంగయ్య స్వామి వేధాగమ పాఠశాల షాద్నగర్ ప్రధాన చార్యులు, జంగం మహేష్ స్వామి, పురాణం నాగయ్య స్వామి హైదరాబాద్, విజయ్ స్వామి, ఉపాధ్యక్షులు కోవూరి విజయకుమార్, గంతల బసవరాజ్, సి,హెచ్ రాములు సమాజం గౌరవ సభ్యులు శ్రీ జగద్గురు పంచాయతీ మహిళా సంఘం సభ్యులు, సమస్త భక్త జన సందోహం ఈ కార్యక్రమంలో పాల్గొని జగద్గురువు దర్శనం చేసుకుని మహా ప్రసాదం స్వీకరించినట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# వృక్షాలను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి

డా.రాజేశ్వరి



కామారెడ్డి, ఆగస్టు 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వృక్షాలను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి అని కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం బేసిక్ వద్దగల సౌత్ క్యాంపస్ వైస్ ప్రిన్సిపల్ డా.రాజేశ్వరి అన్నారు.రక్షా బంధన్ ను పురస్కరించుకొని సౌత్ క్యాంపస్ లో వృక్షాలకు రాఖీ లు కడుతూ వృక్షాబంధన్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అన్న చెల్లెళ్ళు ఒకరికొకరు రక్షగా ఉంటామని ప్రేమ ఆప్యాయతలతో జరుపుకొనే రక్షా బంధన్ ను వృక్షాలను అదే ఆప్యాయతతో రక్షించాలని పిలుపునిస్తూ సౌత్ క్యాంపస్ జాతీయ సేవా సంస్థ ఐదవ ఆరవ యూనిట్ ల ఆధ్వర్యంలో నిర్వహించటం అభినందనీయం అని డా.రాజేశ్వరి అన్నారు. వృక్షో రక్షతి రక్షితః అనేది అందరూ గుర్తించాలని అన్నారు. రోజు రోజుకు వాతావరణ కాలుష్యం పెరుగుతున్న పరిస్థితుల్లో వాతావరణ రక్షణ కోసం చెట్లను పెంచాలని బాధ్యతగా కాపాడాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు ఎన్ఎస్ఎస్ డా.అంజయ్య మాట్లాడుతూ గతంలో చెట్ల రక్షణ కోసం మహిళలే ముందుకు వచ్చి చిప్కో ఉద్యమానికి ఊతం ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు అక్క చెల్లెళ్ళు ప్రేమతో అన్న తమ్ముళ్ళకు కట్టే రాఖీలు చెట్లకు కట్టి వాటిని బాధ్యతగా కాపాడతామనే ఆలోచన పెంచేలా ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ప్రజలంతా అలా ఆలోచించి వాతావరణ కాలుష్యం తగ్గించేలా చెట్లను పెంచాలన్నారు. ప్రతీ విద్యార్థి ఒక్కో మొక్కను దత్తత తీసుకొని కాపాడేలా రాఖీ కట్టించామని తెలిపారు. ఇది అందరికీ ఆదర్శం కావాలని అన్నారు.కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ లు డా.సునీత,డా.యాలాద్రి, ఏపీ ఆర్ ఓ డా.సరిత పిట్ల,అధ్యాపకులు డా.నర్సయ్య , లైబ్రేరియన్ రజిత, నాన్ టీచింగ్ సిబ్బంది బాలరాజు,సత్తయ్య,రాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య లో ఘనంగా ప్రపంచ అబాకస్ దినోత్సవ వేడుకలు

వెల్గటూర్ ఆగస్టు 08 (తెలంగాణ పత్రిక)



వెలగటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రపంచ అబాకస్ దినోత్సవ వేడుకలను గణిత ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ అబాకస్ అనేది ప్రాచీన కాలం నుండి ఉపయోగించబడుతున్న ఒక గణన సాధనం, ఇది చేతిలో పనిచేసే ఒక ఫ్రేమ్ దీనిపై పూసలు లేదా రాళ్లు అమర్చబడి ఉంటాయి, వీటిని అంకగణిత కార్యకలాపాలను నిర్వహించడానికి ఉపయోగిస్తారని తెలిపారు.అబాకస్ అనేది పురాతన కాలంలో క్రీస్తు శకం 2300 సంవత్సరంలో ఉపయోగించేది దీని యొక్క ప్రధాన మూలాలు నాటి సుమరియాలో ఉండవచ్చు. ఇది బేస్ 60 వ్యవస్థను ఉపయోగించింది. పురాతన ఉదాహరణ ఈ అబాకస్ అనేది గ్రీస్ దేశంలో కనుగొనబడిన సలామిస్ టాబ్లెట్ ఇది వివిధ రకాలుగా దీని పేరు కలదు జపాన్ లో అబాకస్ ను జపనీస్ సోరోబన్, చైనాలో చైనీస్ సువాన్ పాన్, రష్యాలో రష్యన్ స్కోటి అని పిలుస్తారు వివిధ దేశాలలో వివిధ రకాలుగా పిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ జ్యోతి, రాజేష్ సంధ్య, రజిత, రజిత, మంజు భార్గవి, వనజ, కళ్యాణి, మమత, అంజలి, నవ్య, అనూష, సాహితీ, సమత, కార్తిక, స్వప్న, సువర్ణ, శిరీష, మానస వనిత, శిరీష విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టు నిర్మాణం పనులు చేపట్టాక వాహనదారులు పాదాచారులకు ఇబ్బందులు

-15 రోజులైనా నిర్మించని కల్వర్టు అధికారులు చొరవ తీసుకొని నిర్మాణం పనులు చేపట్టాలి ప్రజల ఆవేదన...

సదాశివపేట, ఆగస్టు 8, ( తెలంగాణ పత్రిక)



పట్టణంలోని సుభాష్ రోడ్ లో మెడిప్లస్ ఎదురుగా సాయిరాం షాపింగ్ మాల్ కు వెళ్లే దారిలో వెళ్లే కల్వర్టు2 నెలల క్రితం మధ్యలో పగిలిపోయి వాహనదారులకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించిన ఘటన తెలిసిందే అట్టి నిర్మాణం పనులు నిర్వహించడంలో పురపాలక సంఘం అధికారులు ట్రాక్టర్ తో పనులు చేపట్టారు. కల్వర్ట్ క్లియర్ చేసి కూడా 15 రోజులైనా పూర్తి నిర్మాణం పనులు చేయక దారి వెనుక వెళ్లే వాహనదారులు మరియు పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా స్పందించి సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు కల్వర్టు పనులను పూర్తిచేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్ఐ ప్రవీణ్ కుమార్

మునగాల - ప్రతినిధి, ఆగస్టు 8, (తెలంగాణ పత్రిక)



తెలంగాణ వ్యాప్తంగా రానున్న మూడు రోజులు విస్తారంగా వర్షాలు కురువనున్న నేపథ్యంలో మండల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షం కారణంగా ప్రయాణ సమయంలో వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున పరిమిత వేగంతో నడపాలని సూచించారు. చెట్ల కింద, పాడైన భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంట్ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్స్ ముట్టుకోవద్దన్నారు. ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాల్వలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్లవద్దన్నారు. నదులు, వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దని తెలిపారు. పిల్లలను, వృద్ధులను ఒంటరిగా బయటకు పంపవద్దన్నారు. పోలీస్ శాఖ 24 గంటల పాటు అప్రమత్తంగా ఉంటుందని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కి కాల్ చేయాలని ఎస్సై మండల ప్రజలకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కల్వర్టుల పరిసర ప్రాంతంలో ఉండవద్దని కోరారు. యువకులు చెరువులు వాగుల్లో చేపలు పట్టేందుకు వెళ్ళావద్దన్నారు. గొర్ల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని చెట్ల ఉండకూడదని పేర్కొన్నారు.

# హైదరాబాదులో సిటీ విచారణకు హాజరైన బండి సంజయ్ కి మద్దతుగా వేములవాడ బీజేపీ పట్టణ శాఖ

వేములవాడ, ఆగస్ట్, 08, తెలంగాణ పత్రిక.



గత టీఆర్ఎస్ మోసపూరిత ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ ఆధారాలతోసిట్ ముందు హాజరైన ఫోన్ టాపింగ్ బాగోతం.తెలంగాణ సమాజం సిగ్గుపడేలా అనేక మంది నాయకులు, సామాన్యుల ఫోన్ కాల్స్‌ను టాపింగ్ చేయించిన కేసీఆర్, కేటీఆర్‌ల బాగోతాన్ని ఆధారాలతో సహా సిట్ విచారణ కమిటీకి అందించేందుకు వేములవాడ నుండి బిజెపి నేతలు హైదరాబాద్ తరలి వెళ్ళామని వేములవాడ బిజెపి పట్టణ టౌన్ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ తెలిపారు.కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు సంఘీభావం ప్రకటించేందుకు రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో భాగ్యనగరంలో చేరారు.ఫోన్ టాపింగ్ వ్యవహారంపై సత్యాన్ని వెలికితీయాలనే సంకల్పంతో బీజేపీ శక్తి ప్రదర్శనగా ఈ తరలివచ్చిన నేతలు బహిరంగంగా ధ్వజమెత్తారు.కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి కార్యదర్శి రేగుల మల్లికార్జున్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మహంకాళి శీను, పట్టణ కార్యదర్శి చిక్కుడు మల్లేశం, బుర్ర విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యార్థి పరిషత్ టీజీవిపి భిక్కనూరు శాఖ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి





కామారెడ్డి, ఆగస్టు 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ విద్యార్థి పరిషత్ కామారెడ్డి జిల్లా బిక్కనూరు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రాఖీ పౌర్ణమి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఒకరికొకరు రాతిరి కట్టుక స్నేహభావాన్ని చాటుకున్నా రూ ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భరద్వాజ్ మాట్లాడుతూ బిక్నూర్ మండల కేంద్రంలో రాఖీ పౌర్ణమి వేడుకలు టీజీవీబీ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు అలాగే రాఖీ పౌర్ణమి అంటే నామమాత్రంగా రాఖీ కట్టేసుకొని వదిలేసుకోవడమే కాకుండా అన్నాచెల్లెళ్ల బంధాన్ని సమాజానికి తెలియజేస్తుందని అన్నారు అలాగే రాఖీ కట్టే ముందు ప్రతి ఒక్కరూ నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష అని మాట ఇస్తూ ఈ రాఖీ పండుగ వేడుకలను జరుపుకుంటారని తెలియజేశారు బిక్నూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి చెల్లెలు అక్కలు, తమ్ముళ్లు అన్నలు, కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఈ రాఖీ పౌర్ణమి వేడుకలను ఆనందాలతో జరుపుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు విజయ్ అభిషేక్ కృష్ణ ఫాజిల్ అఖిల్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ వేడుకలు

-స్వచ్ఛందంగా పాల్గొన్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యులు

వెల్గటూర్ ఆగస్టు 08 (తెలంగాణ పత్రిక)



వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు రాఖీ పౌర్ణమి పండుగను పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులుమాట్లాడుతూ రాఖీ పౌర్ణమి అనేది మన భారతీయ సంస్కృతిలో బంధాల బలాన్ని, ప్రేమను, భద్రతను గుర్తుచేసే పర్వదినమని, విద్యార్థులు చిన్నప్పటి నుండే ఈ విలువలను మనసులో పెట్టుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యులు ధర్మాజీ గంగారం, గట్ల రాజేందర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష మనం ఇద్దరం దేశానికి రక్ష అనే నినాదంతో మండల కేంద్రంలో ప్రతి గడపగడపకు స్వయంగా వెళ్లి రక్షాబంధన్ వేడుకలు నిర్వహించమని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని, విద్యార్థులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకున్నారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన రాఖీలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, రాజేష్, శ్రావణి, శిరీష, వనిత, మానస, కార్తిక, స్వప్న, సువర్ణ,శిరీష, నవ్య, అనూష, సాహితీ,అంజలి, మంజు భార్గవి,సమత, రజిత, మమత, కళ్యాణి, సంధ్య, రజిత, వనజ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా పాలసీ యువత భవిష్యత్తుకు బలమైన పునాది







-ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

-పరిశ్రమలలో నూతన ఉద్యోగాల కల్పన , కార్మికుల జీవితాల్లో వెలుగులు

-మంత్రి డా వివేక్ వెంకటస్వామి

తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు ఆగస్టు 08

సంగారెడ్డి జిల్లా రాష్ట్రంలో భారీగా పెట్టుబడులే లక్ష్యంగా నూతన పారిశ్రామిక విధానాన్ని అమలుయంగ్ ఇండియా పాలసీ యువత భవిష్యత్తుకు బలమైన పునాదిపెట్టుబడులకు ఆధునిక ప్రపంచం హైదరాబాద్...ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుపరిశ్రమలలో నూతన ఉద్యోగాల కల్పన , కార్మికుల జీవితాల్లో వెలుగులు ... మంత్రి డా. వివేక్ వెంకటస్వామి శుక్రవారం సంగారెడ్డి జిల్లా రుద్రారంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి , పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని, 562 కోట్లతో తోషిబా విద్యుత్ పరికరాల రెండు యూనిట్లను ప్రారంభించి, మరో యూనిట్‌కు భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, శ్రీధర్ బాబు ముఖ్య అతిథులుగా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు . అనంతరం పరిశ్రమలో ఏర్పాటుచేసిన సభలో వారు మాట్లాడారు . ఈ సందర్భముగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ .రాష్ట్రంలో భారీగా పెట్టుబడులే లక్ష్యంగా నూతన పారిశ్రామిక విధానాన్ని అమలు చేస్తున్నామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు తోషిబా విద్యుత్ పరికరాల తయారీ పరిశ్రమలో ప్రారంభించిన ఈ యూనిట్ల ద్వారా 400 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిసస్తాయని తెలిపారు ఆనతి కాలంలోనే తెలంగాణ తయారీ రంగంలో దేశానికి దిక్సూచిగా మారింది. 2024 - 25 లో ఇండస్ట్రియల్ అవుట్ పుట్ రూ.2.77 లక్షల కోట్లు. ఇందులో 48 శాతం వాటా తయారీ రంగానిదే. 9 నెలల్లోనే రూ.లక్ష కోట్ల విలువైన మార్చండైజ్ ఎక్స్ పోర్ట్స్ రాష్ట్రం నుంచి జరిగాయి. జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతం. ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. తెలంగాణ ను రెన్యువబుల్స్ ఇంజిన్ ఆఫ్ ఇండియా గా మార్చాలనే సంకల్పంతో క్లీన్ %ఆ% గ్రీన్ ఎనర్జీ పాలసీ - 2025 ను తీసుకొచ్చాం. ఇప్పటికే క్లీన్ ఎనర్జీలో రూ.29వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగలిగాం. 2030 నాటికి న్యూ రెన్యువబుల్ కెపాసిటీని 20వేల మెగా వాట్లకు పెంచేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం అని తెలిపారు ఈ ఏడాది 2025 ఏప్రిల్ మాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన సందర్భంగా చేసుకున్న అవగాహన ప్రకారం కొత్త ప్లాంట్ ప్రారంభం అయినదని, రూ. 562 కోట్ల పెట్టుబడులకు సంబంధించి తోషిబా కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ చేసుకుంది. బుల్లెట్ ట్రైన్ స్పీడ్ తో ఈరోజు రూ.177 కోట్లతో ఏర్పాటు చేయబోయే ఈహెచ్ వీ పవర్ ట్రాన్స్ఫార్మర్ల ప్లాంట్ విస్తరణ పనులకు భూమి పూజ నిర్వహించుకున్నాం. రూ.65 కోట్లతో ఏర్పాటు చేసిన స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సీ ఆర్ జీవో కోర్ ప్రాసెసింగ్ సెంటర్, రూ.105 కోట్లతో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సర్జ్ అరెస్టేర్ ను ప్రారంభించుకున్నాం. ఈ పెట్టుబడులతో ఎనర్జీ రంగంలో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అవుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా పాలసీని అమలు చేస్తోంది. యువతకు నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్ ప్రోత్సాహం, ఆధునిక టెక్నాలజీ పరిజ్ఞానం అందించడంలో కీలక పాత్ర పోషిస్తోందనీ తెలిపారు. పెట్టుబడులకు ఆధునిక ప్రపంచం హైదరాబాద్ అని అన్నారు. టెక్నాలజీ అంటే తెలంగాణ ,హైదరాబాద్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహిస్తుంది అని ,ఇది ఒక చరిత్మకమైన ఘట్టం అని తెలిపారు.ఇండియా - జపాన్ ల మధ్య ప్రేమ పూర్వక అనుబంధం ఉందనీ గుర్తు చేశారు. తెలంగాణ లో నూతన పారిశ్రామిక విధానం అమలు చేస్తున్నామని ,అలాగే ఉద్యోగ కల్పనలోనూ తెలంగాణ ముందుందనీ తెలియజేశారు ఐటీ క్యాపిటల్ గా హైరాబాద్ ఎదుగుతుందని.రుద్రారంలో ప్రారంభం ద్వారా భవిష్యత్తు విద్యుత్ పరికరాల అవసరం తీరుతాయన్నారు పాలసీ పర్ఫామెన్స్ లో తెలంగాణ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని.సంగారెడ్డి కి రైసింగ్ కారిడార్ గా రుద్రారం మారుతుందని చెప్పారు.దీర్ఘకాళిక సంబంధాల బలోపేతమే లక్షంగా తెలంగాణతో భారీగా పెట్టుబడులు రాబడుతున్నామన్నారు.గ్రీన్ ఎనర్జీ సెక్టర్ కు ప్రోత్సాహం అందిస్తున్నామని..తెలంగాణలో పెట్టుబడులకు జపాన్ కంపెనీలు ఉత్సాహంగా ఉన్నాయన్నారు. విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగానే విద్యుత్ పరికరాల తయారీ



కంపెనీలు ఉండాలని ఆకాంక్షించారు.తోషిబా ఈ విషయంలో ముందు వరసలో ఉందన్నారు. స్కిల్ ఇండియా యూనివర్సిటీ , డీట్ లాంటి నూతన ఉద్యోగ ,ఉపాధి కేంద్రాలను ప్రారంభించాం అని తొషిభ కంపెనీ జపాన్ బుల్లెట్ ట్రైన్ కంటే ఫాస్ట్ గా వస్తువులు తయారీ చేస్తుందనీ వివరించారు. టెక్నాలజీ లో తోషిబా ఒక ప్రత్యేకమైనదన్నారు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... పరిశ్రమలో నూతన ఉద్యోగాల కల్పన ద్వారా.. కార్మికుల జీవితాల్లో వెలుగులు పంచాలన్నదే తన సంకల్పం అన్నారు. తోసిబాలో ఆధునిక టెక్నాలజీని వాడుతున్నారని. తద్వారా కార్మికులకు శ్రమ తగ్గుతుందని చెప్పారు.ఈ ప్రాంతానికి పారిశ్రామిక అభివృద్ధికి మరిన్ని పెట్టుబడులకు దారితీయనున్నాయని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ఐటీ శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, జపాన్ ఎంబసీ ఎకనామిక్ డెవలప్మెంట్ మంత్రి KYOKO HOKUGO ,తోషిబా కార్పొరేషన్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ HIROSHI KANET, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్ , ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, సంబంధిర శాఖల అధికారులు , ప్రజాప్రతినిధులు ,తోషిబా పరిశ్రమ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు

# మునగాల తహశీల్దార్ గా చంద్రశేఖర్ బాధ్యతలు

మునగాల - ప్రతినిధి, ఆగస్టు 8, (తెలంగాణ పత్రిక )



మునగాల తహశీల్దార్ గా చంద్రశేఖర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం మునగాల తాహసీల్దార్ గా విధులు నిర్వయించిన బి. రామకృష్ణారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యలయం నకు బదిలీపై వెళ్ళారు. కోదాడ ఆర్డీఓ కార్యాలయంలో డిఏఓ గా విధులునిర్వహిస్తున్న జి. చంద్రశేఖర్ కి మునగాల ఇంచార్జ్ తహశీల్దార్ పదవిబాధ్యతలు అప్పగించారు. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎటువంటి సమస్యలు లేకుండా, భూ సమస్యల పరిష్కారంకోసం కృషి చేస్తామన్నారు.

# సరస్వతి హైస్కూల్లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

గంగాధర మండలం (తెలంగాణ పత్రిక ఆగస్టు 8)



గర్శకుర్తి గ్రామంలో సరస్వతి హైస్కూల్లో శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి రాజశేఖర్, ప్రిన్సిపాల్ మాధవి ,ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు పాఠశాలల్లోని బాలికలు బాలురుకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శు భాకాంక్షలు తెలిపారు మనమందరం సోదరులుగా కలిసిమెలిసి నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనమందరం దేశానికి రక్ష అంటూ ప్రతిజ్ఞ చేస్తూ రక్షాబంధన్ వేడుకలను జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మేడిపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డి యస్ పి ఏ.రాములు

మేడిపల్లి,తెలంగాణ పత్రిక ఆగస్టు 8.



మేడిపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా ఆయన పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ భవనం ను మరియు స్టేషన్ రికార్డు లను పరిశీలించి సిబ్బంది కి దిశా నిర్దేశం చేస్తూ నేరాల నియంత్రణలో చురుకుగా పనిచేయాలని, ప్రజలతో సత్సంబంధాలు కలిగి పోలీస్ డిపార్ట్మెంట్ విలువలను పెంపొందించాలని చెబుతూ రాబోవు గణేష్ నవరాత్రులల్లో మరియు లోకల్ బాడీ ఎన్నికల్లో సమర్థవంతమైన విధులు నిర్వహించేందుకు సంసిద్ధం కావాలని ఆయన సూచించారు. క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ డిపార్ట్మెంట్ కు మరింత మంచి పేరు తేవాలని, బ్లూకోల్ట్ పెట్రో కారు విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి ఐ కోరుట్ల బి. సురేష్ బాబు, మేడిపల్లి ఎస్సై యం. శ్రీధర్ రెడ్డి, కోరుట్ల ఎస్సై యం. చిరంజీవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రాఖీ అంటేే రక్ష..భరోసా

తెలంగాణ పత్రిక ఆగస్టు 8.



అనుబంధాల లోగిళ్ళల్లో ఆత్మీయత ను ఒలకబోస్తూ సోదరత్వనికి ప్రతీక జీవన మాజీలిలో సురక్ష ఒక రక్ష అమ్మ లో సగం నన్నాలో సగం అన్న గా అనురాగాన్ని పంచి మేనమామ గా పుట్టువెంట్రకలు,ఓల్లెలు అక్కచెల్లెళ్ల గమనం లో నిరంతరం సాగుతుంది చేతికి కట్టె రక్ష నాడి స్పందన ప్రతి క్షేణం అనూరాగలు పలికే తియ్యని బంధం రక్ష బంధనం సౌభ్రాతృత్వం పెంచును దేశం మిన్న అని చాటును

ఉమాశేషారావు లెక్చరర్ కామారెడ్డి

### జన్నారం మండలంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో రక్షాబంధన్ వేడుకలు

మంచిర్యాల జిల్లా ఆర్సి, తుడుం జితేందర్ "తెలంగాణ పత్రిక" ఆగస్టు 8



జన్నారం మండలంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నదమ్ముల బంధాన్ని ప్రతిబింబించే విధంగా విద్యార్థులు రాఖీలు కట్టి శు భాకాంక్షలు పంచుకున్నారు. ఈ వేడుకలు పాఠశాల ప్రాంగణంలో ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సతీష్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల గౌరవం, మానవీయ విలువలు పెంపొందించేందుకు ఇటువంటి ఈ కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. రాఖీ పౌర్ణిమ విశిష్టతను వివరిస్తూ పిల్లలకు అర్థమయ్యే రీతిలో ఒక కథ రూపంలో వివరించి తెలియజేశారు. ద్రౌపది శ్రీకృష్ణుల అన్నా చెల్లెల అనుబంధం గురించి అత్యంత గొప్పగా ఇతిహాసాన్ని పిల్లలకు తెలియజేశాడు. శ్రీకృష్ణుడు శిశుపాలుడుని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన తర్వాత శ్రీకృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుంది అది గమనించిన ద్రౌపది తన పట్టు చీరను చింపి శ్రీ కృష్ణుల వారికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తారు అని అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు అని పిల్లలందరికీ వివరించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ పుట్టినరోజు వేడుకలు



మందమర్రి టౌన్ ఆగస్టు0 8 (తెలంగాణ పత్రిక)

మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, పట్టణ సోషల్ మీడియా ఇంచార్జ్ సీపెల్లి సాగర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు యూత్ విద్యార్థి నాయకులు.

### ప్రైవేట్ ఆస్పత్రులలో తనిఖీలకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి వైద్యాధికారి డాక్టర్ నాగ నిర్మల

సంగారెడ్డి 08 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. టీ .మాణిక్యం..



సంగారెడ్డి జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో తనిఖీలకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగ నిర్మల తెలిపారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టివ్-2010 ప్రకారం ఆసుపత్రులు నడుచుకోవాలని, ప్రతి ఆసుపత్రిలో డాక్టర్ల పేర్లు, శిక్షణ ఖర్చు వివరాలు డిస్కె బోర్డులో రాసి ఉంచాలని ఆమె తెలిపారు. ప్రతి ఒక్క ఆసుపత్రిని తనిఖీ చేసి వాటి యొక్క సమస్యలు వాటి కున్నటువంటి పార్కింగ్ స్థలాలు ఉన్నాయా లేవా అని పరిగణించాలని ఆమె తెలిపారు. కొన్ని ఆస్పత్రిలను రోడ్డుకు కట్టుకొని రోడ్డు పక్కల పార్కింగ్ ప్లేస్ లేకుండా పెడుతున్నారు కాబట్టి అలాంటి చర్యలు తీసుకోవాలని వాటికీ పార్కింగ్ ప్లేస్ చూసుకొని ఆస్పత్రులు ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు. కొందరు సర్టిఫికెట్లు లేకుండా కూడా డాక్టర్లను పెట్టుకుని నడుపుదుకుంటున్నారని అలాంటప్పుడు తగిన చర్య తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు, తప్పకుండా బోర్డుపై రాసినటువంటి నిబంధనల ప్రకారం పాటించాలని ఏ ఒక్క విషయంలో కానీ డాక్టర్లతో తేడా వస్తే వైద్య సిబ్బందికి తీవ్ర అన్యాయం జరిగినట్లు అయితుందని ఆమె తెలిపారు. ఇట్లాంటప్పుడు అందరూ నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు.

# వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న క్షత్రియ సమాజ్ మహిళలు

సంగారెడ్డి ఆగస్టు 08 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం..






సంగారెడ్డి పట్టణ పాత బస్టాండ్ సమీపంలోని సోమవంశ సహస్ర అర్జున క్షత్రియ సంఘ భవనంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రత కార్యక్రమం జరిగినది. అర్చకుల వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు మహిళలు సామూహికంగా పాల్గొని ,భక్తిశ్రద్ధలతో గతంలో నిమగ్నమయ్యారు సంగారెడ్డి జిల్లాలోని నియోజకవర్గంలో వరలక్ష్మి పూజలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ అథర్మిక కార్యక్రమాల్లో మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో ఈ వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి ఇవి ప్రజల ఆధ్యాత్మిక జీవనశైలికి అద్దం పట్టాయని కోరుకుంటున్నారు. ఆషాఢ మాసం పోయిన తర్వాత వచ్చేది శ్రావణమాసం కనుక శ్రావణమాసంలో రైతులు గాని ఆధ్యాత్మికత పెరుగుతుందని గురూజీ తెలపడం జరిగినది. ఆషాడంలో పంటలు వేసుకొని శ్రావణంలో పంటలు పెరుగుదల ఉంటుంది కాబట్టి రైతులందరూ మహిళలు ముందుగా శ్రావణమాసంలో వరలక్ష్మం పూజలు జరుపుకుంటారని వారు తెలిపారు. ప్రతి సంవత్సరంలో శ్రావణమాసంలో అమ్మవారికి పూజలు చేసినట్లయితే సుఖసంతోషాలతో ఆరోగ్యాలతో ఉంటారని శ్రావణమాసం భక్తి శ్రద్ధతో పూజలు చేస్తే వరలక్ష్మి పూజలు చేసినట్లయితే వారికి ఆయురారోగ్యాలు, మరియు కుటుంబాలకు మంచి జరుగుతుందని వారి యొక్క నమ్మకంతో శ్రావణమాస వేడుకలు జరుపుకుంటారని తెలిపారు.

# ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

-జిల్లా బిజెపి అధ్యక్షులు నీలం చిన్నరాజు

కామారెడ్డి ,ఆగస్టు 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అని కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజు డిమాండ్ చేశారు ఈ మేరకు శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డి బీసీలకు 42 రిజర్వేషన్ లను కల్పించాలని, కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ డ్రామాలు చేస్తుందని అయినప్పటికీ ముస్లిం లను బిసి లలో కలపకుండా రిజర్వేషన్ ప్రక్రియ ప్రారంభిస్తే బీజేపీ మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న విషయం కేంద్ర మంత్రులు వివరించినప్పటికీ కాంగ్రెస్ రిజర్వేషన్ లను బీజేపీ ఆపుతుంది అని డిల్లీ లో దొంగ దీక్షలు చేపట్టిందని అన్నారు. ఇకనైన బిసి ల పట్ల చిత్త శుద్ధి ఉంటే విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్ల బిసి లకు అన్యాయం కాకుండా ముస్లింలను బిసి కోటా నుండి తప్పించాలని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ బిసి లకు రిజర్వేషన్ కల్పించక పోతే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తుందని అన్నారు.

# ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్లో రక్షాబంధన్ వేడుకలు







-అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు,08)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లోని ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్లో శుక్రవారం రోజు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నదమ్ముల బంధాన్ని ప్రతిబింబించే విధంగా విద్యార్థులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ బిల్లా ఆనందం మాట్లాడుతూ విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల గౌరవం, మానవీయ విలువలు పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రమౌళి, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విజయ, గమనశ్రీ, రూప, మమత,లక్షిత,అర్చన, జమున, శ్యామల, మమత, దివ్య, సునీత, రాంప్రసాద్, కృష్ణహరి,సంధ్య, వనజ, విద్యార్థిని,విద్యార్థులు, పాల్గొన్నారు

# ఇంటింటి పై జాతీయ జెండా ఎగరేయాలి

-బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజు

కామారెడ్డి ,ఆగస్టు 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కార్యక్రమాలలో భాగంగా నిర్వహించే విభజన గాయల స్మృతి దినం, హర్ ఘర్ తిరంగా, తిరంగా యాత్రలపై అంశంపై బీజేపీ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జాతీయ జండా ఎగరవేయాలని, ఇందుకోసం ప్రజలను జాగృత పరచాల్సిన బాధ్యత ప్రతి బీజేపీ కార్యకర్తలపై ఉందని అన్నారు. ఎంతో మంది త్యాగాల ఫలితైన భారత స్వాతంత్ర ఉద్యమం గురించి నేటి తరానికి అర్థం అయ్యేలా వివరించాలని అన్నారు. ఈ నెల 13,14 తేదీన ప్రతి మండలం, గ్రామంలో తిరంగా యాత్ర లు చేయాలని పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి జాతీయ జండా ను అందజేయాలని అన్నారు. ఆగస్ట్ 14 న భారత్, పాకిస్థాన్ దేశాలు రెండుగా విభజించబడిన నాటి గాయాలు వివరించాలని అన్నారు. మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలను శుభ్రపరిచి ప్రాంగణం అంతా శుభ్రం చేయాలని అన్నారు.

# కొత్త లబ్ధిదారులకు రేషన్ కార్డు పత్రాలను అందజేసిన కలెక్టర్

కామారెడ్డి , ఆగస్టు 8,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కొత్త రేషన్ కార్డు మంజూరు పత్రాలు మరియు కుటుంబ సభ్యుల చేర్పు పత్రాలను లబ్ధిదారులకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం అందజేశారు శు క్రవారం జిల్లా కలెక్టర్ రామారెడ్డి మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని 92 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రామారెడ్డి మండలంలో 704 నూతన రేషన్ కార్డులు మరియు 1457 పాత రేషన్ కార్డులో సభ్యుల చేర్పులు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం పల్వంచ మండల కేంద్రంలోని రైతు వేదికలో పాల్వంచ మండలంలోని 91 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు మంజూరు పత్రాలను మరియు పాత రేషన్ కార్డులలో 54 మంది నూతన సభ్యుల చేర్పు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్వంచ మండలంలో 202 నూతన రేషన్ కార్డులు మరియు పాత రేషన్ కార్డులలో 229 మందిని నూతన సభ్యులుగా చేర్చడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పొందడం మాత్రమే కాకుండా నిరుపేద ప్రజలకు ప్రభుత్వం కల్పించే వివిధ పథకాలను మరియు సౌకర్యాలను పొందవచ్చని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, రామారెడ్డి తాసిల్దార్ ఉమలత, ఏఎస్ఓ స్వామి, పల్వంచ తాసిల్దార్ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు

మందమర్రి టౌన్ ఆగస్టు0 8 (తెలంగాణ పత్రిక)



మందమర్రి పట్టణంలోని ఊరు రామకృష్ణాపూర్, లో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి, దేవస్థానంలో గల అమ్మవారికి వరలక్ష్మీ వ్రతం శ్రావణం మాసంసందర్భంగా,అమ్మవారికి, పంచామృతాలతో అమ్మవారికి మహిలముర్తులు కన్నుల పండగగ అభిషేకము మహిలమూర్తులు, అమ్మ మమ్ములను,మా పసుపు, కుంకుమలను, మాకుటుంబాలను చల్లగాచూడు తల్లి అనిఒక్కరికీ ఒక్కరూ సంప్రదాయంగా కుంకుమలు, పెట్టుకుంటున్న, జై మాత ఓం శ్రీ మత్రేయ నః, అభిషేకములో పాల్గొన భక్తులు, సులోచనా, శారదా,మమత,మాధవి, లక్ష్మి,విద్య,సమక్క, మరియు ఇంకా భక్తులు అమ్మ అనుగ్రహం ఉంటే అన్నీ ఉన్నట్టే, ఈరోజు అమ్మవారికి చీరను బొంతు రమేష్,శారదా,ల గారాలపట్టి,స్నేహిత, ఎవ్వటం జరిగినది, మరియు గాజుల అలంకరణ కూడా వారికి వారి కుటుంబానికి అమ్మవారి కటాక్షం ఉండాలని కోరుకుంటున్న భక్తజనం,

## అర్పపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) ఆగస్టు 8



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే పల్లెలలో స్వంత ఇంటి కల నెరవేరుతుంది. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క ఇళ్లు నిర్మించలేదు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోకి రాగానే నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేబడుతుంది అని అన్నారు.ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు రుణ సదుపాయం ప్రభుత్వం అందిస్తుంది.లబ్దిదారులు అందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలని తొందరగా ఇంటి నిర్మాణం మొదలు పెట్టలాని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు.

# రాఖీ పండుగ విశిష్టత,సోదర సోదరి ప్రేమకు తార్కాణం

**-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**

కామారెడ్డి ,ఆగస్టు 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సోదరిసోదర బంధానికి ప్రతీక రక్షాబంధన్ కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య నేడు రక్షాబంధన్, కుడి చేతికి రక్ష ఎందుకు కడుతారు రక్ష అంటే రక్షణ .బంధన్ అంటే సంబంధం అందుకే ఈ పండు గకు రక్షాబంధనం పేరు వచ్చిం ది సోదరి తన సోదరుని చేతికి పవిత్రమైన దారంకట్టేటప్పుడు దీర్ఘాయువు శ్రేయస్సు కోసం ప్రార్థిస్తుంది.సోదరుల సురక్షి తమైన సంతోషకరమైన జీవి తాన్ని కొనసాగించాలని ఈ పండుగ ఉద్దేశం సోదరులు జీవితాంతం రక్షణగా ఉంటార ని దీని ప్రమోద్దేశం. అయితే కుడి చేతికే రాఖీ కట్టడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. హిందూ మతంలో ఎడమ చేతికి చెడు అనే అర్థం ఉంది అశు భంగా పరిగణిస్తారు అయితే ఇది మూఢనకం నమ్మకం అని కొందరు అను కుంటారు కానీ దీనికి ఆధ్యా త్మికంగా సైన్స్ పరంగా కూడా కొన్ని కారణాలు ఉన్నాయి. భారతీయులు ఎడమచేతిని శుభ్రపరచే ప్రయోజనాల కోసం వినియోగిస్తారు.



హిందువులు చెప్పుకునే సవ్య, అపసవ్య, విశాల ప్రకారం సవ్య దిశ విశ్వాసానికి అనుగుణంగా ఉంటుంది .అపసవ్య దిశ నెగిటివ్ ఎనర్జీగా భావిస్తారు. తమిళ సాహిత్యంలో కుడి చేతికి రాఖీ ఎందుకు ఎందుకు కట్టాలోఒకకారణంఉంది.పులు లు సాధారణంగా ఎడమవైపు కాకుండా కుడివైపున పడే వేటను మాత్రమే తింటాయి తమిళ సంస్కృతిలో కుడివైపు ఎడమ కంటే ఎక్కువ బరువు ఉంటుంది చాలా సంస్కృతు లలో భాషల్లో కుడిని అదృష్టం గాను,ఏడుమను దురదృష్టం గాను భావిస్తారు ఆయుర్వేద శాస్త్రం ప్రకారం కుడి చేతికి బందదనం కట్టడం ద్వారా వాత పిత్త కాపం నియంత్రణ లో ఉంటాయని చెబుతారు ఆయుర్వేద నిపుణులు సోదర రాఖీ కట్టినప్పుడు ఈ మూడు శరీరంశాలు క్రమబద్ధీ కరించబ డిఆరోగ్యంమెరుగుపడుతుంది నాడీ శాస్త్రం ప్రకారం మానవ శరీరం లో ఇ డా,పింగళ, సుషూమన, ఈ మూడింటిలో పింగళి నాడి కుడివైపున ఉంటుంది ఇది పురుషత్వంతో ప్సంబంధం కలిగి ఉంటుంది మగవారిలో పింగళి నాడు చైతన్యవంతం అయితే పురుషాధిక్యత ఎక్కువగా ఉంటుంది అందుకే సోదరులు కుడి చేతికి రాఖీ కట్టాలి అని చెప్తారు సోదరుడి మణికట్టుపై రాఖీ కట్టేటప్పుడు సోదరీమ ణులు జపించవలసిన మంత్రం యేన బద్ధో బలి రాజా దానవేం ద్రో మహాబలఃతెనత్వామభి బద్నమి రక్షే మా చల మాచల!నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనం దేశానికి రక్ష.అలా సోదరి కిమాత్రమేకాదు .స్వేచ్ఛ సమానత్వం,సౌభ్రాతృత్వం అనే భావనకు ప్రతీక రక్ష

# యూరియా కోసం చెప్పుల క్యూలైన్

**-అయినా అందరికీ దొరకని యూరియా**

**-ఉదయం నుంచే రైతుల పడిగాపులు**

**-నిరాశతో ప్రభుత్వాన్ని నిందిస్తూ వెనుదిరిగిన రైతులు**

నంగునూరు,ఆగస్టు 08(తెలంగాణ పత్రిక):

నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పంటలకు యూరియా కావాల్సిన సమయంలో అందుబాటులో లేకపోవడంతో రైతులు ఆందోళన గురవుతున్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా నంగునూరు



మండలంలోని పాలమాకుల పీఏసీఎస్ కార్యాలయం ముందు రైతులు ఉదయం నుండే క్యూ లైన్లో నిల్చున్నారు. కాగా ఒక్కో రైతుకు ఒకటి లేదా రెండు యూరియా సంచులు ఇవ్వడంతో చేసేది లేక తీసుకెళ్తున్నారు. నాలుగైదు గంటల పాటు రైతులు క్యూలైన్ లో నిలబడే ఓపిక లేక తమ చెప్పులను క్యూ లైన్ లో పెడుతున్నారు. కొంతమంది రైతులకు మాత్రమే యూరియా లభించింది. యూరియా అందని రైతులు నిరాశతో వెనుదిరిగారు. ఆవేదనతో ఆవేశానికి లోనైన కొందరు రైతులు ప్రభుత్వాన్ని నిందిస్తూ కొందరు, తీవ్ర పదజాలంతో దూషిస్తూ మరి కొందరు రైతులు తిరిగి వెళ్ళి పోయారు. ఇలా ప్రతిరోజు ఏదో ఒకచోట యూరియా కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# వ్యవసాయ విద్యార్థుల పొలం బాట

**-ముండ్రాయిలో సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన విద్యార్థులు**

**-సేంద్రియ వ్యవసాయ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించిన వంగ రాజేశ్వర్ రెడ్డి**

నంగునూరు, ఆగస్టు 08(తెలంగాణ పత్రిక):

శిక్షణలో భాగంగా వ్యవసాయ విద్యార్థులు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ముండ్రాయి గ్రామంలోని యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డికి చెందిన సేంద్రియ(ఆర్గానిక్) వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల ఆయన సిరిసిల్లలోని బాబు జగ్జీవన్ రావు వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో వ్యవసాయ విద్యార్థులకు పొలం బాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా బీ ఎస్సీ(అగ్రికల్చర్) విద్యార్థులు శుక్రవారం నంగునూరు మండలం ముండ్రాయి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వంగ రాజేశ్వర్ రెడ్డికి చెందిన సేంద్రియ (ఆర్గానిక్) వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక జీవనంలో వ్యవసాయం ఎక్కువగా రసాయనిక మందులపై ఆధారపడి సాగుతోందన్నారు. ఇది మనుషుల



ఆరోగ్యానికి హానికరంగా తయారైందని చెప్పారు. నాలుగు సంవత్సరాలుగా తాను ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పూర్తిగా సేంద్రియ(ఆర్గానిక్) పద్ధతిలో వ్యవసాయం చేస్తున్నట్లు తెలిపారు. అధికంగా పురుగు మందుల వాడటం వల్ల క్యాన్సర్ వంటి తీవ్రమైన రోగాలు పెరుగుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సేంద్రియ (ఆర్గానిక్) వ్యవసాయం అవసరమని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం వల్ల ధాన్యం, కూరగాయలు, పండ్లలో క్రిమిసంహారక అవశేషాలు తగ్గుతాయని తద్వారా ఆరోగ్యానికి మేలు జరుగుతుందన్నారు. దీనివల్ల రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని తెలిపారు. వ్యవసాయంలో నష్టం పూర్తిగా తగ్గి పోతుందని చెప్పారు. జాతీయ, ప్రపంచ స్థాయిలో సేంద్రియ ఆహార ఉత్పత్తుల పట్ల ఆదరణ పెరుగుతుండడంతో సేంద్రియ వ్యవసాయానికి డిమాండ్ పెరుగుతోందన్నా రు. సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారం సంరక్షణ జరుగుతుందని చెప్పారు. నేలలోని ఉపయోగకర సూక్ష్మ జీవులు వేగంగా విస్తరిస్తాయన్నారు. రసాయన క్రిమి సంహారకాల వినియోగం ద్వారా పర్యావరణంతో పాటు రైతు ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటున్నదన్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి సమస్యలను అధిగమించేందుకు ఆర్గానిక్ వ్యవసాయం ఉపయోగపడుతుందని తెలిపారు. రైతు అనుభవాలు తెలుసుకోవడానికి వచ్చిన విద్యార్థులకు తమ పొలాన్ని శిక్షణ కేంద్రంగా ఉపయోగించుకోవాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులను కోరారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సేంద్రియ(ఆర్గానిక్) వ్యవసాయంపై ప్రజల్లో అవగాహన పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధకులు పల్లవి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తోర్నాలలోని జిల్లా వ్యవసాయ విస్తరణ కేంద్రం అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయమే తమ పోరాటమే మార్గం

**-ప్రజల ఆకలి తీర్చడం కోసం**

**-భూమి పై హక్కుల పొందడమే లక్ష్యం.**

**- జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు**

**-డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్**

కామారెడ్డి ,ఆగస్టు 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పెత్తందారి వ్యవస్థను, జగిర్దార్ వ్యవస్థ పై అలుపెరగని పోరాటం దాని రూపుమాపిన ధీశాలి పండుగ సాయన్నముదిరాజ్ అని కామారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్అన్నారు సామాజిక న్యాయమే తన పోరాటమే మార్గం. పండగ సాయన్న ముదిరాజ్ బాట,ప్రజల ఆకలి తీర్చడం కోసం..భూమి పై హక్కులు పొందడమే లక్ష్యంగా జీవితాంతం నాటి బూస్వాముల పై పోరాడిన ప్రజా వీరుడు పండగ సాయన్న ముదిరాజ్ అని కామారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన పండుగ సాయన్న ముదిరాజ్ అని ఆ జిల్లాకు ఆయన పేరు పెట్టాలని కామారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. బడుగు,బలహీన వర్గాల ప్రజలకు పండుగ సాయన్న ముదిరాజ్ ఆదర్శ ప్రాయుడని, ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని ఎల్లారెడ్డి చౌరస్తాలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ కామారెడ్డి సంఘం ఆధ్వర్యంలో పండుగసాయన్నముదిరాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ మాట్లాడుతూ బహుజన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ నిరంకుశ నిజాం పాలనకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న తరుణంలో అనేక గ్రామాల్లో ప్రజలు ఆకలితో అలమటించేవారు. ప్రజల కష్టాలను చూసి చలించి పోయిన సాయన్న ముదిరాజ్ గ్రామాలకు తిండి పెట్టాలని ఆలోచించి ఉర్లకు ఉర్లను ఒక చోట చేర్చి వారికి కావాల్సిన ఆహార ధాన్యాలను తీసుకొని వచ్చి వారికి భోజనం పెట్టేవాడుఅలాగే సమీపంలోని ఉన్న మైసమ్మ అడవి ప్రాంతంలో సాయన్న ముదిరాజ్ పండుగ చేసి చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు అన్నం పెట్టి ఆకలి తీర్చేవాడు. అప్పట్లో ఆకలి తీరాలంటే సాయన్నముదిరాజ్ ఎక్కడో.. ఒకచోట దాడి చేసి, వంటలు వండించి పండుగలు, కందూర్లు.. చేసి ప్రజలకు ఆకలి తీర్చే వాడు . ప్రజలకు ఇష్టమైన దసరా, పీర్ల పండుగ ఒకే రోజు కలిసి వచ్చిన ఏడాది,జన్మించడంతో అతనిని ప్రజలు పండుగల సాయన్నముదిరాజ్



గా ప్రజలు పిలువకోవడం మొదలు పెట్టారు. అప్పటి వరకు తెనుగొల్ల.సాయన్న ముదిరాజ్ గా ఉండేవాడని అన్నారు. ప్రభుత్వం....పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని అధికారికంగా ఘనంగా,నిర్వహించాలని కామారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఇలాంటి గొప్ప ప్రజా వీరుని పేరు ను, మహబూబ్నగర్ జిల్లాకు పేరు మార్చి పండుగ సాయన్నముదిరాజ్ జిల్లాగామార్చాలని విఠల్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ముదిరాజ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు%డ% కామారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ మరియు నారాయణ ముదిరాజ్ గోవర్ధన్ ముదిరాజ్ బాలయ్య ముదిరాజ్ చంద్రం ముదిరాజ్ కనకయ్య ముదిరాజ్ వివిధ గ్రామాల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధన మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలి



రాయికల్ ఆగస్టు 08 (తెలంగాణ ప్రతిక):

ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు.శుక్రవారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని 10,12వ వార్డులో,మండలంలోని కొత్తపేట్,వీరాపూర్ గ్రామంలో ఎంపీడీవో చిరంజీవి ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి,ఆన్లైన్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్దిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్స్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు స్థానిక మున్సిపల్ వార్డు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అవగాహన కల్పించి ఇంటి నిర్మాణం చేపట్టేలా సూచనలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటి,మున్సిపల్ వార్డు అధికారులు రజాక్,గంగారెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాపురపు నరసయ్య,మచ్చ శేఖర్,బాపురపు రాజేష్,కొత్తపెల్లి గోపాల్,కడకుంట్ల నరేష్,బత్తిని నాగరాజు, కాటిపల్లి రాజశేఖర్, చింతల పెల్లి గంగారెడ్డి,సోమ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి స్వర్ణ,నాయకులు శివ, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గ్రీన్ వుడ్ లో ముందస్తు రాఖీ పండుగ

రాయికల్ ఆగస్టు 08 (తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో అన్నదమ్ముల, అక్కచెల్లెళ్ల బంధాన్ని ప్రతిబింబించే విధంగా రాఖీ పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంప్రదాయాల పట్ల గౌరవం మానవీయ విలువలు పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి అకాడమీ డైరెక్టర్ యజ్ఞశ్రీ,,అనిత, హెడ్మాస్టర్ రాజేష్ ఉపాధ్యాయులు బీచర్లు మరియు పిల్లలు పాల్గొన్నారు.



## సింగూర్ లో చాపల వేపుడు కాలకాలం

తెలంగాణ పత్రిక అందోల్ ఆగస్టు 08

పుల్కల్ మండలం లోని సింగూరు ప్రాజెక్ట్ వద్ద నాణ్యత లేని చేపల వేపుడు కలకలం సృష్టించింది సింగూరు ప్రాజెక్ట్ వద్ద మాసాలా ఫిష్ ఫేమస్. అయితే, అక్కడి ఓ దుకాణంలో పాడైపోయిన చేపలతో వేపుడు చేస్తుండటాన్ని గుర్తించిన యువకులు యజమానితో వాగ్వాదానికి దిగారు. సమస్య పరిష్కరించలేని యజమానిపై ఆగ్రహంతో వారు అధికారులను సంప్రదించి అన్ని దుకాణాల్లో ఆహార తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు. ఎప్పటికైనా ఆఫీసర్లు దృష్టి సారించి ఇలాంటి వ్యాపారస్థుల పై చర్య తీసుకోవాలని. సింగూర్ ప్రాజెక్ట్ ను చూసేందుకు వచ్చిన పర్యాటకులు వాపోతున్నారు.



## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకట్ రెడ్డి మృతి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర పరామర్శ**

మోతె , ఆగస్టు 8 తెలంగాణ పత్రిక

శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ వెంకట్ రెడ్డి అకాల మరణం చెందారు వారి భౌతిక కాయాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడైన వెంకట్ రెడ్డి పార్థివ దేహానికి పూల మాలలు వేసి కుటుంబాన్ని ఓదార్చి సంతాపం తెలియజేసి సానుభూతిని ప్రకటించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సామ రామ్ రెడ్డి , గద్దం రామ్ రెడ్డి , బొడ్డు నర్సయ్య , బొక్క ఉపేందర్ రెడ్డి , మండల యూత్ అధ్యక్షుడు వెలుగు వీరన్న , పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు వరం సీఎం ఆర్ఎఫ్

ఇల్లంతకుంట ఆగస్టు 8 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన 125 మందికి 33,52,000 రూపాయల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో సీఎం రిలీఫ్ ఫండ్



కింద ఆర్థిక సహాయం పొందడం గగనంగా మారిందని, దీంతో ప్రజలు సాయం కోసం ఎదురుచూస్తూ వినినివేసారి పోయారన్నారు. ఇలాంటి పరిస్థితులు ఎదురు కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఆన్లైన్ విధానం ప్రవేశపెట్టిందని ఆయన చెప్పారు. దీంతో క్యాంపు కార్యాలయంలో సమర్పించిన అర్జీలను నత్వరమే ఆన్లైన్ చేయడం ద్వారా త్వరితగతిన ఆర్థిక సహాయం పొందే అవకాశం కలిగిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సీఎం రిలీఫ్ ఫండ్ పైల్లను క్షుణ్ణంగా పరిశీలించి ఆర్థిక సాయం మంజూరు చేస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో 18 విడతలుగా సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే కవ్వంపల్లి వివరించారు. టీఆర్ఎస్ పాలనలో ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోని ఆ పార్టీ నాయకులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండదండలు అందించాలని అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ మద్దతు తెలపాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, వసుల వెంకటి, చిట్టి ఆనంద రెడ్డి తోపాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, కార్యకర్తలు లబ్దిదారులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజన్

GENERAL NEWS

## రాములు కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి



పాలకుర్తి,దేవరుప్పుల(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన రేషన్ డీలర్ వర్ధమాను రాములు ఇటీవల మృతిచెందగా, ఆయన కుటుంబాన్ని శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మండల బీఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు తీగల దయాకర్ గౌడ్, చింత రవి, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు లొడంగి వెంకటేశ్వర్లు, మండల-గ్రామ బీఆర్ఎస్ నాయకులు కారుపోతుల బిక్షపతి, కుతాటి నర్సింహులు, బొందుగుల యాకయ్య, తోటకూరి కిష్టయ్య, చింత యాదగిరి, ఉప్పల్ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

ఇల్లంతకుంట ఆగస్టు 8, తెలంగాణ పత్రిక



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఇల్లంతకుంట శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వక్తగా అరెస్సెస్ ఖండ కార్యవాహ శ్రీ తాటిపెల్లి మహేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రక్షాబంధన్ వేడుకలు నిర్వహిస్తాం అని విద్యార్థుల్లో సోదర భావం, సామాజిక సమరసత ,జాతీయత, స్వదేశీ భావన ,ఆధ్యాత్మిక చింతన మరియు క్రమశిక్షణ పెంపోదించడం మరియు దేశభక్తిని నింపడం, ప్రతి విద్యార్థి సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి అని సమాజంలో జరుగుతున్న అసంఘీక శక్తులను ఎదురుకోవాలి అని, ధర్మ మార్గాన్ని ఎంచుకోవాలి మరియు మంచిని చేరదియాలి అని చెడుకు దూరంగా ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్, ఉపాధ్యాయులు నరేష్ రెడ్డి, బాలకృష్ణ, బిజు, ఘని, మహేందర్, రేణుక లతో ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి రాఖీ కట్టిన బ్రహ్మకుమారి జయ



కామారెడ్డి టౌన్, ఆగస్ట్ 08 (తెలంగాణ పత్రిక)

కామారెడ్డి పట్టణంలోని గడ్డం చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో రక్షాబంధన్ పండుగ సందర్భంగా బ్రహ్మకుమారి జయ, మరియు బ్రహ్మ కుమారులు,టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కి రాఖీ కట్టారు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,రాఖీ పండగ అన్నా చెల్లెళ్ల, అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతికగా రాఖీ పండుగ నిలుస్తుంది అని తెలిపారు. ఆడపడుచులు తమ సోదరులకు రాఖీ కట్టి మేము మీకు రక్ష మాకు మీరు రక్షా అనే నినాదాన్ని చాటుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో,కామారెడ్డి పట్టణ మాజీ కౌన్సిలర్లు, పంపరి లతా శ్రీనివాస్, పిడుగు మమతా సాయిబాబా, జూలూరి సుధాకర్, రంగా రమేష్, అనిల్, బ్రహ్మకుమారీలు, గంగా, కవిత, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

## రికార్డులు తనిఖీ చేసిన పంచాయతీ అధికారి

-శ్రీపతి బాపురావు



జైపూర్ ఆగస్టు 7 తెలంగాణ పత్రిక :



జైపూర్ మండల లో పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు, కిష్టాపూర్, పౌనూర్, శివ్వారం గ్రామపంచాయతీలని ఆప్ ఇన్స్పెక్షన్ లో భాగంగా సందర్శించి రికార్డులను, పారిశుధ్య పనులను నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్, క్రీడా ప్రాంగణంలో మరియు స్మశానవటికలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు మాట్లాడుతూ నర్సరీ లో షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయాలనీ మరియు హోమిస్టడ్ ప్లాంటేషనరికార్డు మైంటైన్ చేయాలనీ ఇంకా సెగ్రిగేషన్ షెడ్ లో కంపోస్ట్ ప్రిపేర్ చేయాలనీ గ్రామంలో నీటి నిల్వ లేకుండా చూడాలని, క్రమం తప్పకుండాఓ ఎచ్ ఎస్ ఆర్ ట్యాంక్ లు శుభ్రపరచాలని రెగ్యులర్గా క్లోరినేషన్ చేయాలని, గ్రామపంచాయతీ కార్యాలయం చుట్టూ శుభ్రపరచాలని, రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రశాంత్ ,భాస్కర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి పండగకు ముస్తాబైన దోమకొండ మార్కండేయ మందిరం

కామారెడ్డి ,ఆగస్టు 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని శ్రీ పద్మశాలి మార్కండేయ మందిరంలో ప్రతి ఏటా వైభవంగా జరిగే నూలు పున్నమి మహోత్సవ కార్యక్రమాలు ఈసారి సైతం ఘనంగా జరుపుటకు ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పూర్తి చేశారు శనివారం జరిగే నూలు పున్నమి మహోత్సవం బద్రావతి భవనారుశీల కళ్యాణం మహోత్సవం కార్యక్రమాల కోసం ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు పువ్వులతో అలంకరించారు శనివారం ఉదయం ఏడు గంటలకు భక్తులందరూ కుంభాభిషేకం కోసం భజనలతో కుడి చెరువుకు వెళ్లి భక్తి పాటలతో బిందెలతో నీటిని తీసుకొచ్చి శివపార్వతులకు కుంభాభిషేకం నిర్వహిస్తారు అనంతరం 8 గంటలకు గణపతి పూజ అఖండ దీపారాధన 9 గంటలకు ధ్వజారోహణం అనంతరం భవన ఋషి భద్రవతీల కళ్యాణోత్సవం యజ్ఞం నిర్వహించడం జరుగుతుంది. యజ్ఞం అనంతరం భక్తులకు జంజాల పంపిణీ పాండిలవారీగా నిర్వహిస్తారు గాయత్రి మంత్రం ఉపదేశించి జంధ్యాలను మార్చుకుంటారు అనంతరం సాయంత్రం అలంకరించిన రథంపై ఉత్సవ విగ్రహాలను ఉంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా స్వామి వారిని ఊరేగిస్తారు ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షులు మేక నాగరాజ్ బొమ్మరి గంగాధర్ లు భక్తులను కోరారు

# నేడే రక్షా బంధనం - రాఖీ పూర్ణిమా

తెలంగాణ పత్రిక



చారకొండ మండలంలో శనివారం రోజున రాఖీ పౌర్ణమి సందర్భంగా దుకాణాలలో ఎటు చూసినా రాఖి పండగ సందడి రాఖీ దుకాణంలో ఆడపడుచులు తోడబుట్టిన అన్నదమ్ముల కోసం రాఖీ కట్టడానికి అందమైన ఖరీదైన రాఖీల కోసం రాఖీ దుకాణంలో సోదరుల కోసం ఆడపడుచులు సందడి చేస్తున్నారు.రక్షాబంధన్ అంటే పూర్వం దేవతలకు , రాక్షసుల కు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై, తన పరివారమంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సాహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది.రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది.సరిగ్గా ఆ రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను , లక్ష్మీనారాయణులను పూజించి రక్షాను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు.సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు. శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనమే నేడు రాఖీ పండుగగా ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయి.

రాఖీపౌర్ణమి చరిత్ర

ద్రౌపది - శ్రీకృష్ణుని బంధం ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది , శ్రీకృష్ణుడి కి అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది.శిశుపాలుడి ని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట.అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు...

శ్రీ మహావిష్ణువు - బలిచక్రవర్తి

శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు అతనితోపాటు పాతాళంలో ఉండిపోతాడు.

శ్రీమహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధంకట్టి , తన భర్తను వైకుంఠానికి తీసుకొనిపోతుంది. అందుకే రక్షాబంధానికి ఇంత ప్రాధాన్యత ఏర్పడింది.

(రక్ష బంధం మంత్రం : " యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేన త్వా మభిబధ్నామి రక్షే మా చల మా చల"

భావం - ఓ రక్షాబంధమా

మహాబలవంతుడూ , రాక్షసరాజు అయిన బలిచక్రవర్తిని బంధించినావు. కాబట్టే నేను నిన్ను ధరస్తున్నాను.

ఓం శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమః

## వెల్దుర్తి మండల సహకార సంఘం నాలుగు కోట్ల లాభాలతో నడుస్తుందని

-రైతులకు సంఘం నుండి 15 కోట్లు అప్పులు ఇచ్చి రికవరీ కూడా చేయడం జరిగిందని

-మండల కేంద్రంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం కోసం రెండు కోట్లు మంజూరు

-శెట్టిపల్లి గ్రామంలో నాబార్డ్ నిధులతో రైస్ మిల్ నిర్మాణం చేపడుతున్నామని

-సహకార సంఘం చైర్మన్ అనంత రెడ్డి వెల్లడి

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,08 (తెలంగాణ పత్రిక):





వెల్దుర్తి మండల సహకార సంఘంనాలుగుకోట్లలాభాలతో నడుస్తుందని సహకార సంఘం చైర్మన్ అనంతరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు సహకార సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు సభ్యుల సహకారం వల్ల 20 ఏళ్లుగా చైర్మన్ గా కొనసాగుతున్నానని ఆయన అన్నారు రైతులకు సంఘం నుండి 15 కోట్ల అప్పులు ఇచ్చి రికవరీ కూడా జరుగుతుంది గోదాంల నిర్మాణానికి 20 శాతం సబ్సిడీ వచ్చిందన్నారు కోల్డ్ స్టోరేజ్ కోసం రెండు కోట్లు మంజూరు కాగా కోటి రూపాయలు సబ్సిడీ ఉందని ఈ కోల్డ్ స్టోరేజ్ నీ మండల కేంద్రంలో నిర్మిస్తామని తెలిపారు కలా న్ శెట్టిపల్లి గ్రామంలో సంఘం తరపున నాబార్డ్ నిధులతో రైస్ మిల్లు నిర్మాణం చేపడుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో సహకార సంఘం సీఈఓ అశోక్, మేనేజర్ రవీందర్, వైస్ చైర్మన్ మురళి, సహకార సంఘం డైరెక్టర్లు కిష్టా గౌడ్, రమేష్ చందర్, నర్సింలు, హనుమంతరావు, వెంకట్రెడ్డి, నరసింహారెడ్డి, అశోక్ రెడ్డి, అమృత, మణెమ్మ ,శ్రీనివాసు మరియు సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు

## వర్షాలు కురుస్తున్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

ఆగస్టు,08 (తెలంగాణ పత్రిక):



కామారెడ్డి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ భారీ వర్షంలో పాల్వంచ మండలంలోని భవానిపేట్ నుండి పోతారం వెళ్లే దారిలో గల భావానీపేట్ వాగును ఉధృతిని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీటి ఉధృతి అధికంగా ఉన్నందున నీటి ప్రవాహము వంతెన కంటే ఒక ఫీట్ వరకు రాకముందే ఈ దారిలో వాహనములు మరియు మనుషులు, జంతువుల రాకపోకలు ఆపివేయాలని ఆర్ అండ్ బి ఈఈ మోహన్ మరియు డిఈలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వలన ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి లోతట్టు ప్రాంతాల ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలను అప్రమత్తం చేసి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కార్యాలయం నుండి ఎప్పటికప్పుడు వర్ష సూచికలు తీసుకొని గ్రామాల వాట్సప్ గ్రూపులు మరియు దండోరా ద్వారా ప్రజలకు సమాచారం చేరవేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక ఆగస్టు 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు రాష్ట్రంలోని ప్రతి ఒక్క అక్కా, చెల్లెలికి హృదయపూర్వక రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రాఖీ పండుగ అనేది అన్నా-చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అని, కుటుంబ విలువలను గుర్తుచేసే పండుగ అని పేర్కొన్నారు. ఇవాళ ఉన్న సామాజిక పరిస్థితుల్లో పురుషులంతా మహిళల పట్ల మరింత గౌరవ భావనతో మెలగాలని సూచించారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, వారికి సమాన అవకాశాలు కల్పించాలన్నారు. మహిళలకు రాజకీయ, వ్యాపార వాణిజ్య అవకాశాల్లో స్థానం కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) తన పరిపాలనలో మహిళలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి రాష్ట్ర స్థాయిలో మహిళల సంక్షేమం కోసం అనేక విప్లవాత్మక కార్యక్రమాలను ప్రారంభించారన్నారు. మహిళల ఆరోగ్య, ఆర్థిక, సామాజిక భద్రత కోసం అనేక పథకాలను అమలు చేశారని, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ వంటి పథకాలతో పేద కుటుంబాల యువతుల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందించారన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించి మహిళల కష్టాన్ని తగ్గించారని, అమ్మఒడి, కేసిఆర్ కిట్, ఆరోగ్యలక్ష్మి వంటి పథకాలతో గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని కాపాడారన్నారు. బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహించి మహిళల సాంస్కృతిక విలువలను ప్రోత్సహించటంతో పాటు, మహిళల రక్షణకు షీ టీమ్స్, మహిళా భద్రత విభాగాలను ఏర్పాటు చేశారన్నారు. ఇదే సమయంలో, ఆసరా పెన్షన్ పథకం ద్వారా వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులు, బీడి కార్మికులుగా పని చేసే మహిళలకు నెల నెలా పెన్షన్‌లు అందించారని పేర్కొన్నారు. ఇలా కేసీఆర్ నేతృత్వంలో నాడు అమలైన ఈ కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయిని ఈ సందర్భంగా గుర్తు చేసారు.

## ఘనంగా శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి సన్నిధానంలో ఘనంగా వరలక్ష్మి వ్రతం

-అన్న ప్రసాద వితరణ కర్నాటి శ్రీనివాస్ గౌడ్

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఆగస్టు 08







పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీలలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారి సన్నిధానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతమహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మొదటగా అమ్మవారికి అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వందలాదిమంది మహిళలచే అమ్మవారి నామస్మరణ పలికిస్తూ, మంగళ హారతులతో ప్రత్యేక పూజలతో వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ చైర్మన్ కర్నాటి శ్రీనివాస్ గౌడ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డేఈశ్వర్, చైర్మన్ కర్నాటి శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు పున్నశ్రీనివాసులు, వీరబోజ్జ చారి, కిషోర్, ప్రదీప్, మధు, టీవీఎస్ బుజ్జి, వేణు, నారాయణ, గుర్రంగడ్డ బాలరాజు, పండ్ల రాజు, శాంతన్న, అనిల్, కళ్యాణ్, బాలగౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన బస్ సర్వీస్ ను ప్రారంభించిన

## మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్.

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ గౌడ్.**

నర్సంపేట ఆగస్టు 8 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో నర్సంపేట. ముద్దనూరు టు వరంగల్ బస్ సర్వీస్ ను నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి. శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట. ముద్దనూరు టు వరంగల్ బస్ సర్వీసు గత ప్రభుత్వ హయాంలో 2021 సంవత్సరంలొ ఆగిపోయింది అన్నారు ఈ కారణంగా దుగ్గొండి మండలంలోని ప్రజలకు ప్రయాణికులకు రవాణా సౌకర్యం లేక ఇబ్బంది కలిగిందని అన్నారు. దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ గౌడ్ మాట్లాడుతూ నర్సంపేట నుండి వయా గిన్నిబావి దుగ్గొండి మైసంపల్లి ముద్దునూరు నందిగామ గ్రామాల ప్రజల విజ్ఞప్తి మేరకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ఆయా గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించే విధంగా చేశారని. ఈ సౌకర్యం



కల్పించినందుకు చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ సౌకర్యం కల్పించినందుకు ఆయా గ్రామాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన బస్ సర్వీసును మహిళా ప్రయాణికులు. ప్రయాణికులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులు దుగ్గొండి మండల ప్రజలు నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దుగ్గొండి మండల అధ్యక్షులు చుక్క రమేష్ గౌడ్ , జిల్లా యూత్ నాయకులు వేముల ఇంద్ర దేవ్, ఈఎక్స్ ఎంపీటీసీ బొల్లపెల్లి. రాము, నర్సంపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ పాలాయి. రవి, నర్సంపేట మండల అధ్యక్షులు కత్తి కిరణ్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులుగుల మాధవ రెడ్డి, 23 వ డివిజన్ అధ్యక్షులు పెద్దపెల్లి శ్రీనివాస్, ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు పాల్గొన్నారు

# ఖమ్మంలో ఘనంగా మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలు

(తెలంగాణ పత్రిక (ఆగస్టు 8)ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో,)

సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన నగర కమిటీ ఆధ్వర్యంలో మహేష్ బాబు 50వ పుట్టినరోజు సందర్భంగా తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ ఏసీపీ గణేష్ , కూరపాటి ప్రదీప్ విచ్చేసారు జిల్లా గౌరవ అధ్యక్షులు తోట రంగారావు మాట్లాడుతూ రక్త దానం చేసిన అభిమానులకు ధన్యవాదములు తెలిపారు జిల్లా అధ్యక్షులు దేవభక్తిని కిషోర్ బాబు మాట్లాడుతూ మహేష్ బాబు మాకు అప్ప చెప్పిన బాధ్యతలు ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా నగర కమిటీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాం నగర అధ్యక్షులు మునగాల బాలు మాట్లాడుతూ మహేష్ బాబు జన్మదినం సందర్భంగా తోట దమయంతి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు చీరాల పంపిణి మధ్యాహ్నం



12గంటలకు గవర్నమెంట్ హాస్పిటల్ లో అన్నదానం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమం లో నగర కన్వీనర్ పులిపాటి సంపత్ కుమార్ ఉపాధ్యక్షులు బుర్రి మోహనరావు,జిల్లా ఉపాధ్యక్షులు గురుమూర్తి, వెంకన్న,



సహాయ కార్యదర్శి గౌతమ్, నంద్యాల నర్సింహారావు, సుధాకర్, యాసం శివ, రఘునాథపాలెం మండల అధ్యక్షులు దుంపటి శ్రావణ్ కుమార్, బానోత్ సిద్ధూ,షేక్ అస్లాం, మంత్రమూర్తి శ్రీ హర్ష,బానోత్ రఘు పాల్గొన్నారు

# ఇందిరమ్మ గృహాలకు ప్రభుత్వము అన్ని రకాలుగా సహకరిస్తుంది

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి, ఆగస్ట్ 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తున్నందున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ లబ్ధిదారులకు సూచించారు. శుక్రవారం రోజున రామారెడ్డి మండలంలోని రంగంపేట్ గ్రామములొ జిల్లా కలెక్టర్ పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. నిరుపేదలు సైతం సంతోషంగా సొంత ఇంటిలో సౌకర్యవంతంగా నివసించేందుకు ఇందిరమ్మ ఇండ్లను



ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇంటి నిర్మాణానికి అవసరమైన అన్ని రకాల మెటీరియల్స్ లభ్యమయ్యేలా జిల్లా అధికార యంత్రాంగం చూసుకుంటుందని త్వరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకునే విధంగా ఇసుక, మొరం మరియు ఇటుకలు ఏలాంటి కొరత లేకుంట లబ్ధిదారులకు అంధుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి.విజయపాల్ రెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్, హౌసింగ్ ఏఈ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరలక్ష్మి వ్రతంచేస్తున్న మహిళా మణులు

(తెలంగాణ పత్రిక ఆగస్టు 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

పవిత్రమైన ఈ మాసము శ్రావణమాసంలో విశిష్టమైనది ఏమిటంటే ప్రతి శుక్రవారం కూడా ప్రతి ఆడపడుచుకు చాలా ప్రీతికరమైనది. ఈ శ్రావణమాసంలో శుక్రవారం అయినటువంటి మూడవ శుక్రవారం ని వరలక్ష్మి వ్రతం గా పరిగణిస్తారు. మండల కేంద్రమైన కొనిజర్ల తో పాటు అనేక గ్రామాలలోఈ వరలక్ష్మీ వ్రతం శుక్రవారం రోజున ప్రతి ఆడపడుచు ఉదయాన్నే లేచి తలంటు స్నానం చేసుకొని పూజ సామాన్లను శుభ్రంగా చేసుకొని ప్రసాదాలు తయారుచేసుకొని అన్ని రకాల పుష్పములు తెప్పించుకొని ఇందులో చాలా విశిష్టమైన పోగా ఆ లక్ష్మీదేవి అమ్మవారికి కదంబ పుష్పాలంటే కమలపు పుష్పాలంటే నోరు వరాలను ఈ పుష్పములు అమ్మవారికి చాలా చాలా ఇష్టమని పుష్పములని ప్రసాదాలకు వచ్చి పూర్ణాలు వడపప్పు గారెలుఎవరికి తోచినవి వాళ్లు తయారు చేసుకుని ఆ అమ్మవారికి పెట్టి వరలక్ష్మీ వ్రతం గా సంబంధించి అమ్మవారి కథలో చెప్పి ఎవరికీ తోసిన విధంగాప్రత్యేక పూజలుమహిళా మణులు పరిమి గీతాశ్రీ లాంటి వారు ఎందరో మహిళలుపూజలు నిర్వహించారు. మరి కొంతమంది మహిళలు అమ్మవారికి బంగారం తీసుకొచ్చి అది లేని వాళ్ళుఅనేక పూజా సామాగ్రులను సమర్పించి అన్నీ నువ్వేనని ఆ పూజకు సంబంధించిన అన్నియు అమ్మవారికి సమర్పించి వచ్చిన ముత్తైదువులకి అరటికాయ ఒక తమలపాకులు చేతనైతే గాజులు ఇవన్నీ కూడా వాయనంగా భావించి వచ్చిన ముత్తైదువులకి మహిళలు సమర్పించారు. వారికి సమర్పించే క్రమంలోఇస్తేనమ్మ వాయనం తీసుకునే వాళ్ళు పుచ్చుకుంటే అమ్మ వాయనం అని చెప్పి వాయనం అందుకున్నారు. ఇలా ఎవరికి తోచినట్టు వాళు ్ళ ఈ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ప్రతి ఒక్క చోట ఆలయాల్లో ఆడపడుచులు పూజా కార్యక్రమాలు వైభవంగా చేశారు. ఆ తర్వాత స్వీకరించిన ఈ వ్రతాన్ని ముగించుకొని ఉపవాసాన్ని మహిళలు ముగించారు. ప్రతి ఒక్క ఆడపడుచుకి ఈ శ్రావణమాసం చాలా చాలా విశిష్టమైనది ఇదే వరలక్ష్మీ శ్రావణమాస శుక్రవారం లో చేసుకునే పూజ ఈనాడు కుదరని మహిళలు మరొక శుక్రవారం కానీ ఇంకొక శు క్రవారం కానీ ఈ వ్రతాన్ని నిర్వహించుకోగలుగుతారు. శ్రావణ మాస శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం మహిళలు జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. వరలక్ష్మి దేవత విష్ణుమూర్తి భార్య వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మి వ్రతాన్ని కొలుస్తారు. ఈ వ్రతాన్ని వివాహమైన మహిళలు అత్యధికంగా జరుపుకుంటారు. ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మి పూజలకుసమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులుకూడా ప్రత్యేకంగా పూజలో పాల్గొన్న ఉన్నారు. వివాహం కాని మహిళలు మంచి భర్త దొరకాలని కుమారులు కలగాలని పూజలను చేస్తారు. ఈ దేవతను పూజిస్తే అష్ట ఐశ్వర్యాలు అయినా సంపద భూమి శిక్షణ ప్రేమ కీర్తి శాంతి సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసంతో పూజలను చేస్తారు. అష్టలక్ష్మిలలో వరలక్ష్మి వ్రతానికి ప్రత్యేకమైన స్థానం ఉందని మహిళల యొక్క విశ్వాసంగా భావిస్తారు. శ్రీహరికి ఇష్టమైనపైగా విష్ణువు జన్మ నక్షత్రమైనశ్రావణం పేరట వచ్చే శ్రావణ మాసంలో వచ్చే ఈ వ్రతాన్ని చేస్తే విశిష్టమైన ఫలితాలు లభిస్తాయని ఎంతో విశ్వాసంతో భక్తులు పూజలను చేస్తారు. సర్వమంగళం సంప్రాప్తి కోసంసకలబిష్టాల కోసంసుమంగళి గా వర్ధిల్లాలని పుణ్య స్త్రీలు ఈ వ్రతాన్ని ఆశ్రయిస్తారు. దక్షిణ భారతదేశంలో



ఈ వరలక్ష్మీ వ్రతాన్ని వివిధ సంప్రదాయాలతో నిర్వహిస్తారు. ఎవరు ఏ పద్ధతులు పాటించిన శ్రీ లక్ష్మీనికొలిచే తీరు మాత్రం అందరిదీ ఒకటే సకల శు భకరమైనసన్మంగళదాయకమైన వరలక్ష్మి దేవి పూజ జగదనందకమైనదని భక్తులందరి ప్రగాఢ విశ్వాసంగా భావిస్తారు. స్కంద పురాణంలోపరమేశ్వరుడు వరలక్ష్మివ్రతం గురించి పార్వతీదేవికి వివరించిన వైనంగా ఉంది. లోకంలో స్త్రీలుసకల ఐశ్వర్యాలనుపుత్ర పౌత్రాదులనుపొందెందుకు ఏదైనా వ్రతాన్ని చెప్పమని ఆ పరమేశ్వరుని అడిగినప్పుడుఆ పరమేశ్వరుడి కృపకు వరలక్ష్మి పాత్రుడాలైందని వివరిస్తాడు. ఇటువంటి మహోత్తరమైనటువంటి శక్తులు కలిగినటువంటి వ్రతాన్ని అనేక ప్రాంతాలలో మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిమి గీతాశ్రీ పరిమి కృష్ణవేణి రాణి వనజ రజని స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జగ్గారెడ్డి ఇంటికి వచ్చిన మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి

సంగారెడ్డి ఆగస్టు0 8 (తెలంగాణ పత్రిక) న్యూస్ టి.మాణిక్యం...

తూర్పు వారి జగ్గారెడ్డి పెళ్లి కూతురుకు అక్షంతలు వేసి ఆశీర్వదించడం జరిగినది. తూర్పు నిర్మలారెడ్డి జగ్గారెడ్డి కూతురు జయ, గుణ చైతన్య రెడ్డి, నూతన వధూవరులను ఆశీర్వదించడానికి విచ్చేసినటువంటి సందర్భంగా ,వివేక్ వెంకటస్వామి ని పంబల్లా దుర్గాప్రసాద్ డివిఎంసి మెంబర్, జిల్లా అధ్యక్షులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం. మంత్రి వివేక్ వెంకటస్వామి ని స్వాగతం పలికి జగ్గారెడ్డి గారి ఇంటికి తీసుకువెళ్లి నూతన వధూవరులకు ఆశీర్వాదించడం జరిగినది.





# రాఖీ అంటే రక్ష..భరోసా

తెలంగాణ పత్రిక ఆగస్టు 08



అనుబంధాల లోగిళ్ళల్లో ఆత్మీయత ను ఒలకబోస్తూ సోదరత్వనికి ప్రతీక జీవన మాజీలిలో సురక్ష ఒక రక్ష అమ్మ లో సగం నన్నాలో సగం అన్న గా అనురాగాన్ని పంచి మేనమామ గా పుట్టువెంట్రకలు,ఓల్లెలు అక్కచెల్లెళ్ల గమనం లో నిరంతరం సాగుతుంది చేతికి కట్టె రక్ష నాడి స్పందన ప్రతి క్షేణం అనూరాగలు పలికే తియ్యని బంధంరక్ష బంధనం సౌభ్రాతృత్వం పెంచును దేశం మిన్న అని చాటును ...తెలంగాణ మళ్లీ దశ ఉద్యమకారుడు అందోల్ నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షులు నాగభూషణం

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



మఠంపల్లి, ఆగస్టు 8(తెలంగాణ పత్రిక )

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరం అని కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు మాఖం నరసింహారావు అన్నారు. శుక్రవారం ఆయన మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన పలువురికి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో పలువురికి అందజేశారు. ఈకార్యక్రమంలో నాయుడు ఆంజనేయులు, ఆవుల దొడ్డి వెంకటేశ్వర్లు, కొండేటి మహమ్మద్ పాల్గొన్నారు.

## వరలక్ష్మి అమ్మవారి ఉత్సవాలు

భీమారం ఆగస్టు 7 తెలంగాణ పత్రిక:



భీమారం మండల కేంద్రం లో వరలక్ష్మి అమ్మవారి వ్రతం ని ఆలయ ప్రధాన అర్చకులు తీరుణగరి ప్రవీణచార్యులు ఆధ్వర్యంలో లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు లు మాట్లాడుతూ అమ్మవారి కృప కటాక్షము జన0 సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండాలని. పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామం లో ని మహిళా లు పెద్ద ఎత్తున పాల్గొన్నరు.

## గ్రామ పంచాయతీని కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిపిఓ యాదగిరి

మునగాల - ప్రతినిధి, ఆగస్టు 8, (తెలంగాణ పత్రిక)



సూర్యాపేట జిల్లా పంచాయతీ అధికారి మునగాల మండలం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని, మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో జరుగుతున్న శానిటేషన్, పరిశుభ్రత గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మునగాల మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలించారు. గ్రామంలో నిర్వహిస్తున్న నర్సరీని సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్, డాక్టర్ రవీందర్, గ్రామ సెక్రటరీ, తదికారులు పాల్గొన్నారు.

## "నేటి దేశభక్తి"

ఆగస్టు 8, (తెలంగాణ పత్రిక)



పడుగు పేకల కల'నేత' పరవశింపజేసేదే చేనేత గమనిద్దాం నేతన్నల గుండెకోత తీరుద్దాం వారి కష్టం కొంత నిన్న మొన్నటి దాకా కరోనాతో నేటి విచక్షణారహిత సాంకేతికతతో కూలిపోతుండే పడుగు పేకలు చూపు సారిద్దాం బడుగుపాకలలో

స్వతంత్రపోరాటానికి మన ఊతమై దేశభక్తికి నిజ చిహ్నమై నిలిచిన చేనేతల కొని ధరించుటే 'నేటి దేశభక్తి' అభిమానాన్ని కాపాడే బట్టల తయారీదారులు తమ అన్నపానాదులకై అర్రులు చాచే దుస్థితులు సన్నసన్నపోగులను సున్నిత వస్త్రాలుగా మార్చే కళాకారుల పేగులు కణకణమండే హీన స్థితి భారతమాతకు కాదు కాదు ప్రీతి కొని దరిద్దాం చేనేత వస్త్రాలను ఆదరిద్దాం చేనేతన్నల నైపుణ్యాన్ని చేతల్లో చూపిద్దాం మన 'దేశభక్తి'ని సంతోషిద్దాం స్వజ్ఞాన దేశీవస్త్రాలతో అగ్గిపెట్టెల్లో పట్టిన ఆరుమూరల చీరల తయారీదారుల చేతివేళ్ళను నరికారని తెల్లోల్లను తిట్టుకోవటంతో తీరదు మన బాధ్యత మన హస్తకళాకారుల కాపాడుట నిజ నైతికత : వల్లాల విజయలక్ష్మి ఆలేరు

## సాయి విద్యాలయం హైస్కూల్లో రాఖీ పండుగ సంబరాలు

తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం కేంద్రంలో గల సాయి విద్యాలయం హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం లో విద్యార్థులతో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు రాఖీ పౌర్ణమి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని స్నేహభావాన్ని అక్క చెల్లెలు అనుబంధాన్ని, పండుగ విశిష్టత వ్యక్తపరచుకున్నారు. అనంతరం రక్షాబంధన్ పండుగ గురించి పాఠశాల ఉపాధ్యాయుడు గణపతి రాజేష్ విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించాడు. రాఖీ పండుగ ఎందుకు జరుపుకుంటారు అని వివరంగా చెప్పారు . అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దీకొండ విజయకుమారీ ప్రధానోపాధ్యాయులు సంజీవ్ కుమార్ ఉపాధ్యాయులు మౌనిక, రాజేశం, మంజు, నవ్య, లిల్లి పుట్టి లతోపాటు విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# పట్టణ అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 8

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పట్టణ పురపాలక సంఘం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్,అదనపు కలెక్టర్ బిఎస్ లత.సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలు.అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.పట్టణంలో నూతనంగా మంజురైన రోడ్ల విషయంలో త్వరిత గతిన పనుల పూర్తి కి కృషి చేయాలి.పట్టణ పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని,తడి పొడి చెత్త సేకరణ పై మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రెవెన్యూ,శానిటరీ విభాగం చిత్త శుద్ధి తో పనిచేయాలి.నూతన నిర్మాణాల విషయంలో లేవుట్,చట్ట బద్ద అనుమతి తోనే నిర్మాణాలు చేపట్టాలని,వార్డు అధికారి నిరంతర పర్యవేక్షణ ఉండాలని,సమస్య ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి అన్నారు.బీట్ బజార్ లో 4 కోట్ల 50 లక్షలతో నిర్మించిన వేజ్ నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభోత్సవం,పెండింగ్ పనుల పూర్తి కి చొరవ తీసుకోవాలని,అతి త్వరలో ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.పట్టణంలో జరుగుతున్న,వాయిదా పడిన పనుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉండాలి.అవసరమైతే ఉన్నత అధికారుల అనుమతి తీసుకొని వార్డులో ఇతర ప్రదేశాలలో మార్పు చేయాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, డిఇ ఆనంద్, మెప్మ ఎఓ శ్రీనివాస్, ఎఇ లు శరన్,అనిల్,రెవెన్యూ,ఇంజనీర్ అధికారులు,శానిటరీ విభాగం,టౌన్ ప్లానింగ్ అధికారులు,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ం

# పెబ్బేరు పట్టణంలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

-తెలంగాణ రాబిన్ హుడ్ ప్రజా వీరుడు పండుగ సాయన్న

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఆగస్టు 08



పెబ్బేరు పట్టణం కేంద్రంలో పండుగ సాయన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. బడుగు బలహీన వర్గాలను బానిసత్వం నుండి పెత్తందారీ వ్యవస్థ నుండి విముక్తి చేయడానికి ప్రజలందరి స్వేచ్ఛ, సమానత్వం, మహిళా సాధికారత, రైతు సంక్షేమం కోసం కులాల,మతాల మధ్య ఐక్యత కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు తెలంగాణ బందుక్ ప్రజా వీరుడు పండుగ సాయన్న జయంతిని పెబ్బేరు మండల కేంద్రంలోని సుభాష్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల అధ్యక్షుడు గోనెల బాలస్వామి, మత్స్యకార సొసైటీ అధ్యక్షులు చింతకాయల కురుమూర్తి, ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, గోనెల సహదేవుడు, జిల్లా డైరెక్టర్ సొప్పరి బీసుపల్లి, సంగనమోని శ్రీనివాసులు, గొడుగు శాంతయ్య, చింతకాయల భీముడు, వెంకటేష్, ఆనంద్, గోనెల కురుమూర్తి, సురేష్ బాలరాజు, దేవి ప్రసాద్, రాముడు,రఘు, భాను, సాయి, గణేష్, పెబ్బేరు మండల మత్స్యకార సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈరోజు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో రాఖీ ఉత్సవ్

వేములవాడ ఆగస్టు 8 తెలంగాణ దినపత్రిక



,విశ్వహిందూ పరిషత్తు ప్రారంభమై 60 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా భారతీయ గోసంతిని కాపాడాలని గోవులను రక్షించాలని గోరక్షాబంధనం నిర్వహించడం జరిగింది. ఈ పవిత్ర కార్యంలో భక్తులకు రాఖీ వితరణ చేసి రక్షాబంధనం చేయించుకుంటున్న విశ్వహిందూ పరిషత్తు గోరక్ష సభ్యులు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత టోలీ సభ్యులు శ్రీ ఉట్కూరి రాధాకృష్ణ రెడ్డి రాజన్న సిరిసిల్ల విశ్వహిందూ పరిషత్తు వర్కింగ్ ప్రెసిడెంట్ చేపూరి అశోక్ వేములవాడ పట్టణ కార్యదర్శి శ్రీనివాస్ సిరిసిల్ల గోరక్ష ప్రముఖ సంతోష్, లక్ష్మణ్,సందీప్ గోరక్ష టీం సభ్యులు మహేష్ వెంకటేశ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న ఆళ్లకుంట

కల్లూరు, ఆగస్టు 08 (తెలంగాణ పత్రిక)



గిరిజన ఆశ్రమ హాస్టల్లో పేరుకుపోయిన చెత్త, పెరిగిన పిచ్చి మొక్కలను, పూడిపోయిన డ్రైనేజీ వ్యవస్థలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అత్యవసర ఆదేశాల మేరకు శుక్రవారం కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు గిరిజన ఆశ్రమ హాస్టల్ ను సందర్శించి పారిశుద్ధ పనులను దగ్గరుండి చేయించారు. చదువు కుంటున్న పిల్లలకు ఎలాంటి చిన్న అసౌకర్యం కలిగిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లకు తెలియజేయాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ (ఇన్చార్జ్ వార్డెన్) పిఈటి, ఇంద్రమ్మ కమిటీ మెంబర్ పోన్నూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి పై తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ పత్రిక బ్యూరో (తెలంగాణ పత్రిక)

ప్రతి సంవత్సరం అన్నాచెల్లెళ్ల అనుబంధానికి గుర్తుగా రక్షాబంధన్ జరుపుకుంటారు.శ్రావణ మాస పౌర్ణమి నాడు వచ్చే పండగే రాఖీ పౌర్ణమి.అయితే చాలావరకు అసలు ఈ పండుగ ఎందుకు వస్తుందో కొందరికి తెలియదు. రాక్షసుల నుంచి కాపాడడం కోసమే వచ్చిందే రక్షాబంధన్.ఇది రాఖీ పండుగగా ప్రాచుర్యం పొందింది.అన్నాచెల్లెళ్లకు ఎటువంటి చిన్నచిన్న మనస్పర్థలు ఉన్నా గానీ కనీసం ఈ పండుగకు అయిన మనస్పర్థలు తొలగిపోయి కలిసిమెలిసి మెలగాలని రాఖీ పండుగ ముఖ్య ఉద్దేశం.ఈ రాఖీ పౌర్ణమిపై తెలంగాణ ప్రజల కోసం తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం. రాఖీ,రక్షా బంధన్,రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి అలాగే జంధ్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు.అన్నాచెల్లెళ్లు,అక్కా తమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకు గాని తమ్మునికి గాని ప్రేమతో సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం.రాఖీ అనగా రక్షణ బంధం.ఇది అన్నా చెల్లెల్లు,అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ.చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు.ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త యుగ్నోపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు.





### రాఖీ పౌర్ణమి ఎలా మొదలైంది అంటే....!

పూర్వం దేవతలకు,రాక్షసులకు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది.యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై,తన పరివారమంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు.భర్త నిస్సహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది. రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది.సరిగ్గా అదే రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను, లక్ష్మీనారాయణులను పూజించి రక్షను దేవేంద్రుడి చేతికి కడుతుంది.అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు.సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు.ఇంద్రాణి ప్రారంభించిన ఆ రక్షాబంధనం,నేడు రాఖీ పండుగగా ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయి.

### ద్రౌపది – శ్రీకృష్ణుని బంధం

ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది, శ్రీకృష్ణుల అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది.శిశుపాలుడిని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట.దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు.

### శ్రీ మహాలక్ష్మి – బలిచక్రవర్తి బంధం

శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు అతనితోపాటు పాతాళంలో ఉండిపోతాడు.శ్రీమహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధంకట్టి,తన భర్తను వైకుంఠానికి తీసుకొనిపోతుంది.అందుకే రక్షాబంధానికి ఇంత ప్రాధాన్యత ఏర్పడింది. యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేన
త్వామభిబధ్నామి రక్షే మా చల మా చల భావం– ఓ రక్షాబంధమా! మహా బలవంతుడూ,రాక్షసరాజు అయిన బలిచక్రవర్తిని బంధించినావు,కాబట్టే నేను నిన్ను ధరిస్తున్నాను.

### రాఖీ కట్టే విధానం

రాఖీపౌర్ణమి రోజు మహిళలు వారి సోదరుల ఇంటికి వెళ్తారు.ముందుగా తమ సోదరుడికి కుంకుమ బొట్టు పెట్టి,అలాగే కొందరు గంధం పెట్టిన తర్వాత కుంకుమ కూడా పెడతారు,కుంకుమ బొట్టు పెట్టిన తర్వాత తలపై అక్షింతలు వేయడం ఆనవాయితీ.రాఖీ కట్టే ముందు యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః తేన త్వామభి బధ్నామి రక్ష మాచల మాచల అనే శ్లోకాన్ని చదివి రాఖీ కడతారు.రాఖీ కట్టిన తర్వాత తమ సోదరుడిని ఆశీర్వదీస్తూ అక్షింతలు వేస్తారు.రాఖీ కట్టిన తర్వాత సోదరీ హారతి ఇస్తుంది.అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటారు. ఈ రాఖీ పౌర్ణమినీ హిందువులే కాకుండా జైనులు,సిక్కులు,ముస్లింలు, బౌద్ధులు, క్రైస్తవులు కూడా జరుపుకుంటారు.

# రాఖీ పండుగను హర్షాతిరేకాలతో జరుపుకున్న గాయత్రి మానసిక దివ్యాంగుల సంస్థ

(తెలంగాణ పత్రిక ఆగస్టు 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

సోదర సోదరీమణుల మమకారానికి ప్రతీక అయిన రాఖీ పండుగను గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ సేవ పునరావాస సంస్థ ఆవరణ లో అత్యంత ఉత్సాహంగా, సంతసంగా నిర్వహించారు. రాఖీ పండుగ సందర్భాన్ని గుర్తుంచుకుంటూ, మానసిక వికలాంగులైన చిన్నారులు పరస్పరంగా రాఖీలు కట్టుకుంటూ తమ ప్రేమాభిమానాలను పంచుకున్నారు. ఆ క్షణాల్లో అక్కడి వాతావరణం ఆనందంతో మార్మోగింది. పిల్లల చెంతకు వచ్చిన అతిథులు కూడా ఈ కార్యక్రమంలో ప్రాముఖ్యంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా నందిని, లక్ష్మీనారాయణ, సైదులు, నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరాటే వేణు తదితరులు హాజరై పిల్లలతో రాఖీ వేడుకలో పాల్గొని వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించారని నిర్వాహకులు పేర్కొన్నారు. పిల్లలతో కలిసి గడిపిన ఈ ప్రత్యేక క్షణాలను వారంతా ఎంతో అపురూపంగా భావించారు. ప్రతి ఒక్కరిలోనూ స్నేహం, ప్రేమ, క్షమ, అనురాగం లాంటి విలువలను పెంపొందించే ఈ పండుగను మానసిక వికలాంగులు అద్భుతంగా జరిపారు. ప్రత్యేక





అవసరాలు ఉన్నా సరే, వారి ఆత్మీయత, ఉల్లాసం, మనస్సులోని శుద్ధత ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా చిన్నారులు తమ ప్రతిభను చాటుతూ నృత్యాలు, గీతాలు, చిన్న నాటికల రూపంలో తమ కళా ప్రదర్శనలతో ప్రేక్షకులను మెప్పించారు. వారు ప్రదర్శించిన ఆత్మవిశ్వాసం, ఆనందం అందరినీ ఉద్వేగానికి గురిచేసింది. సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ – "ఇలాంటి పండుగల ద్వారా పిల్లలకు సామాజిక విలువలపై అవగాహన పెంపొందుతుంది. ఇది వారిలో తల్లిదండ్రుల ప్రేమను, స్నేహితుల మమకారాన్ని గుర్తు చేస్తుంది. సమాజం నుంచి మరింత మద్దతు లభిస్తే, వీరి జీవితాల్లో వెలుగు నింపడం సుసాధ్యం" అన్నారు. ఈ వేడుకల్లో భాగంగా సంస్థ వారు పిల్లలందరికీ మిఠాయిలు, బహుమతులు, ఆటపాటల కార్యక్రమాలతో సందడిని సృష్టించారు. ముఖ్య అతిథులు పిల్లలతో కలిసి చిత్రలేఖనం చేయడం, స్వయంగా వారికి రాఖీలు కట్టడం వంటి వినూత్న కార్యక్రమాలు ఈ వేడుకను మరింత ప్రత్యేకతగా నిలిపాయి.



ఈ కార్యక్రమం చివరికి ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది – మానవత్వం అనేది శారీరకంగా కాదు, హృదయంతో ఉన్నదే ముఖ్యమైనదని. ఈ రాఖీ పండుగ సందర్భంలో గాయత్రి సంస్థ ఆ నిజాన్ని మరోసారి రుజువు చేసింది.

# దశదిన కర్మల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 8 (తెలంగాణ పత్రిక )





ఉమ్మడి ఖమ్మం జిల్లా.వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్,వదిన,(అన్న భార్య ) దశదిన,మాలోత్ కేస్లీ, ఇటీవల మరణించారు. కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ గ్రామంలో శుక్రవారం దశదిన కర్మలు జరిగాయి. ఈ కార్యక్రమంలో,ఎం.ఎల్.ఏ రాందాస్ నాయక్ తో పాటు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), లు పాల్గొని మృతురాలి కుమారులు,మాలోత్ కిషన్, మాలోత్ భీమ, లను కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ నాయకులు కోనేరు పూర్ణ చందర్ రావు, వై. వెంకటేశ్వర్లు, బాలూ నాయక్, భూక్యా రాంబాబు, భూకాదల్ సింగ్, పాల్, వశ్యా నాయక్, శ్రీలతా రెడ్డి, గుగులోత్ కృష్ణ, వేముల కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా చూడడానికే యాప్

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 8 (తెలంగాణ పత్రిక )







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఆటో ప్రయాణికులకు, ద్విచక్ర వాహన దారులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడడానికే యాప్ ను రూపొందించారని, అందరూ ఈ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు. పాల్వంచ పట్టణానికి చెందిన కె . నరేష్, ఆధ్వర్యంలో,స్మార్ట్ రైడ్, యాప్ పేరుతో యాప్ ను రూపొందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాప్ వలన ప్రయాణికుల రవాణా సౌకర్యాలు మెరుగు పడతాయాన్నారు. యాప్ నిర్వహణ రెండు నెలలు ఉచితంగా ఉంటుందని, నిర్వాహకులు అభినందనీయులని,కొత్వాల, అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు,కొత్వాల, కాంగ్రెస్ నాయకులను శాలువా, పూలదండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో,కొత్వాల, తో పాటు,యాప్ నిర్వాహకులు కే . నరేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, సిపిఐ నాయకులు ఇరుకులపాటి సుధాకర్, బొల్లం కిరణ్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, గంధం నరసింహారావు, పులి సత్యనారాయణ, అజిత్, రమేష్, వేణు, ఆరిఫ్, సాయి, భూక్యా రమేష్లి తదితరులు పాల్గొన్నారు.

# కుమారుడి జ్ఞాపకార్థం పారిశుధ్య కార్మికులకు బియ్యం బస్తాలు పంపిణి చేసిన

-దళిత బహుజన నాయకుడు. మంద వెంకటేశ్వర్లు

-మంద రాకేష్ చిత్రపటానికి నివాళులర్పించిన వాసిరెడ్డి మురళి

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 8 (తెలంగాణ పత్రిక )

కొత్తగూడెం ( ) భద్రాద్రి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్న మంద వెంకటేశ్వర్లు కుమారుడు మంద రాకేష్ 2 సంవత్సరాల క్రితం మరణించగా కుమారుడి జ్ఞాపకార్థం చుంచుపల్లి మండలం విద్యానగర్ పంచాయతీలో పనిచేస్తున్న 26 మంది పారిశుధ్య కార్మికులకు బియ్యం బస్తాలను సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, సిపిఐ నాయకులు జలీల్ పాషా, భవాని ప్రసాద్ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి



మాట్లాడుతు కనీస వేతనాలు రానప్పటికీ తమ ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా పంచాయతీని ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికుల కష్టాలను తెలుసుకుని కుమారుడి జ్ఞాపకార్థంగా ప్రతి ఒక్కరికి బియ్యం బస్తాలను అందిచడాన్ని అభినందిస్తు మంద రాకేష్ చిత్రపటానికి నివాళులర్పించి వారికి కుటుంబానికి మనోధైర్యం



చెప్పారు. తన కుమారుడి అలోచనలకు అనుగుణంగా ప్రతి సంవత్సరం పేదలకు లబ్ది చేకూరె కార్యక్రమాలు చేస్తామని మంద వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మంద సుజాత, మంద గణేష్, గోపి చందర్, రియల్ ఎస్టేట్ పాషా, పంచాయతీ సిబ్బంది అమర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001.

# ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాల అమలుకు యత్నం

**-బీహార్లో ఓటర్ల జాబితా ప్రక్షాళన వెనుక కుట్ర**
**-దేవరుప్పులలో సిపిఎం నిరసన**

**దేవరుప్పుల, ఆగస్టు 8 (తెలంగాణ పత్రిక):**

బీహార్ లో ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాల అమలుకు కుట్ర జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద మండల సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరుగగా రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా తొలగించిన 65 లక్షల ఓట్లలో ప్రతిపక్షాలు, మైనార్టీ ఓట్లను తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. బీహార్ లో ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరుతో ఆర్ఎస్ఎస్ మతతత్వ సిద్ధాంతాలను అమలు చేయడానికి బిజెపి ప్రయత్నిస్తుందన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఇప్పుడు ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరుతో మరోసారి కుట్రకు పాల్పడుతుందని బీహార్ లో జరుగుతున్న ఈ కుట్ర రేపు దేశం మొత్తం వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. ప్రధానంగా బీహార్ లో ఎస్సీ నియోజకవర్గాలు అధికంగా ఉన్న ఓట్లు తొలగించారని, మళ్లీ ఇండియా కూటమి గెలవడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంతో ప్రస్తుతం బడుగులకు కలుగుతున్న కొద్దిపాటి ప్రయోజనం కూడా అందకుండా చేయాలని చూస్తుందన్నారు. బిజెపి సిద్ధాంతాలతో బడుగులకు ఉద్యోగ, ఆర్థిక ప్రయోజనాలు



దూరమయ్యే ప్రమాదం ఏర్పడనుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి, మండల నాయకులు కాసర్ల యాదవ రెడ్డి, రెడ్డి రాజుల నారాయణ, చింత మైసయ్య, గడ్డం యాదగిరి, జాటోతు శ్రీను, బట్ట యాదగిరి, శక్రూ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ నాల్గవ మహాసభ

**-భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయండి,**
**-జిల్లా కార్యవర్గ సభ్యులు సిపిఐ రామకృష్ణ,**

**శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక ఆగస్టు 8,**

తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు ఈనెల 19 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ గాజులరామారంలో జరుగు మహాసభల గోడపత్రికను ఈరోజు శేర్లింగంపల్లి సిపిఐ పార్టీ. కార్యాలయంలో మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేసిన జిల్లా కార్యవర్గ సభ్యులు సిపిఐ రామకృష్ణ.. భారతదేశా స్వాతంత్రం ఉద్యమంలో. నేటి తెలంగాణ ఉద్యమంలో. ఎంతోమంది కమ్యూనిస్టులు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడినారు.. ప్రజా సమస్యలు ఉన్నంతవరకు కమ్యూనిస్టు



పార్టీ ఉంటుంది. దేశంలోనే 100 సంవత్సరాల నిండిన పార్టీ ఏదైనా ఉంది అంటే. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఒకటే తెలంగాణ. లో నిజాం సర్కారుకు వ్యతిరేకంగా పోరాడిన పార్టీ సిపిఐ. వందల ఎకరాలు భూములు పంచి తెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేయుట కొరకు కమ్యూనిస్టులు ఎంతో క్రియాశీలమైన పోరాటాలు నిర్వహించినారు దాని ఫలితమే ఈరోజు తెలంగాణ ప్రాంతం భారత దేశంలో విలీనమైనది . తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు. రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయాలు చేయబోతోంది రాష్ట్ర ప్రజలకు కావలసిన హక్కుల కోసం వాటి పరిష్కార కోసం ఉద్యమ ప్రణాళిక చేయబోతుంది ఈ మహాసభలను విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కె చందు యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం సహాయ కార్యదర్శి. కే సుధాకర్ మండల నాయకులు తుపాకుల రాములు ఎస్ నారాయణ సురేష్ ముదిరాజ్. రఘు భాస్కర్ ఎం వెంకటేష్ కే కాసి0 మహిళా కామ్రేడ్ సురేఖ ఏఐఎస్ఎఫ్ నాయకులు నితీష్ తేజ దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు,

# తొగర్రాయి గ్రామంలో ఉన్న దేవాలయంలో భారీ వరద నీరు

**కోదాడ : ఆగస్టు 08 ( తెలంగాణ పత్రిక )**



శ్రీ సంతాన వేణుగోపాలస్వామి శివాలయంలో భారీ వరద నీరు గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయం శివాలయంలో వరద నీరు చేరి ఆలయాలు నీటమునిగాయి. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ అమర నాయిని వెంకటేశ్వరరావు, యాదా శ్రీనివాసరావు లు మాట్లాడుతూ. ఈ దేవాలయాలను పున నిర్మాణానికి ప్రభుత్వ సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ విధంగా ప్రతి ఏటా భారీ వర్షాలతో గర్భగుడిలో వరదచేరి పూజలు చేయలేని పరిస్థితి నెలకొంటుంది కావున ఆలయ అభివృద్ధి పున నిర్మాణానికి ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల సహాయ సహకారాలు అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెండు ఆలయాల కమిటీ ట్రస్ట్ సభ్యులు గ్రామ ప్రజలు గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితర నాయకులు పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ జిల్లాలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం

**తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వరలక్ష్మి వ్రతాన్ని శుక్రవారం మహిళలు సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేసి కుంకుమార్చన చేశారు. అనంతరం మహిళలు ఒకరికొకరు వాయనాలు ఇచ్చుకుంటూ క్షేమయోగాలను తెలుసు కున్నారు. కొందరు మహిళలు దేవుని మందిరాలలో భోజనాలు ఏర్పాటు చేశారు. మిఠాయిలు పంచారు. వరలక్ష్మి వ్రతాన్ని ప్రతి మండలంలో ని మహిళలు భక్తిశ్రద్ధలతో లక్ష్మీదేవిని కొలిచి మొక్కలు తీర్చుకున్నారు .



# జిపి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు

**- జీపి యూనియన్ రాష్ట్ర నాయకులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు**

**దేవరుప్పుల, ఆగస్టు 8 (తెలంగాణ పత్రిక):**

గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని జీపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు పిలుపునిచ్చారు. దేవరుప్పుల మండల కేంద్రంలో శుక్రవారం సిఐటియు మండల అధ్యక్షుడు బస్వ రామచందర్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ %డ%వర్కర్స్ యూనియన్ (సిఐటియు)మండల మహాసభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాపర్తి రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం దగా కోరు విధానాల వల్ల రాష్ట్రంలో వేలాదిమంది గ్రామపంచాయతీ కార్మికులు తీవ్రంగా నష్టపోయారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని భావించి గ్రామపంచాయతీ కార్మికులు కాంగ్రెస్ అధికారంలోకి రావడం కోసం కృషి చేశారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్నా కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను పట్టించుకోవడంలేదని తీవ్రంగా విమర్శించారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాలని ఈ ప్రభుత్వం అమలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానం



రద్దు చేయాలని గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రమాద బీమా 15 లక్షలకు పెంచాలని అన్నారు. గ్రామపంచాయతీ అవసరాల రీత్యా తీసుకున్నటువంటి కార్మికుల అందరికీ వేతనాలు ఇతర కార్మికులకు ఇచ్చిన మాదిరిగానే ఇవ్వాలని, వీరి పేర్లను ఆన్లైన్లో వెంటనే నమోదు చేసేందుకు అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కోరారు. 8 గంటల పనిని 12 గంటలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో 282ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు ఇంటి వెంకటరెడ్డి, పాల్గొని మాట్లాడగా తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న, మండల నాయకులు సోమిరెడ్డి, కరుణాకర్, బెజుగం పరమేష్, వారాల సోమరాజు, గనగాని ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



**సిఐటియు నూతన మండల కమిటీ ఎన్నిక**

జిపి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) నూతన మండల కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సంగీ కరుణాకర్, ప్రధానకార్యదర్శిగా ఎడవెల్లి వెంకటరెడ్డి, కోశాధికారిగా బెజగం పరమేష్, ఉపాధ్యక్షులుగా వారాల సోమరాజు, గనగాని ఉప్పలయ్య, కొంగరి సుధాకర్, ఉత్తపు ఐలయ్య, సహాయ కార్యదర్శులు బానోతు సైదులు, ఉప్పుల ఐలయ్య, కారుపోతుల శంకర్, సట్ల యాదగిరి, సోషల్ మీడియా మండల బాధ్యులుగా జోగు సోమరాజు, చింత నరసింహులు, మహిళా విభాగం బాధ్యులుగా కందుకూరి రమణ, కమిటీ సభ్యులుగా దావుల శ్రీనివాస్, చిలకని రాములు, గుగులోతు రమేష్, బొనగిరి మురళి, మేడ దయాకర్, దరావత్ రమేష్, బట్ట ఎల్లేష్, ఎర్రవెల్లి సోమయ్య, నగేష్, కరుణ, ఎలీషా, ఆరూరి రాజు తోపాటు 29 మందితో మండల కమిటీ ఎన్నికైనట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు వెల్లడించారు.

# లిటిల్ ఫ్లవర్ స్కూల్లో శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు

**ఏన్కూర్ (తెలంగాణ పత్రిక) ఆగస్టు 08**

శ్రావణ శుక్రవారం పర్వదినం సందర్భంగా ఏన్కూర్ మండలంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో శు క్రవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి, పట్టు చీరలతో సుందరంగా అలంకరించారు. అనంతరం నైవేద్యాన్ని సమర్పించి విద్యార్థులందరికీ ప్రసాదం పంపిణీ చేశారు. పాఠశాల కరస్పాండెంట్ వెంకట సాయి మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించడం వలన విద్యార్థులలో భక్తి భావం పెంపొందడంతోపాటు సంస్కృతి, సాంప్రదాయాలు పరిచయమవుతాయని అన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి పండుగను పాఠశాలలో జరుపడం ద్వారా విద్యార్థుల మధ్య ఐక్యమత్యం స్నేహభావం బలపడుతుందని, విద్యార్థులలో సానుకూల దృక్పథం, సాంస్కృతిక చైతన్యం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించిన

**-మాజీ మున్సిపల్ చైర్మన్. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు. కాపు సీతా లక్ష్మి**





**కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 8 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం రామవరంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మీ ఇంట శ్రావణమాసం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.మహాలక్ష్మి అమ్మవారికి, తులసి మాతకు విశిష్ట పూజలు నిర్వహించారు. విశిష్ట పూజల అనంతరం స్థానిక మహిళా ముత్తైదువులకు ఆకు,వక్క, పసుపు ,కుంకుమ, గాజులు పండ్లు పూలతో వాయనాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి కొత్తగూడెం పట్టణ మహిళలకు శ్రావణమాసం వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలు తెలిపారు. హిందూ సంప్రదాయంలో ఎంతో విశిష్టత సంతరించుకున్నటువంటి, ముఖ్యంగా స్త్రీలు ఆచరించే ఒక ముఖ్యమైన వ్రతం వరలక్ష్మీ వ్రతమని,లక్ష్మీదేవిని నిష్టతో, భక్తి శ్రద్ధలతో విశ్వాసంతో పూజిస్తే భోగభాగ్యాలు కలుగుతాయని తెలిపారు.

## దశదినకర్మలో పాల్గొని. నివాళులర్పించిన

**-బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు, కొట్టి వెంకటేశ్వర్లు**

**కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 8 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, వదిన మరియు సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు బలరాం నాయక్, పెద్దమ్మ గారైన మాలోతు కేస్లి, దశ-దిన కర్మ కార్యక్రమాలలో పాల్గొని నివాళులు అర్పించిన, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు..ఈ కార్యక్రమంలో తాండూరు రజాక్, గోనె సురేష్, తంబళ్ల శీను, గుగులోతు కృష్ణ, గడ్డిగుట్ట హుస్సేన్, బోడ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## కరెంటు విషయంలో నిర్లక్ష్యం వద్దు

**కల్లూరు, ఆగస్టు 08 (తెలంగాణ పత్రిక)**

కరెంటు విషయంలో నిర్లక్ష్యం వద్దు అని కల్లూరు విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ పి. వెంకట్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో విద్యుత్ షాక్ పై గ్రామస్తులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పి. వెంకట్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ ఉన్నత స్థాయి అధికారుల ఆదేశానుసారం కల్లూరు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మండలం లోని ఎ.నారాయణపురం గ్రామంలో గృహములలో వస్త్రములు ఎండపెట్టుకునే, ఇతర అవసరముల నిమిత్తమై కట్టుకునే దండెములు ఇనుప తీగతో కట్టటం వలన గృహములోని విద్యుత్ వైరింగ్ తీగలు, ఫ్యాన్లు లేక నీటి మోటర్లు షార్ట్ అయినప్పుడు వాటినుంచి రిటర్న్ విద్యుత్ సరఫరా జరిగి బట్టలు ఎండవేస్తున్న ఇనుపతీగ ద్వారా షాక్ తగిలి ఎంతోమంది మృత్యువాత పడటం జరిగింది. ఇట్టి సంఘటనలను నివారించుటకు, వినియోగదారులకు, ప్రజలకు అవగాన కల్పించి ఇనుపతీగ దండెము స్థానంలో ప్లాస్టిక్ లేక నైలాన్ వైరును దండెము గా కట్టుట వలన ప్రయోజనములపై అవగాహన, చైతన్య పరచు కార్యక్రమము శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో కల్లూరు విద్యుత్ శాఖ సిబ్బంది, నారాయణపురం ప్రజలు పాల్గొనటం జరిగింది.



## ఘనంగా పల్లగాని శ్రీనివాసరావు గౌడ్ జన్మదిన వేడుకలు

**సత్తుపల్లి, ఆగస్టు 08 (తెలంగాణ పత్రిక)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, సరోజనాపురం గ్రామంలో ఎన్సీపీ పార్టీ ఎన్డీయే కూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు నివాసంలో ఎన్సీపీ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లగాని శ్రీనివాసరావు గౌడ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మద్దిశెట్టి సామేలు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా పల్లగాని శ్రీనివాసరావు గౌడ్ మంచి, చెడు అన్ని పరిస్థితులలోనూ నా పక్కన నిలబడి పార్టీకి, ప్రజలకు అహర్నిశలు సేవలందించారు అన్నారు. ఆయన నిబద్ధత, విశ్వసనీయత, త్యాగం ఎన్సీపీ పార్టీకి అమూల్యం అని ప్రశంసించారు. ఈ సందర్భంగా అఖిల భారత దళిత్ యాక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షులు, బీజేపీ నాయకులు డా. చి.నా.రాము, ఎన్సీపీ పార్టీ యువజన జాతీయ ప్రధాన కార్యదర్శి , సెంట్రల్ రైల్వే బోర్డు సభ్యులు (బెంగళూరు) యశ్ పవార్ , అలాగే భారత ప్రభుత్వం రసాయన ఎరువుల మంత్రిత్వశాఖ మాజీ సలహాదారు రామ్‌కుమార్ వాలియా ఫోన్ ద్వారా పల్లగాని శ్రీనివాసరావు గౌడ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



## బేతుపల్లి పెద్ద చెరువు ప్రధాన కాలువ పూడిక మట్టి తొలగింపు చర్యలు

**-పనులను పర్యవేక్షించి పరిశీలించిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్**



**సత్తుపల్లి, ఆగస్టు 08 (తెలంగాణ పత్రిక)**

సత్తుపల్లి మండలం, బేతుపల్లి పెద్ద చెరువు ప్రధాన కాలువలో జేసీబీ ద్వారా పూడిక మట్టి తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పనులను పర్యవేక్షించి పరిశీలించారు. పంట కాలువల శుభ్రత పనులు వేగంగా చేపట్టాలని ఆయన ఆదేశించారు. చివరి ఆయకట్టు రైతులకు సాఫీగా పంట సేద్యానికి నీరందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివా వేణు, కాంగ్రెస్ నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, బాల సత్యనారాయణ, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు..

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి : ఎంపీడీవో



జన్నారం మండల ప్రతినిధి ఆగస్టు 8 (తెలంగాణ పత్రిక)

జన్నారంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల, హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జన్నారం ఎంపీడీవో ఉమర్ షరీఫ్, పొన్కల్ గ్రామపంచాయతీ ఈవో రాహుల్ సూచించారు. శుక్రవారం జన్నారంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల, హాస్టల్ ను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి హాస్టల్ లో ఉన్న వంటశాలను పరిశీలించి నిర్వాహకులకు సూచనలు చేశారు. ఆశ్రమ పాఠశాలలో నిరుపేద ఆదివాసి, గిరిజన విద్యార్థులు చదువుకుంటారని వెల్లడించారు. వారికి మంచి విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, హాస్టల్ నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## కబ్జా భూమిపై స్పందించిన రెవెన్యూ అధికారులు

-616 సర్వే నెంబర్ లోనిది ప్రభుత్వ భూమి
-సర్వే చేసి తేల్చిన సర్వే అధికారులు
-ప్రభుత్వ భూమి లోకి వస్తే సహించేది లేదు: ఆర్ ఐ,సర్వేయర్లు



(తెలంగాణ పత్రిక )జూన్8 ఖమ్మం జిల్లా :

కూసుమంచి ఆగస్టు 8: మండల పరిధిలోని జీల చెరువు రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 616 లో ప్రభుత్వ భూమి ని కబ్జా చేస్తే సహించేది లేదని రెవెన్యూ ఇన్స్పెక్టర్ అన్నారు. శుక్రవారం సర్వేయర్లు ఆర్ ఐ లు ఆ భూమిని పరిశీలించి సర్వే చేశారు. గతంలో జూన్ మాసంలో కబ్జా అయిన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి అనే శీర్షికన వచ్చిన వార్తకు రెవిన్యూ అధికారులు స్పందించారు శుక్రవారం వారు దానిని ప్రభుత్వ భూమి గా గుర్తించారు. ఆ భూమి పక్కల గల 615 సర్వే నెంబర్ లోని ఆ పరిసర ప్రాంతాల వారికి ఫోన్ సమాచారం ద్వారా రైతులకు తెలియజేశారు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని పేర్కొన్నారు. 616 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిలో సెట్ వేసి ఆక్రమించే ప్రయత్నం చేశారని దాని వెంటనే తొలగించాలని లేనిపక్షంలో తామే దానిని తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండలం Ri రాము కూసుమంచి మండల సర్వే వెంకట్, ట్రైనింగ్ సర్వేలు తదితరులు పాల్గొన్నారు

## 'వాగ్దేవి'లో రాఖీ పౌర్ణమి సంబరాలు

చందుర్తి, తెలంగాణ పత్రిక,ఆగస్టు 8:





చందుర్తి మండల కేంద్రం జోగాపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు రాఖీ పండగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రక్షాబంధన్ పండగ సోదర సోదరీమణుల అనుబంధానికి చిహ్నం. ఈ పండగ రోజున సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి అతడి క్షేమాన్ని కోరుకుంటుంది. రాఖీ అనగా రక్షణ బంధం, ఇది అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు జరుపుకునే మహోత్తరమైన పండుగ, చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు రక్షణ బంధం కడుతుంది. అన్నా చెల్లెలు లేదా అక్క తమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకు గాని తమ్మునికి గాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టి ని కట్టడం ఈ పండగ ప్రాధాన్య విశేషం. ఈ విధంగా రాఖీ పండగ ప్రత్యేకత గురించి విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల సిబ్బంది చెబుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజూరి సద్గుణ చారి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రౌడీ మూకలపై చర్యలు తీసుకోని పోలీస్

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక ఆగస్టు 8,






అమాయక జనాలను బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తున్న రౌడీ మూకలపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, గత కొన్ని రోజులుగా కొండాపూర్ డివిజన్, అంజయ్య నగర్ కాలనీ లో నివాసముంటున్న రామకృష్ణ అనే వ్యక్తి ఇంటికి కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు వారి స్థలాన్ని ఖాళీ చేయాలని అతి దారుణంగా కొట్టి బెదిరించి వెళ్లారని ,పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవట్లేదని స్థానిక కాలనీవాసులు రవికుమార్ యాదవ్ దృష్టికి తీసుకురాగా తక్షణమే కాలనీలోని వారి నివాసానికి వెళ్ళి మీరు ఎవరికి భయపడాల్సిన పనిలేదని , మీకు అండగా మేము ఉంటామని ధైర్యం చెప్పి స్థానిక పరిధిలోని సీఐ తో మాట్లాడి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ కార్యక్రమంలో ఆంజనేయులు సాగర్, అరవింద్,మన్యంకొండ,ఆత్మారాం,రాజేందర్,వెంకటేష్, నరసింహ, ప్రవీణ్, రమేష్ మొదలగు వారు పాల్గొన్నారు

## వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆలయంలో పూజలు, గోవులకు పండ్లు తినిపించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్ట్, 8 (తెలంగాణ పత్రిక):



శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకొని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గణపురం మండలంలోని బుద్దారం గ్రామంలో శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని గోశాలలో గోవులకు పండ్లు, ఆకుకూరలు తినిపించి, గోమాత పూజ ప్రాధాన్యతను వివరించారు. "గోపూజ మన సంప్రదాయంలో ముఖ్యమైనది, గోవులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత" అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు భూపాలపల్లి పట్టణం కేంద్రంలో సుభాష్ కాలనీలో గల సింగరేణి కమ్యూనిటీ హాల్ లో జరిగిన పత్తిపాక వెంకటేష్ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. పరకాల మండల కేంద్రంలోనీ మహదేవ్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన గోరి కొత్తపల్లికి చెందిన హింగే శంకర్ రావు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ తిరుగుబాట్లకు ప్రతీక – పండుగ సాయన్న

-శంషాబాద్ బస్టాండ్‌లో ఘనంగా జయంతి వేడుకలు
-ప్రజా పాలనకు పునాదులు వేసిన బహుళజన యోధుడికి ఘన నివాళి

శంషాబాద్, తెలంగాణ పత్రిక:



తెలంగాణ భూభాగంలో ప్రజా తిరుగుబాట్లకు ప్రేరణగా నిలిచిన మహాయోధుడు పండుగ సాయన్న జయంతి శంషాబాద్ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సాయన్న చరిత్రపై వివిధ వక్తలు ప్రసంగించారు.వారు మాట్లాడుతూ, "సాయన్నను కేవలం ధనవంతుల నుంచి దోచుకుని పేదలకు పంచే రాబిన్‌హుడ్‌గా మాత్రమే కాకుండా, నిజాం పాలనను ఎదిరించిన ప్రజా పాలనా దిశలో అడుగులు వేసిన విప్లవ నాయకుడిగా గుర్తించాల్సిన అవసరం ఉంది" అని పేర్కొన్నారు. 1860–1900 మధ్య కాలంలో ఆయన సాగించిన పోరాటం తెలంగాణ భూస్వామ్యాధిపత్య వ్యతిరేక ఉద్యమానికి నిదర్శనమని అన్నారు.నిజాం అధికారి దౌర్జన్యాలకు చుక్కెదురుగాదేశముఖ్‌లు, పటేలు, కరణాలు వంటి ఆధిపత్య వర్గాల దోపిడీకి అడ్డుగోడగా నిలబడి, ప్రజల మద్దతుతో స్వతంత్ర పాలనకు ప్రయత్నించిన నాయకుడు సాయన్న అని గుర్తుచేశారు. ఆధిపత్య వర్గాల కుట్రల వల్ల ఆయన నిజాం అధికారుల చేతిలో మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. "ఈయన వీరగాథలను నేటికీ దర్శనం మొగులయ్య వంటి బిక్షుక కళాకారులు 12 మెట్ల కిన్నెరపై ఆలపిస్తూ, ప్రజల గుండెల్లో ఆయనను చిరస్థాయిగా నిలుపుతున్నారు" అని అన్నారు.కార్యక్రమానికి హాజరైన వారు: ఈ కార్యక్రమానికి శంషాబాద్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మెరుగు సురేష్ ముదిరాజ్, మున్సిపల్ చైర్మన్ బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ నేతృత్వం వహించారు. ప్రధాన అతిథిగా రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బైరమణి మల్లేష్ ముదిరాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాటకరి సిద్దేశ్వర్ ముదిరాజ్, సిద్ధాంతి సంఘం అధ్యక్షుడు బొబ్బిలి కృష్ణయ్య ముదిరాజ్, 17వ వార్డు కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఇతర ప్రముఖులు: మహేందర్, కుందేళ్ల బిక్షపతి, ఆనంద్, మురళి, రాము, బాబి, బండి రమేష్, జరుకుంది శంకర్, మాలి, రాజు సిద్దులు, కన్నా, ఎయిర్‌పోర్ట్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయి నగర్ లో వరద ఉధృతి - భయాందోళనకు గురైన స్థానిక కాలనీవాసులు



-మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు స్పందనతోస్పందించిన మున్సిపల్ అధికారులు
-జెసిబి ల సహాయంతో చెత్తాచెదారాలను తొలగించి వరద ఉధృతి తగ్గుముఖం
-వరద ఉధృతి తగ్గుముఖం ఊపిరందుకున్న కాలనీవాసులు



కోదాడ : ఆగస్టు 08 (తెలంగాణ పత్రిక )

కోదాడ పట్టణంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పెద్ద చెరువు నిండి అలుగు పోయడంతో ఆ వరద కాస్త తమ్మర వాగులో చెరి వరద ఉధృతి ఎక్కువ కావడంతో శిరిడి సాయి నగర్ కాలనీలో చేరి ఇళ్ల మధ్యలో వరద ప్రవహించడంతో కాలనీవాసులు భయాందోళనకు గురయ్యారు. బుధవారం మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు వాగును పరిశీలించి సందర్శించి వాగులో ఉన్న



గుర్రపు డెక్కన్ తొలగించాలని చరవాణిలో మున్సిపల్ అధికారులతో మాట్లాడడం జరిగింది. అంతలోనే గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కాలనీలో వరద చేరడంతో మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు మున్సిపల్ కమిషనర్ సంప్రదించగా స్పందించి మున్సిపల్ అధికారులు జెసిబిల సహాయంతో అడ్డుకట్టగా ఉన్న చెత్తచెదారాలను తొలగించి వరద ఉధృతిని తొలగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెలంగాణ వైద్య విధాన పరిషత్ ను డెరెక్టర్ సెకండరీ హెల్త్ గా త్వరలో అప్ గ్రేడ్ చేస్తాం

-రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా .

తెలంగాణ దినపత్రిక ఆందోల్ నియోజకవర్గం (ఆగస్టు 8)



అసోసియేట్ ప్రొఫెసర్స్ నుండి ప్రొఫెసర్స్ గా పదోన్నతులు కల్పించినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహా కి డాక్టర్ల సంఘం ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో 1690 డాక్టర్ పోస్టుల భర్తీ కీ సానుకూలంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా స్పందించారు .డాక్టర్ల పోస్టుల భర్తీకీ తెలంగాణ మెడికల్ బోర్డు త్వరగా విధివిధానాలు రూపొందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు.డాక్టర్ల ఉద్యోగాల భర్తీలో వయోపరిమితి పెంపు పై నిబంధనలు రూపొందించటానికి కమిటీ నీ నియమిస్తాం. మంత్రి దామోదర్ రాజనర్సింహా . తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో క్యాడర్ స్ట్రెంత్ పెంపు పై కమిషనర్ డా.అజయ్ కుమార్ తో శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా చర్చలు జరిపారు. టిజిజిడిఏ డాక్టర్ల సంఘం ప్రతినిధులతో శనివారం సంగారెడ్డి లోని తన నివాసం లో మంత్రి దామోదర్ రాజనర్సింహా సమావేశం అయ్యారు.డాక్టర్ల సమస్యల పై అసోసియేషన్ ప్రతినిధులు చేసిన విజ్ఞప్తి పై మంత్రి దామోదర్ రాజనర్సింహా సానుకూలంగా స్పందించారు .ఈ సమావేశం లో తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్ల అసోసియేషన్ (టీజిజిడిఏ) అధ్యక్షులు డా. నరహరి , సెక్రెటరి జనరల్ డా.లాలు ప్రసాద్ , డా .రాహుఫ్, డా.వినయ్ కుమార్ , డా.గోపాల్,డా.క్రాంతి .డా . అశోక్,డా.రామ్ సింగ్ లు పాల్గొన్నారు .

## కస్తూరిబా బాలికల హాస్టల్ ను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఆగస్ట్, 8 (తెలంగాణ పత్రిక):



భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండలంలోని కస్తూరిబా బాలికల హాస్టల్ ను ఆకస్మికంగా సందర్శించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు లి.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో స్వయంగా మాట్లాడిన ఎమ్మెల్యే వారి భోజనం, వసతి, విద్యా ప్రమాణాలు,బోధన గుణ నిల్వ వంటి అంశాలపై ప్రతి తరగతి గదులు,కిచెన్ రూమ్, డైనింగ్ రూమ్స్ తిరుగుతు విద్యార్థులను,ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని అన్నారు.విద్యార్థుల మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని అన్నారు.గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో విద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని,విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదు అని,పాఠశాలలో మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేయలేదని విమర్శించారు.పాఠశాలలో కొరతలున్న వసతులు,మౌలిక సదుపాయాలపై స్పందించిన ఆయన, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి అని సూచించారు. భవిష్యత్‌లో ఇలాంటి పాఠశాలల పరిరక్షణపై మరింత శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం హాస్టల్ విద్యార్థినులు ఎమ్మెల్యే కి రాఖీ కట్టారు.ఎమ్మెల్యే విద్యార్థులందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట హాస్టల్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వరలక్ష్మీ వ్రతం అందరింటా సిరుల వరం

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక ఆగస్టు 8,

ప్రజలందరికీ శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం సుజాత నాగేందర్ యాదవ్ నల్లగండ్ల లోని వర్టెక్స్ కింగ్ స్టన్ పార్క్ విల్లాస్ లోని వారి స్వగృహంలో రాగం వారి కుటుంబ సమేతంగా "శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని" విశేషమైన పుష్పలంకరణతో, పండిత శ్రేష్ఠులతో సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వరలక్ష్మి వ్రత వేడుకలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు శ్రీ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న ప్రసాదాలను స్వీకరించి శ్రీ వరలక్ష్మీ మాత కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజలందరిపై శ్రీ వరలక్ష్మీ అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ శ్రీ శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్ , చందానగర్ సీఐ విజయ్ , ఆనంద్ , మాజీ కౌన్సిలర్ సోమదాస్, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు రామ్ మోహన్ రెడ్డి, కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కృష్ణ రెడ్డి, రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, శ్రీనివాస్, బస్వరాజ్, రాగం వారి కుటుంబ సభ్యులు, పలువురు ముఖ్య నాయకులు బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# 42 శాతం బీసీల రిజర్వేషన్ల సాధన కోసం

**-మండల కేంద్రంలో ఈనెల 12న ధర్నా...**
**-బీసీ రిజర్వేషన్లపై బీజేపీ ద్వంద వైఖరి..**
**-బిజెపి రాష్ట్రాల్లో ఒకలా.. తెలంగాణలో మరోలా..!**
**-సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్..**

(తెలంగాణ పత్రిక)జూన్8- కూసుమంచి



రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈనెల 12న మండల కేంద్రంలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పద్మారెడ్డి భవనంలో ఎడవల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కార్యదర్శివర్గ సభ్యుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కులగణన పూర్తి అయిందని దీని ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టగా అన్ని పార్టీల రాజకీయ పార్టీలూ మద్దతు ఇచ్చాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బిసి రిజర్వేషన్ అమల్లో బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ ను అడ్డుకుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సును పంపిస్తే గవర్నర్ జాప్యం చేస్తున్నారని విమర్శించారు. బిజెపి రాష్ట్రాల్లో ఒకలా.. తెలంగాణలో మరోలా....బీసీ రిజర్వేషన్లను బిజెపి పాలిత ప్రాంతాలలో అమలు చేస్తూ ఆ పార్టీ నాయకులు ఇక్కడ అడ్డుకోవడం బిజెపి ద్వంద వైఖరి బయటపడిందని విమర్శించారు.బిసి రిజర్వేషన్లలో ముస్లింలను తొలగించాలని అక్రమ డిమాండ్ ను బిజెపి ముందుకు తీసుకొస్తుందని, కానీ గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, లాంటి బీజేపీ పాలిత రాష్ట్రాలలో ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేస్తూ.. తెలంగాణలో మాత్రం అమలు చేయకూడదని అడ్డు తగడమేంటని ఆయన ప్రశ్నించారు. దీనిపై సామాజిక న్యాయం కోరే శక్తులన్నీ ఆలోచించి, బిసి రిజర్వేషన్లకు అందరూ మద్దతు తెలిపాలని ఆయన పిలుపునిచ్చారు. బిసి 42 శాతం రిజర్వేషన్ అమల్లో కాంగ్రెస్ పార్టీ మిగతా పార్టీని కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) చేపట్టాలన్న ఎన్నికల కమిషన్ ప్రత్యామ్నాయని బిజెపి స్వార్థపూరితంగా ఉపయోగించుకుంటుందని, సవరణ పేరు తో దొంగ ఓట్లను బిజెపి భారీ నేరపూరిత మోసానికి పాల్పడుతుందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారని గుర్తు చేశారు. మహాదేవపుర అసెంబ్లీ నియోజకవర్గంలో 1,00,250 దొంగ ఓట్లు ఉన్నట్లు రుజువైందని, దేశంలో బిజెపి ఇలాంటి మోసాలకు పాల్పడి, ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేసే కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు, బషీరుద్దీన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు శీలం గురుమూర్తి, బిక్కసాని గంగాధర్, కర్ణబాబు,గన్య నాయక్, సోషల్ మీడియా ఇంచార్జ కార్తిక్, పాల్గొన్నారు

# ఒడిస్సా టు తెలుగు రాష్ట్రాలకు అక్రమ గంజా రవాణా అంతర్ రాష్ట్ర నిందితుల అరెస్ట్

**- నిందితుల వద్ద 7.4 కిలోల గంజాయి ని, ఒక కారు, మూడు మోటార్ సైకిళ్ళు, 10 సెల్ ఫోన్ లను స్వాధీనం**
**-జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 8:



అంతర్రాష్ట్ర గంజాయి రవాణా గేటుగాళ్లను అరెస్టు చేసిన మిర్యాలగూడ పోలీసులు.డిఎస్పి రాజశేఖర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం:ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా కు చెందిన భూక్యా హనుమా నాయక్, సింగాల కాటం రాజు,నర్సరావుపేట జిల్లా, కారంపూడి కి చెందిన మద్దూరి చంటి లు గంజాయి,మాదక ద్రవ్యాలకు అలవాటు పడి, వారంతా ఒక గ్రూప్ గా ఏర్పడి వారి జల్సాల కోసం బలిమెల, ఒడిశా రాష్ట్రానికి చెందిన ఆనంద్ గురు వద్ద నుండి గంజాయి ని కొనుగోలు చేసి అధిక ధరకు అమ్ముతున్నారు. ఈ క్రమంలోనే, వీరికి గంజాయి అలవాటు ఉన్న మిర్యాలగూడ కు చెందిన కొందరు వ్యక్తులు పరిచయం కాగా, వారికి కూడా గంజాయి ని బలిమెల నుండి తీసుకొని వచ్చి అమ్ముతున్నారు. వారి నుండి మిర్యాలగూడ వారు గంజాయి ని కొని అధిక ధరలకు ఇతరులకు అమ్ముతున్నారు.ఆగస్టు ఏడవ తేదీన భూక్యా హనుమా నాయక్, సింగాల కాటంరాజు , మద్దూరి చంటి, పోతురాజు లు రెండు గ్రూపులుగా విడిపోయి, మద్దూరి చంటి తన బైకు మీద అందాజ రెండు నుండి రెండున్నర కిలోలతో భూక్యా హనుమా నాయక్ సింగాల కాటంరాజు లు కారులో అందాజ ఐదు నుండి ఐదున్నర కిలోల గంజాయితో మిర్యాలగూడ టౌన్ కు వచ్చి వారి కస్టమర్ల కు అందజేస్తున్నారన్న నమ్మకమైన సమాచారం రాగా వారిని వారి కస్టమర్ల ను పట్టుబడి చేసి వారి వద్ద నుండి 7.4 కిలోల గంజాయి ని, ఒక కారు, మూడు మోటార్ సైకిళ్ళు, 10 సెల్ ఫోన్ లను స్వాధీన పర్చుకోవడం జరిగింది. వీరిపై వివిధ సెక్షన్లపై కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేయనైనది.నేరస్తుల వివరాలు :1.భూక్యా హనుమా నాయక్ పల్నాడు జిల్లా 2.సింగాల కాటం రాజు(28)పల్నాడు జిల్లా 3.ఖానాపురం శరత్ (32)లారీ డ్రైవర్, రామచంద్రగూడెం, మిర్యాలగూడ4.ఎండి. సొహైల్ (25) ఆటో డ్రైవర్, సీతారాంపురం, మిర్యాలగూడ టౌన్ 5.ఎండి.నసీరుద్దీన్ బాబా(29)ఇందిరమ్మ కాలనీ, మిర్యాలగూడ 6.ఎస్.కె సమీర్ (24 )సీతారాంపురం, మిర్యాలగూడ 7.ఎండి సమీర్ (25 )కలెక్షన్ బోయ్,సీతారాంపురం, మిర్యాలగూడ. 8.కుర్ర సందీప్ ( 21) కేశవపురం గ్రామం, మిర్యాలగూడ 9.షేక్ రియాజ్(20) గూడూర్ గ్రామం, మిర్యాలగూడ 10.మహమ్మద్ అర్షత్ అయూబ్(25)మిర్యాలగూడ టౌన్ 11.మహమ్మద్ సలీం అక్తర్ (24)మిర్యాలగూడ టౌన్ 12. మహమ్మద్ జూనైద్ అలీ (26)మిర్యాలగూడ టౌన్,13.షేక్ అఫ్రోజ్ (23 )తాళ్ళగడ్డ, మిర్యాలగూడ టౌన్.పరారీలో ఉన్న నిందితులు:14.మద్దూరి చంటి (26)నర్సరావుపేట ఆంధ్ర ప్రదేశ్ 15.ఆనంద్ గురు,ఒడిశా స్టేట్.నిందితుల నుండి 5.2 కేజీల ఎండు గంజాయి,ఆరు మొబైల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిల్లు,ఒక హ్యుండాయి కారు, స్వాధీనం.మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన మిర్యాలగూడ టూ టౌన్ సిఐ జే. సోమనర్సయ్య, ఎస్సై రాంబాబు ,రూరల్ ఎస్సై లక్ష్మయ్య, హెడ్ కానిస్టేబుల్ ఎస్. యాదగిరి రెడ్డి, కానిస్టేబుల్స్ సూర,బాలకృష్ణ,అక్బర్ పాషా,లక్ష్మయ్య,రాజ శేఖర్,సమాద్, వెంకన్న,మహేశ్,సైదులు,నాగరాజు, రాములు నాయక్ ,సైదా నాయక్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు డీఎస్పీ అభినందించారు.

# లంబాడిజాతి డిమాండ్స్ ను విస్మరిస్తే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై యుద్ధమే

**-రాజేష్ నాయక్.నంగారా భేరి ఎల్ హెచ్ పి ఎస్ .రాష్ట్ర అధ్యక్షులు**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 8 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లంబాడి హక్కుల పోరాట సమితి ( నంగరా భేరి) రాష్ట్ర వర్కింగ్ ప్రభాస్ రాథోడ్. సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్ మాట్లాడుతూ, ఈరోజు నంగారాభేరి చేస్తున్న ఈక్రింది డిమాండ్లపై తెలంగాణ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో ఆగస్టు 24, 2025 న ఛలో ఇందిరా పార్క్, హైదరాబాద్ వేదికగా ఉద్యమ కార్యాచరణ ఉంటుందని, ఇది ప్రభుత్వాలపై ప్రజాస్వామిక యుద్ధం ప్రకటిస్తున్నామని హెచ్చరించారు.

ప్రధాన డిమాండ్స్:

1. తండాల గ్రామపంచాయతీలను- రెవెన్యూ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలి, తండాల అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలి. 2. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన, కులగణనలో ఎస్టి, లంబాడి జనాభాను బహిర్గతం చెయ్యాలి. 3. ఎస్ టి.లు సాగు,చేస్తున్నా లావుణి, సీలింగ్,పోడు భూములకు శాశ్వతంగా పూర్తి హక్కులతో అసెంబ్లీ లో చట్టం చేసి పట్టాలు ఇవ్వాలి. 4. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100% శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చెయ్యాలి. 5. ఎస్సీ ఎస్టీ,టీ ప్రైడ్ ఇండస్ట్రియల్ అండ్ కామర్స్ అనే పథకం ద్వారా గిరిజన సోదరులకు వివిధ రకాల వాహనాల పై సబ్సిడీ ఇస్తామని చెప్పి, ఇప్పటివరకు సబ్సిడీ విడుదల చెయ్యలేదు, నిలిపి వేసిన సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చెయ్యాలి. 6. కేంద్ర ప్రభుత్వం ఎమ్మెల్యే, ఎంపీ,ల స్థానాలు పెంచే పునర్విభజన లో రాష్ట్ర జనాభా యూనిట్ కాకుండా,జిల్లా జనాభా యూనిట్ ఆధారంగా ఎస్ టి. లకు ఎమ్మెల్యే, ఎంపీ,రిజర్వేషన్ సీట్లు కేటాయించాలి, 7. ఎస్ టి.రిజర్వేషన్ ను, కేంద్ర ప్రభుత్వం 7.5% శాతం ను పెరిగిన జనాభా ఆధారంగా 14 % శాతనికి పెంచాలి. 8. ఎస్ టి.లంబాడి గోర్ బోలి బాషను అధికారికంగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం 8వ షెడ్యూల్ లో చేర్చాలి. 9. బంజారా హిల్స్ లోని బంజారా భవన్ ను వెంటనే బంజారాల కార్యక్రమాలకు ఉచితంగా కేటాయించాలి. ఈ కార్యక్రమలో అరుణ్ నాయక్.రవి నాయక్, శ్రీనివాస్, వినోద్,మోహన్,సుభాష్ శ్రీరామ్ రాజు నారాయణ రమేష్,విజయ్, గణేష్,లక్ష్మణ్,రాహుల్,గోర్ సేన నాయకులు, బానోత్ రాజు, జైపాల్, నందు కుషాల్ నాయక్. ప్రసాద్ నాయక్. తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థికి ఆర్థిక సాయం

తెలంగాణ పత్రిక ఆగస్టు 8 ఖమ్మం స్టాపర్/ వైరా




వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీటెక్ రెండో సంవత్సరం హైదరాబాద్ హిందూ కాలేజీలో డేటా సైన్స్ చదువుతున్న ఏన్కూర్ కు చెందిన నిరుపేద విద్యార్థి కారుమంచి వినయ్ కు రూ 10.000 లను ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ చేతుల మీదుగా శుక్రవారం గుట్టబడి స్కూల్ నందు లయన్స్ సభ్యుల మధ్య అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావు ఎల్ సి ఎఫ్ ఐ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

ఏన్కూర్ (తెలంగాణ పత్రిక) ఆగస్టు 08



మండల విద్యాధికారి షేక్ రహీంబి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యుత్ తో పాటు వసతి సౌకర్యాలు సీసీ కెమెరాలు విద్యార్థులకు పరిశు భ్రమైన ఆహారం,మరుగుదొడ్లు వారికి అందించాలని , ప్రభుత్వ పాఠశాలలో అందరు విద్యార్థులు చదువుకునే అవకాశాన్ని కల్పించాలని భద్రతండ పాఠశాలలో గతంలో 3 విద్యార్థులు చదువుతున్నారు ప్రస్తుతం నేను వచ్చాక 30 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. మరియు రాజుపాలెం పాఠశాల గత మూడు సంవత్సరాలుగా మూత పడి ఉన్న పాఠశాలను తిరిగి ఓపెన్ చేసాము కొత్త మేడిపల్లి పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు స్కూల్ యూనిఫాంలో ఇవ్వడం జరిగింది. నేను హెడ్ మాస్టర్ గా పనిచేసిన తుమ్మలపేట పాఠశాలలో కూడా మెరుగైన విద్య వసతి పరిశుభ్రమైన ఆహారం మరుగుదొడ్లు మరి ఇతరత్రా సౌకర్యాలు కూడా కల్పించడం జరిగింది అన్ని పాఠశాలలో కూడా ఇదేవిధంగా సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి

**- అక్కెనపల్లి మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ప్రధానాచార్యుడు మంద జానయ్య**

నంగునూరు, ఆగస్టు 08 (తెలంగాణ పత్రిక):



విద్యార్థులు క్రమశిక్షణతో భవిష్యత్తు ప్రణాళికలను రచించుకుని అందుకు అనుగుణంగా చదువుకోవాలని అక్కెనపల్లి తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ప్రధానాచార్యుడు మంద జానయ్య అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లిలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఫ్రెషర్స్ పార్టీతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యుడు మంద జానయ్య మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ఇంటర్మీడియట్ కీలకమని చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల జీవిత లక్ష్యాన్ని నిర్ణయిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని కోరారు. కళాశాలలో అనుభవం, అంకిత భావం అధ్యాపకులు అందుబాటులో వున్నారని, వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, రజిని, పవన్ కుమార్, నర్సయ్య ,రవి, శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి విద్యతో పాటుగా క్రమశిక్షణ అవసరమని చెప్పారు. వినయం లేని విద్య పరిమళం లేని పువ్వు లాంటిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

# బీజేపీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**- టీబీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్08తెలంగాణ పత్రిక :



తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బాంబు పేల్చారు.బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు.ఆఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు.ఆఎమ్మెల్యేలు మా పార్టీలో చేరే తేదీలు సైతం తెలియజేస్తామని చెప్పారు.శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశ ముందన్నారు. ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు.బీజేపీలో చేరికలకు ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలా పార్టీలో చేరే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు.ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగిస్తేనే అసలు దోషులు బయటకు వస్తారని ఆయన అభిప్రాయ పడ్డారు.ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం లేదన్నారు. అయితే ఓటర్ల జాబితా అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అయన అసహనానికి పరాకాష్టగా తెలంగాణ బీజేపీ చీఫ్ అభివర్ణించారు.బీసీల మీద ప్రేమ సీఎం రేవంత్ రెడ్డికి కొత్తగా వచ్చిందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.. దీంతో రాంచందర్రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి..

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

తుర్కపల్లి, ఆగస్టు 8 (తెలంగాణ పత్రిక)





రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మూడు చింతలపల్లి మండలం కొల్తూరు గ్రామంలో జరిగినది .వివరాల్లోకి వెళితే తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన పర్వతం రాజు రోజూ మాదిరిగానే ద్విచక్ర వాహనంపై గ్రామం నుండి యాడారం తుర్కపల్లి కి కంపెనీకి పని నిమిత్తం వెళ్తున్న తరుణంలో కొల్తూరు గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు .రాజు మృతి చెందడంతో వాసాలమర్రి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఐ జే యు జాతీయ కౌన్సిల్ సభ్యులకు జిల్లా ఉపాధ్యక్షులు బాబురావు శుభాకాంక్షలు



(తెలంగాణ పత్రిక ఆగస్టు 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఇండియన్ జర్నలిస్టు యూనియన్ ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులుగాఏకీగ్రీవంగా ఎన్నికైన టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ,యూనియన్ సీనియర్ నాయకులు నలజాల వెంకటరావు లకు యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మోటపోతుల బాబురావు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.శుక్రవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో కన్నుల పండుగగాఎన్నికైన జాతీయ కౌన్సిల్ సభ్యులకు జరిగిన అభినందన కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి మైసా పాపారావులు ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు మోటపోతుల బాబురావు పుష్పగుచ్ఛం అందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర జిల్లా జర్నలిస్టు నేతలు పాల్గొన్నారు.

# మాళోత్ కేస్లీ గారికి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు







ఏన్కూర్ (తెలంగాణ పత్రిక) ఆగస్టు 08

వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ గారి వదిన మాళోత్ కేస్లీ గారు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సందర్భంగా, కారుకొండ సమీపంలోని శ్రీనిధి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన దశదిన కార్యక్రమంలో ఏన్కూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఆమె చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గారిని కలిశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు,వేముల కృష్ణ ప్రసాద్,మేడా ధర్మారావు, భూక్య లాలూ నాయక్,మాలోత్ నరసింహారావు,తాళ్లూరు నవీన్, మొగిలి నాగరాజు, సేవ్య నాయక్, నల్లమల శివకుమార్, పంతగాని నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఆత్మకు శాంతి చేకూరాలి

## బదిలీపై వెళ్తున్న ఏ పీ ఎం కు ఘన సన్మానం

తెలంగాణ పత్రిక ఆగష్టు 08



పుల్కల్ మండలంలో గత పది సంవత్సరాలుగా ఐకెపి ఎపిఎంగా ఇప్పటివరకు విధులు నిర్వహించిన శివలక్ష్మి ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఏపీఎంల బదిలీల్లో భాగంగా శివలక్ష్మి కంది మండలానికి బదిలీ కావడం జరిగింది పుల్కల్ మండలం నుండి రిలీఫ్ అవుతున్న సందర్భంగా మండల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో మండల సమైక్య పాలకవర్గం సభ్యులు సీసీలు అన్ని గ్రామ సంఘాల వివో ఏలు హాజరయ్యారు, అనంతరం బదిలీపై వెళుతున్న ఏపిఎం శివలక్ష్మి గారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఇక్కడ పని చేసి అక్క చెల్లెలుగా, అక్క తమ్ముళ్లుగా ఎంతో సంతోషంగా ఓ కుటుంబంల కలిసిమెలిసి ఉన్నామని ఈరోజు విడిపోతున్నందుకు నాకు చాలా బాధ కలిగించిందని ఇప్పటికే కాదు ఎక్కడ పోయినా మీరు చేసిన కృషిని మర్చిపోనని అందరూ ఒక కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి ఉండాలని ఎప్పటికైనా బదిలీలు సర్వసాధారణమై నని అన్నారు,వట్పల్లి మండలం నుండి నూతన పుల్కల్ ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ కు సీసీలు మండల సమైక్య పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు ,ఈ కార్యక్రమంలో సీసీలు శ్రావణ్ కుమార్, చంద్రశేఖర్, వీరేశం, అనంతరం, అకౌంటెంట్ కల్పన, అన్ని గ్రామాల పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు,

## తల్లిపాలకు బిడ్డకు ఆరోగ్యం

**- అంగన్వాడి సూపర్వైజర్ స్వరూప**

నంగునూరు, ఆగస్టు 08 (తెలంగాణ పత్రిక):



తల్లిపాలతో బిడ్డకు ఆరోగ్యం లభిస్తుందని అంగన్వాడి సూపర్వైజర్ స్వరూప అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం సిద్దన్నపేటలోని అంగన్వాడీ కేంద్రాలలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వరూప ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలను వారం రోజులపాటు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్య క్రమం ముఖ్యఉద్దేశం అని ఆమె చెప్పారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు తాగించకూడదని తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోనే తల్లియొక్క పసుపు రంగు చిక్కటి పాలు (ముర్రుపాలు) అమృతం లాంటివని ఆమె పేర్కొన్నారు. వీటి ద్వారా బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయని తెలిపారు. తల్లిపాలు బిడ్డ శరీరానికి, మెదడు కూడా పోషణను ఇస్తుందన్నారు. తల్లి పాలలో వున్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలల్లో వుండవని స్పష్టం చేశారు. మరి ముఖ్యంగా తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడుతుందని ఆమె చెప్పారు. ఆరు నెలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కత్తుల భవాని, కాచగోని లావణ్య, ఆశావర్కర్లు చంద్రకళ, మమత, తల్లులు, గర్భవతులు, బాలింతలు తదితులున్నారు.

## చిట్యాల మండల కేంద్రం లో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఆగస్ట్, 8 (తెలంగాణ పత్రిక):




చిట్యాలలో అగ్నిమాపక కేంద్రం మంజూరు అయినా ప్రారంభం చేయడంలో,అధికారులుపూర్తిగా విఫలం అయ్యారని సిపిఐ ఎంల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్నఅగ్నిమాపక కేంద్రం టేకుమట్ల చిట్యాల, మొగుళ్లపల్లి మండలాలకు సుమారు 50 కిలోమీటర్ల దూరం ఉందని, సుదూర దూరం ఉందని అగ్నమాపక శకటం వచ్చే సరికి ఈ మూడు మండలాల్లో ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే భారీ నష్టం జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.టేకుమట్ల మండల కేంద్రంలోని మారుతి ఫ్యాషన్స్ ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరుగగా,సుమారు 2గంటలకు అగ్నిమాపక శకటం వచ్చిందని,చిట్యాలలో ఉంటే సకాలంలో వచ్చి ఉండేదని, అంత భారీ నష్టం జరుగకపోయేదని అన్నారు. ఇకనైనా , అధికారులు స్పందించి చిట్యాలలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## సింగూర్ లో చాపల వేపుడు కాలకాలం

తెలంగాణ పత్రిక అందోల్ ఆగస్టు 08



పుల్కల్ మండలం లోని సింగూరు ప్రాజెక్ట్ వద్ద నాణ్యత లేని చేపల వేపుడు కలకలం సృష్టించింది సింగూరు ప్రాజెక్ట్ వద్ద మాసాలా ఫిష్ ఫేమస్. అయితే, అక్కడి ఓ దుకాణంలో పాడైపోయిన చేపలతో వేపుడు చేస్తుండటాన్ని గుర్తించిన యువకులు యజమానితో వాగ్వాదానికి దిగారు. సమస్య పరిష్కరించలేని యజమానిపై ఆగ్రహంతో వారు అధికారులను సంప్రదించి అన్ని దుకాణాల్లో ఆహార తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు. ఎప్పటికైనా ఆఫీకారులు ద్రుష్టి సరించి ఇలాంటి వ్యాపారస్తుల పై చర్య తీస్కుకోవాలని. సింగూర్ ప్రాజెక్ట్ ను చూసేందుకు వచ్చిన పర్యాటకులు పాపోతున్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్



పెబ్బేర్:

పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో నిర్మిస్తున్న నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ పనులను టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ పనులను నాణ్యతగా ఉండేటట్లు పనులు చేపట్టాలని అన్నారు ప్రెస్ క్లబ్ భవనానికి స్థలాన్ని నిర్మాణ నిధులను కేటాయించిన వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు మాధవరావు, ప్రధాన కార్యదర్శి రాజు, కోశాధికారి మన్యం, జాతీయ కౌన్సిల్ మెంబర్ శ్రీనివాసులు, రాము, నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్ కుమార్, బాల్ రాజు, పరశురాం, అతీఖ్ పాషా, నాగరాములు, బలపాల రమేష్, వెంకటేశ్వర గౌడ్, బాలరాజు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రావమ్మా వరలక్ష్మి..!





**-మెట్టుపల్లిలో ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతం**
**-వరలక్ష్మీ వ్రతం అష్టలక్ష్ములను పూజించినంత ఫలితం**
**- భక్తాంజనేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు పెండెం రాజేందర్**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్ట్, 8 (తెలంగాణ పత్రిక):

శ్రావణ శుక్రవారం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మెట్టుపల్లి గ్రామంలో భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గ్రామంలోని మహిళలంతా సామూహికంగా, అష్టా ఉత్తర శతనామాలతో..శాస్త్రీయంగా వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పురోహితులు కలకుంట్ల రంగాచార్యులు, కార్తికాచార్యులు, దేవాలయ అర్చకులు తుమ్మ కృష్ణమూర్తిలు వరలక్ష్మీ వ్రతం కథ విశేషాన్ని భక్తులకు బోధించారు. అనంతరం భక్తాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పెండెం రాజేందర్ మహిళలు, భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. వరలక్ష్మి వ్రతం అనేది హిందూ సాంప్రదాయంలో స్త్రీలు ఆచరించే ఒక ముఖ్యమైన వ్రతం అన్నారు. శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు ఈ వ్రతాన్ని జరుపుకుంటారన్నారు. ఈ వ్రతం చేయడం వల్ల అష్టలక్ష్ములను పూజించినంత ఫలితం లభిస్తుందన్నారు. ఈ వ్రతం ద్వారా లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకొని అష్టైశ్వర్యాలు ( ధనం, ధాన్యం, ధైర్యం, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి ) పొందవచ్చన్నారు. వరలక్ష్మి వ్రతం చరిత్ర, ప్రాముఖ్యతను వివరిస్తూ..స్కంద పురాణం ప్రకారం..వరలక్ష్మి వ్రతం గురించి పరమేశ్వరుడు-పార్వతీ దేవికి చెప్పిన విధానాన్ని వివరించాడు. ఈ వ్రతం స్త్రీలు తమ కుటుంబ శ్రేయస్సు, భర్త ఆరోగ్యం, సుమంగళిగా ఉండాలని కోరుకుంటూ ఆచరిస్తారన్నారు. ఈ వ్రతం వెనుక ఒక కథ కూడా ఉందన్నారు. పూర్వకాలంలో మగధ దేశంలో కుండిన అనే పట్టణంలో చారుమతి అనే ఉత్తమ గుణాలు కలిగిన మహిళ ఉండేదని, ఆమె భర్త, అత్తమామల పట్ల గౌరవంతో, అత్యంత భక్తితో లక్ష్మీదేవిని పూజించేదని, ఒకరోజు లక్ష్మీదేవి ఆమె కలలో కనిపించి..శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున తనను పూజిస్తే కోరిన వరాలు ఇస్తానని చెప్పినట్లు..చారుమతి తన కలను తన కుటుంబ సభ్యులకు చెప్పి లక్ష్మీదేవి చెప్పిన విధంగా వ్రతం ఆచరించిందన్నారు. ఈ వ్రతం కారణంగా చారుమతితో పాటు పూజలో పాల్గొన్న ఇతర మహిళలకు కూడా సిరిసంపదలు, సుఖసంతోషాలు లభించాయన్నారు. అప్పటినుండి ఈ వ్రతం ప్రాచుర్యంలోకి వచ్చిందని పురాణాలు చెబుతున్నాయన్నారు. వరలక్ష్మీ వ్రతాన్ని ఎలా చేయాలో స్పష్టతనిచ్చారు. వరలక్ష్మీ వ్రతం ఆచరించడానికి ఎలాంటి కఠినమైన నియమాలు అవసరం లేవని, కేవలం శుభ్రమైన మనస్సు, భక్తి శ్రద్ధలు ఉంటే చాలన్నారు. వ్రతం రోజున ఉదయాన్నే తల స్నానం చేసి..ఇంటిని శుభ్రం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పూజ గదిని గంగాజలంతో శుద్ధి చేసుకోవాలని, పూజ గదిలో ఒక మండపాన్ని ఏర్పాటు చేసి..దానిపై బియ్యం పిండితో ముగ్గు వేసి..కలశం పెట్టాలన్నారు. కలశం మీద కొబ్బరికాయను పెట్టి అమ్మవారి ముఖాన్ని అలంకరించాలన్నారు. షోడశోపచార పూజ (16 రకాల పూజలు ) చేయాలన్నారు. పూలతో..పసుపు కుంకుమతో పూజించి..వరలక్ష్మి అష్టోత్తర శతనామావళిని చదవాలన్నారు. తోర పూజ: ఐదు లేదా తొమ్మిది పోగుల దారానికి పసుపు రాసి, దానికి పూలు కట్టి ముడులు వేయాలని, ఈ తోరాన్ని పూజ చేసి, వ్రతం పూర్తయిన తర్వాత చేతికి కట్టుకోవాలన్నారు. నైవేద్యం: లక్ష్మీదేవికి ఇష్టమైన పదార్థాలను నైవేద్యంగా సమర్పించాలన్నారు. అందులో అరిసెలు, పులిహోర, పాయసం, వడపప్పు పానకం వంటివి ముఖ్యమైనవన్నారు. వాయనం: వ్రతం పూర్తయిన తర్వాత ముత్తైదువులకు తాంబూలం, పసుపు, కుంకుమ, ప్రసాదంతో పాటు కానుకలు ఇచ్చి ఆశీస్సులు తీసుకోవాలన్నారు. ఈ వ్రత కథను చదవడం లేదా వినడం ద్వారా కూడా వ్రతం పూర్తి ఫలితం లభిస్తుందన్నారు. ఈ పండుగ మనకు సంతోషం, సంపద, ఆరోగ్యాన్ని అందిస్తుందన్నారు. ఈ దేవాలయ కమిటీ గౌరవ సభ్యులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, యార సమ్మయ్య, కాసిడి ప్రభాకర్ రెడ్డి, దేవాలయం సేవకులు రామచంద్రం దంపతులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సుజాతనగర్‌లో, రోడ్డుకు ఇరువైపులా షాపులు, వాహనాల రద్దీతో ప్రజలకు ఇబ్బందులు

**-చూసి సున్నట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు.**
**-వీడియో తీస్తున్న రిపోర్టర్‌పై బెల్ట్ షాప్ యజమానీ వాగ్వాదం**
**-రోడ్డు పై షాపుల్ని తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 8 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలోని ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్యలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా వరుసగా ఏర్పాటైన షాపులు, వాటి ముందు నిలిపిన వాహనాలు రాకపోకలకు పెద్ద ఆటంకం కలిగిస్తున్నాయి. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సిక్స్,అవర్స్‌లో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోవడం సాధారణమైపోయింది. రిపోర్టర్ పరిశీలనలో ఉద్రిక్తత సమస్యపై స్థానిక మీడియా ప్రతినిధి ప్రత్యక్షంగా పరిశీలన జరిపి వీడియో తీస్తుండగా, అక్కడ ఉన్న బెల్ట్ షాప్ యజమాని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. "వీడియో తీయొద్దు" అంటూ వాగ్వాదానికి దిగారు. రిపోర్టర్‌కు అడ్డుపడుతూ చిత్రీకరణ ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. వ్యాపారుల వాదన,తమ షాపుల ముందు వాహనాలు ఆపడం కస్టమర్ల సౌకర్యం కోసం మాత్రమేనని కొంతమంది వ్యాపారులు చెప్పారు. "ప్రభుత్వం పార్కింగ్ సౌకర్యం కల్పిస్తే మేము సహకరిస్తాం" అని కొందరు పేర్కొన్నారు. అయితే మరికొందరు "ఇది సంవత్సరాలుగా అలానే ఉంది, ఇప్పుడు కొత్తగా సమస్య చేయడం ఎందుకు?" అంటూ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించారు. ప్రజల ఆవేదన,స్థానికులు మాత్రం ట్రాఫిక్ ఇబ్బందులు తీరాలంటే రహదారిపై ఆక్రమణలు తొలగించాలని, వాహనాలు నిలిపే విధానాన్ని కట్టుదిట్టంగా నియంత్రించాలని, ట్రాఫిక్ పోలీసులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని డిమాండ్ చేస్తున్నారు,అధికారులు ఈ సమస్యపై వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటారా లేదా అనేది చూడాలి.

## పాత కక్షలతోనే వృద్ధురాలి హత్య 24 గంటల్లోనే మిస్టరీ ఛేదించిన పోలీసులు

**-వివరాలు వెల్లడించిన డీఎస్పీ రఘుచందర్**

కొడిమ్యాల, ఆగస్టు 08:(తెలంగాణ పత్రిక)




కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో జరిగిన వృద్ధురాలు ప్రేమలత హత్య మిస్టరీను పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. ఈ ఘటన వెనుక పాత కక్షలే కారణమని, హత్యను వరసకు అల్లుడు సురభి రఘునందన్ చేసినట్లు పోలీసులు నిర్ధారించారు.ఈ వివరాలను డీఎస్పీ రఘుచందర్ గురువారం మీడియాకు వెల్లడించారు.కొడిమ్యాల ఫ్యాక్స్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు మెన్నేని రాజనర్సింగారావు తల్లి ప్రేమలత (వృద్ధురాలు),స్వగ్రామమైన నాచుపల్లిలో ఒంటరిగా జీవిస్తున్నట్టు అధికారులు తెలిపారు.కొన్ని సంవత్సరాల క్రితం ప్రేమలత,ఆమె అల్లుడు రఘునందన్ మధ్య కుటుంబ వివాదాలు చోటు చేసుకున్నాయి.అప్పట్లో పెద్దల సమక్షంలో జరిగిన పంచాయతీలో రఘునందన్ క్షమాపణ చెప్పాడు.అయినా,అప్పటి సంఘటనలను మనసులో పెట్టుకున్న అతడు మారిన సమయంలో ప్రేమలతపై కక్ష తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు.ఈ క్రమంలో,ఇటీవల ప్రేమలత ఆర్ టి సీ.బస్ ఎక్కి జగిత్యాల నుంచి నాచుపల్లికి వచ్చిన సమయంలో ఇద్దరి మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది.ఆ కోపంలో రఘునందన్ ఆమెను కర్రతో తీవ్రంగా కొట్టి హత్య చేశాడు.అనంతరం మృతదేహాన్ని ఈడ్చుకుంటూ తీసుకెళ్లి ఇంటి సమీపంలోని పాత బావిలో పడేశాడు.దాడి జరుగుతున్న సమయంలో ప్రేమలత ఒక ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించినట్టు తెలుస్తోంది. ఆ ఫోన్ కాల్ ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టి, సమగ్రంగా ఆధారాలు సేకరించి నిందితుడిని అరెస్ట్ చేశారు.ప్రస్తుతం అతనిపై హత్య కేసు నమోదు చేసి, విచారణ కొనసాగిస్తున్నారు.

## రాఖీ పౌర్ణమి పండగకు ముస్తాబైన దోమకొండ మార్కండేయ మందిరం

కామారెడ్డి ,ఆగస్టు 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని శ్రీ పద్మశాలి మార్కండేయ మందిరంలో ప్రతి ఏటా వైభవంగా జరిగే నూలు పున్నమి మహోత్సవ కార్యక్రమాలు ఈసారి సైతం ఘనంగా జరుపుటకు ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పూర్తి చేశారు శనివారం జరిగే నూలు పున్నమి మహోత్సవం బద్రావతి భవనారుశీల కళ్యాణం మహోత్సవం కార్యక్రమాల కోసం ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు పువ్వులతో అలంకరించారు శనివారం ఉదయం ఏడు గంటలకు భక్తులందరూ కుంభాభిషేకం కోసం భజనలతో కుడి చెరువుకు వెళ్లి భక్తి పాటలతో బిందెలతో నీటిని తీసుకొచ్చి శివపార్వతులకు కుంబాభిషేకం నిర్వహిస్తారు అనంతరం 8 గంటలకు గణపతి పూజ అఖండ దీపారాధన 9 గంటలకు ధ్వజారోహణం అనంతరం భవన ఋషి భద్రవతీల కళ్యాణోత్సవం యజ్ఞం నిర్వహించడం జరుగుతుంది. యజ్ఞం అనంతరం భక్తులకు జంజాల పంపిణీ పాండిలవారీగా నిర్వహిస్తారు గాయత్రి మంత్రం ఉపదేశించి జంధ్యాలను మార్చుకుంటారు అనంతరం సాయంత్రం అలంకరించిన రథంపై ఉత్సవ విగ్రహాలను ఉంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా స్వామి వారిని ఊరేగిస్తారు ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షులు మేక నాగరాజ్ బొమ్మరి గంగాధర్ లు భక్తులను కోరారు

## తాండ్ర,పోతేపల్లి మధ్యలో పౌల్ట్రీ ఫాములు నిర్మించొద్దని గ్రామస్తుల నిరసన

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర, పోతేపల్లి,లింగారెడ్డి పల్లి గ్రామాల పరిధిలో పౌల్ట్రీ ఫాములు నిర్మాణాలు చేయకూడదని గ్రామస్తులు ధర్నాకు దిగారు. దాదాపుగా 60 ఎకరాల విస్తీర్ణంలో పౌల్ట్రీ ఫామ్ లు కట్టడంతో కోళ్ల పెంపకం ద్వారా అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు,అధికారులు వెంటనే పౌల్ట్రీ ఫామ్ లకు అనుమతులు ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వావిళ్ళ సంజీవ్ యాదవ్, కాయితి సాయిరెడ్డి,బొల్లి ఈశ్వరయ్య,ఆంజనేయులు, అలీ, వావిళ్ళ వెంకటమ్మ, రాజశేఖర్,రంగయ్య, మల్లేష్ మరియు గ్రామస్తులు నిరసన కార్యక్రమంలో ఉన్నారు.

## కల్వకుర్తిలో వరలక్ష్మి వ్రతాలు

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)



కల్వకుర్తి పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో "వరలక్ష్మీ వ్రతం" సందర్భంగా మహిళలు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఉదయం లేచి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి వరలక్ష్మీ వ్రతం అనేది హిందూ సంప్రదాయంలో ఒక ముఖ్యమైన పండుగ అని వరలక్ష్మీ దేవి విష్ణుమూర్తి భార్య లక్ష్మీదేవి అవతారంగా భావిస్తారు. ఈ రోజున మహిళలు ఉపవాసం ఉండి వరలక్ష్మీ దేవిని భక్తితో పూజిస్తారు. తమ కుటుంబసభ్యుల ఆరోగ్యం, సుఖం కోసం దీవెనలు కోరుకుంటారు. ఈ కార్యక్రమంలో జూలూరు రమేష్ బాబు, శ్రీధర్, మహిళలు తదితరులు ఉన్నారు.

# అధికారులు చూపించిన వివరాలు చూసి షాక్‌కు గురయ్యా

## కేంద్ర మంత్రి బండి

-బిఆర్ఎస్ హయాంలో నా ఫోన్‌నే ఎక్కువగా ట్యాప్ చేశారు-బండి
-చివరికి జడ్జి ఫోన్ కాల్స్ కూడా విన్నారు:
-మావోయిస్టుల జాబితాలో మా పేర్లు చేర్చి ట్యాప్ చేశారు
-ఆ జాబితాలో రేవంత్, హరీష్‌రావు పేర్లు కూడా ఉన్నాయి
-ట్యాపింగ్ జరుగుతోందని అప్పట్లోనే చెప్పా-బండి సంజయ్
-వావివరుసలు లేకుండా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారు
-బిజెపి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నాచుట్టూ నిఘా పెట్టారు
-మా ఇంట్లో సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ చేశారు
-కెసిఆర్ హయాంలో సామాన్యులు కూడా ఫోన్లు మాట్లాడలేకపోయారు
-కెసిఆర్ కూతురు,అల్లుడి ఫోన్లనూ ట్యాప్ చేశారు-బండి..



సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్08తెలంగాణ పత్రిక :

కెసిఆర్ కొడుకు తన స్వలాభం కోసం ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడ్డాడని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాజకీయ నేతలు,వ్యాపారులు, అధికారులు, ఉస్మానియా ప్రొఫెసర్లతో పాటు చివరికి టీజీపీఎస్సీ పేపర్ లీకేజీ కేసును విచారిస్తున్న జడ్జి ఫోన్ కాల్స్ కూడా విన్నారు.ప్రభాకర్ రావు అనేవాడు లఫంగి.ఆయనను ఉరి తీయాలి. సమాజం వీళ్లని క్షమించదు,వీరికి ఉరిశిక్ష సరిపోదు,ట్యాపింగ్‌పై రేవంత్ సర్కార్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? కమిషన్లు,కమిటీలు వేస్తారు.నివేదికలు తీసుకుంటారు.కానీ,చర్యలు ఉండవు.?. జడ్జీల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు.. బీఆర్ఎస్,కాంగ్రెస్ మధ్య అండర్ స్టాండింగ్‌తోనే చర్యలు ఉండటం లేదు. కేసీఆర్ ఏం చెబితే, రేవంత్‌రెడ్డి అదే చేస్తున్నారు అన్ని బండి సంజయ్ అన్నారు.. ఈ కేసులో ఇన్ని ఆధారాలు ఉన్నా కెసిఆర్ కుటుంబాన్ని రేవంత్ సర్కార్ ఎందుకు అరెస్ట్ చేయడం లేదు అని ప్రశ్నించారు

# ప్రజాస్వామ్యాన్ని అణచివేసే కుట్రలో బిజెపి పాలు పంచుకుంటుంది : సిపిఎం మండల కార్యదర్శి కనికరపు అశోక్

జన్నారం మండల ప్రతినిధి ఆగస్టు 8 (తెలంగాణ పత్రిక)

బీహార్ రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని అణచివేసే కుట్రలో బిజెపి పాలు పంచుకుంటున్నదని సిపిఎం జన్నారం మండల కార్యదర్శి కనికరపు అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎం కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం జన్నారంలోని సుందరయ్య నగర్ లో సిపిఎం నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కనికరపు అశోక్ మాట్లాడుతూ బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లను ఎన్నికల కమిషన్ సహకారంతో లక్షలాది ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని, నీచాతి నీచమైన కుట్రలకు బిజెపి అడ్డ అని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ



ప్రశ్నించాలని ప్రజలను కోరారు.బీహార్ ఓటర్ల జాబితాను ప్రత్యేకంగా సమగ్రంగా సవరించాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఓటర్ల జాబితా నుంచి విదేశీయులను తొలగించాలని నిరాధారమైన సాకుతో, దాని కుట్రలో భాగంగా 64 లక్షల ఓట్ల తొలగింపు జరుగుతుందన్నారు. మైనారిటీలను,ఎస్సీలను, ఇతర ప్రతిపక్ష అనుకూల ఓటర్లను లక్ష్యంగా చేసుకొని దాదాపు 64 లక్షల ఓట్లు తొలగించడం పై తీవ్రమైన ఆరోపణలు వచ్చాయన్నారు. ముఖ్యంగా ఎస్సీ రిజర్వు నియోజకవర్గాల్లో 40% నుండి 60% వరకు ఓట్ల తొలగింపు జరిగిందన్న వాస్తవం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వ యంత్రాంగమైన ఎన్నికల సంఘాన్ని తమ రాజకీయ ప్రయోజనాల కొరకు బిజెపి వినియోస్తుందని సిపిఐఎం తీవ్రంగా ధ్వజమెత్తింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కూకటి కారు బుచ్చయ్య, అంబటి లక్ష్మణ్, దాసండ్ల రాజన్న, మగ్గిడి జయ, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలి

తుర్కపల్లి, ఆగస్టు 8 (తెలంగాణ పత్రిక)



ఆగస్టు 19 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లాలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 24న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ నాటినుండి నేటి వరకు నిరంతరం పేద ప్రజల పక్షాల నిలబడి పోరాడుతూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పార్టీ సిపిఐ పార్టీ అని పేదల పక్షాన నిలబడేది ఎర్రజెండా పార్టీ మాత్రమేనని అన్నారు. ప్రపంచంలో అత్యంత శ్రమజీవులు శ్రామికులు కలిగిన పెద్ద పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ప్రపంచంలో ఏ దేశంలోనైనా కమ్యూనిస్టులు ఉంటారని గుర్తు చేశారు కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ లాంటి ఇతర బూర్జువా పార్టీలు వారి ప్రాంతాలకు పరిమితమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ ,జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ ,ఎండి ఇమ్రాన్, మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య, సహాయ కార్యదర్శి గుంటుపల్లి సత్తయ్య, నాయకులు కలకొండ సత్యనారాయణ, మోత్కుపల్లి రాములమ్మ ,ధరావత్ నిమ్మ ,రేణుక, సుగుణ, సురేష్ పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో మార్చాలలో వరలక్ష్మి వ్రతాలు..



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామ శివాలయంలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా మహిళలు అమ్మ వారికి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు భారతి పాల్గొన్నారు,ఈ సందర్భంగా మహిళలు ఉదయానే లేచి భక్తిశ్రద్ధలతో పూజలు ప్రారంభించారు. వరలక్ష్మి దేవి విష్ణుమూర్తి భార్య లక్ష్మీదేవి అవతారంగా భావిస్తారు. ఈ రోజున మహిళలు ఉపవాసం ఉండి, వరలక్ష్మి దేవిని భక్తితో పూజిస్తారు. తమ కుటుంబసభ్యుల ఆరోగ్యం, సుఖం కోసం దీవెనలు కోరుకుంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు ఉన్నారు.

# భారీ వర్షాల దృశ్య అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 8:

నిరంతర వర్షాల దృష్ట్యా భారీ వర్షాలు వస్తే, అత్యవసర సమయంలో అప్రమత్తంగా ఉంటూ సాగునీటిని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆమె హాలియా 17 వ మైలు రాయి వద్ద, అలాగే 42 వ మైలు రాయి దేవులపల్లి వద్ద నాగార్జున సాగర్ ఎడమకాలువ ఎస్కేప్ ఛానెల్స్ ను పరిశీలించారు.అత్యవసర పరిస్థితులలో నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,తక్షణమే నీటిని ఎస్కేప్ ఛానెల్ ద్వారా స్ట్రీమ్ కు పంపించాలన్నారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ గోపీనాథ్ తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ పాశుద్ధ్య కార్మికులకు సన్మానించిన

-తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి.

శివంపేట/తెలంగాణ పత్రిక 08

మండల కేంద్రమైన శివంపేట రైతు వేదికలో పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న పరిసరాల పరిశుభ్రతకు మంచి మూలమణి వారు అన్నారు పరిసరాల పరిశుభ్రతకు వారు మూల కారణం అని కూడా ఆయన అన్నారు. వారి సమస్యలను మంత్రి సీతక్క ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తమ వంతు కృషి చేస్తామని తెలంగాణ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. పంచాయతీ కార్మికులు పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో చెప్పారు. నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజ రెడ్డి మాట్లాడుతూ వచ్చే శీతాకాలం ఆయా గ్రామపంచాయతీ కార్మికులకు తన సొంత నిధులతో స్వెటర్లను పంపిణీ చేస్తానని సభలో తెలిపారు. వారి సమస్యలను నెలనెలా వేతనాలు వచ్చేలాగా రాష్ట్ర మంత్రిని దృష్టికి తీసుకెళ్తామని సభలో పంచాయతీ కార్మికులకు హామీ ఇచ్చారు. భారత



రాజ్యాంగంలో అనేక పంచాయతీరాజ్ చట్టాలను స్వర్గీయ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి ఉన్నప్పుడు రూపొందించడం జరిగిందన్న విషయాన్ని కూడా వారు గుర్తు చేశారు. మహాత్మా గాంధీ ఆలోచన విధానాన్ని మళ్లీ గుర్తు చేయడం పట్ల కృషి విజ్ఞాన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ చైర్మన్ లక్ష్మీ కాంతారావు అభినందించారు. ముందుగా పంచాయతీ కార్మికులకు మహిళలకు గ్రామీణ అభివృద్ధి కృషి విజ్ఞాన్ సంస్థ చైర్మన్ లక్ష్మి కాంతారావు దుస్తులు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి రాజు యాదవ్ నరసింహారెడ్డి. మండల



కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ కుమార్ గుప్త బి శ్రీనివాస్ గౌడ్ వారాల గణేష్ అంజయ్య. ఎండి దావూద్ మోహన్ గౌడ్. మెదక్ జిల్లా రైతు సంఘాల రక్షణ సమితి అధ్యక్షులు మైసయ్య యాదవ్ మిరియాల చంద్రశేఖర్ గుప్త. మోహన్. మండల ఏవో లావణ్య. ఆయా పత్రిక విలేకాలను షేక్ అబ్దుల్ అజీజ్. బాలేష్ మహేష్ గౌడ్ నరసింహులు గౌడ్ లను ఘనంగా తెలంగాణ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి సన్మానించారు. ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్మిక సంఘం నాయకులు శంకర్. పంచాయతీ కార్మికులు మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# వికలాంగ పెన్షన్ దారుల మహాసభను విజయవంతం చేయాలి

కొడకొండ్ల ఆగస్టు 8 ( తెలంగాణ పత్రిక) :



వికలాంగ పెన్షన్ దారుల మహాసభను విజయవంతం చేయాలని ఎంఆర్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ దివ్యాంగులకు పిలుపునిచ్చారు. ఈనెల 12 న పాలకుర్తి మండలకేంద్రంలోని బషారత్ గార్డెన్ ఫంక్షన్ హాలులో నిర్వహించనున్న ఈ సభకు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా రానున్నారని తెలిపారు.మండలకేంద్రంలోని సీతరామగార్డెన్లో శుక్రవారం నిర్వహించిన వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల మండల సదస్సుకు వీహెచ్ పీఎస్ మండల ఇంచార్జి బిర్రు నాగేష్ మాదిగ అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఆర్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ, వీహెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్ లు మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 కు, వృద్ధులు, వితంతువుల చేయూత పెన్షన్ 2016 నుండి 4000 వరకు, కండరాల క్షీణత రోగులకు, ఇతర తీవ్రమైన రోగులకు 15000 రూపాయలకు ఆంధ్రప్రదేశ్ లో లాగా పెంచి, తెలంగాణ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ని నిలబెట్టుకోవాలని గుర్తుచేశారు.డిసెంబర్ లోనే పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా నేటికీ పింఛన్లు పెంచకుండా వారి పెన్షన్ డబ్బులను పక్కదారి పట్టించి ద్రోహం చేశారని మండిపడ్డారు. వారికి ఇచ్చే పెన్షన్ నెలకు 2 వేల చొప్పున లెక్కేసిన నెలకు వెయ్యి కోట్లతో 20 నెలలుగా 20వేల కోట్ల రూపాయల డబ్బుల్ని వారికి ఖర్చు చేయకుండా దగా చేశారని అన్నారు. పెన్షన్ మీదనే ఆధారపడి జీవించే ప్రజల్ని గాలికి వదిలేసి పాలన చేస్తే ముఖ్యమంత్రికి వారి గోస పట్టదా? అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలోఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ ఎంఎస్పీ మండల ఇంచార్జి జెరిపోతుల సుధాకర్ వీహెచ్ పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లపు వెంకటేష్, మాజీ జిల్లా అధ్యక్షురాలు మౌలాబి, అనంతోజ్ రవి, ఏడమ రామకృష్ణ , పురుగుజ్జల కవిత, నర్రా సోమయ్య తదితరులు పాల్గొన్నారు

# వరలక్ష్మీ వ్రతం పూజలో పాల్గొన్న

-ఆలయ మాజీ చైర్మన్ విరాటి రవీందర్ రెడ్డి దంపతులు స్వర్ణలత



పరకాల నియోజకవర్గం ఆగస్టు 8 (తెలంగాణ పత్రిక):



వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించి ఘనంగా వరలక్ష్మి వ్రతం జరిపించిన కొమ్మాల లక్ష్మి నరసింహ ఆలయ మాజీ చైర్మన్ విరాట్ రవీందర్ రెడ్డి స్వర్ణలత. ఆలయంలో పళ్లెంలో కలశం పెట్టుకుని అమ్మవారిని బంగారు ఆభరణాలు పట్టు వస్త్రాలు తమలపాకులు ఫల పుష్పాలతో అలంకరించారు.ఈ సందర్భంగా మాజీ చైర్మన్ మాట్లాడుతూ శ్రావణమాసం పురస్కరించుకొని శుక్రవారం మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతాలు ఘనంగా జరుపుకున్నారని. శ్రావణమాసం పౌర్ణమికి ముందు శుక్రవారం రోజున వరాలిచ్చే కల్పవల్లి అమ్మవారికి ప్రత్యేకంగా వ్రతాలు జరుపుకుంటారు. ఈ వ్రతాలు చేయడం వల్ల లక్ష్మీదేవి కృపా కటాక్షలు కలిగి అష్టైశ్వర్యాలు లభిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. అంతేకాకుండా సకల శుభాలు కలుగుతాయని, స్త్రీలు దీర్ఘ కాలంగా సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం ఆచరించడం తప్పని సరే అని హిందూ పురాణాలు చెప్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రామాచార్యులు శ్రీనివాస్ పని భజన మండలి తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో వాతావరణ హెచ్చరికల కంట్రోల్ రూమ్ ఏర్పాటు

-సబ్ కలెక్టర్ నారాయణ అమిత్




తెలంగాణ పత్రిక మిర్యాలగూడ ఆగస్టు 8:

మిర్యాలగూడ పట్టణంలో వాతావరణ హెచ్చరికల కంట్రోల్ రూమ్ ను శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ప్రారంభించారు.ఇండియన్ మెట్రోలాజికల్ డిపార్ట్మెంట్, హైదరాబాద్ నుండి జారీ చేసిన హెచ్చరికల మేరకు నల్లగొండ జిల్లాలో భారీ వర్షపాతం దృష్ట్యా జిల్లాలోని ప్రతి డివిజన్ పరిధిలో ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు మిర్యాలగూడ సబ్-కలెక్టర్ కార్యాలయము నందు కంట్రోల్ రూమ్ ను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ప్రారంభించారు.సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ నంబర్( 24ఐ 7 )086892 95001 మిర్యాలగూడ డివిజన్ ప్రజలు వాతావరణ సమాచార కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

చారకొండ మండలం జూపల్లి గ్రామానికి చెందిన చింతకుంట్ల కిష్టమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోనే ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకోవడం జరిగింది నిరుపేద కుటుంబానికి చెందిన కావడంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడంతో 25,000 రూపాయల చెక్కును శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు యాదవ్ అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, వెంకటయ్య, సిరాజ్,మరియు గ్రామస్తులు ఉన్నారు.

# మోతాదుకు మించి ఎరువులు వాడడం వల్ల నేల స్వభావం తగ్గిపోయి రైతులకు నష్టం ఏర్పడుతుందని

-వెల్దుర్తి వ్యవసాయ విస్తరణ అధికారి మజీద్ అలీ

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,08 (తెలంగాణ పత్రిక):



మోతాదుకు మించి ఎరువులు వాడడం వల్ల నేల స్వభావం తగ్గిపోయి రైతులకు నష్టం ఏర్పడుతుందని వెల్దుర్తి వ్యవసాయ విస్తరణ అధికారి మజీద్ అలీ అన్నారు. మండల కేంద్రంలోని పలు వ్యవసాయ పొలాలను సందర్శించిన వ్యవసాయ అధికారులు యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. మూడు విడతల్లో ఎకరాకు 60 కిలోలు మాత్రమే యూరియా వాడాలని సూచించారు. అధిక యూరియా వాడడం వల్ల పెట్టుబడి పెరిగి, పంట దిగుబడి తగ్గిపోతుందని తెలిపారు.

# కొత్త గ్రామంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, ప్రజల విముక్తి కోసం పోరాడి అమరుడైన పండుగ సాయన్న జయంతి వేడుకలను వెల్దండ మండలం కొత్త గ్రామంలో పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని ముదిరాజ్ సంఘం నాయకులు అన్నారు. గ్రామపంచాయతీ ప్రధాన కూడలిలో పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు.పండుగల సాయన్న చిత్రపటాన్ని ట్రాక్టర్ పై డీజే చప్పుల మధ్య ఊరేగింపు చేశారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం బొల్లు బాలకృష్ణ. జెసిబి మల్లేష్. తావిటి జంగయ్య. ప్రవీణ్. రాజు. కొండల్. తిరుపతయ్య. శేఖర్. శ్రీను.నాయకులు యువకులు పెద్ద ఎత్తున ఉన్నారు.

# గుండె పోటుతో బీఆర్ఎస్ నేత మృతి

తెలంగాణ పత్రిక ఆగస్టు 08



సంగాడ్డి జిల్లా ఉమ్మడి పుల్కల్ మండలంలోని కొర్పోల్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గుండెపోటుకు గురై మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చందపురం శ్రీనివాస్ (55) గుండెలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హైద్రాబాద్ లోని ఓ ప్రైవేట్ అసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. శ్రీనివాస్ మృతి పార్టీకి తీరనిలోటని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, బీఆర్ఎస్ పార్టీ మండలాద్యక్షుడు మాచర్ల విజయకుమార్ ,శివకుమార్ అన్నారు.

# ప్రవాసీ ప్రజావాణి ని ఆశ్రయించిన గల్ఫ్ కుటుంబం




భీమారం తెలంగాణ పత్రిక ఆగస్టు 8

జగిత్యాల జిల్లా భీమరం మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన బొల్లెజి కిషన్ ఇటీవల ఓమాన్ దేశంలో మృతి చెందారు. మృతుని కుటుంబం కోరుట్ల పట్టణంలో స్థిరపడ్డారు. రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, ఓమాన్ లోని కంపెనీ యాజమాన్యం నుండి ఎనిమిది నెలల జీతం బకాయిలు, పన్నెండు సంవత్సరాల ఉద్యోగం అనంతరం ప్రయోజనాలు (ఎండ్ ఆఫ్ సర్వీస్ బెనిఫిట్స్) ఇప్పించాలని మృతుని భార్య శంకరమ్మ, కుమారుడు రాజ్ కుమార్ లు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట హైదరాబాద్ లోని ప్రవాసీ ప్రజావాణిలో శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు గల్ఫ్ మృతుడి కుటుంబానికి మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో ఖతార్ ఇండియన్ ఎంబసీ ఆధ్వర్యంలో నడిచే ఇండియన్ కమ్యూనిటీ బెనివలెంట్ ఫోరం (ఐసిబిఎఫ్) ప్రతినిధి ఖాజా నిజముద్దీన్, డా. అజయ్ (టాంకాం), భార్గవి, జకి, సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

గుండాల, తెలంగాణ పత్రిక:

సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు పార్లమెంట్లో చట్టం చేయాలని ప్రజాస్వామ్య పద్దతుల్లో శాంతియుతంగా నిరసన దీక్ష చేపట్టగా భువనగిరి ఏసీపీ ఆదేశాల మేరకు పోలీసులు దీక్షా శిబిరాన్ని తొలగించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి యండి జహాంగీర్,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ,మాటూరి బాలరాజు జిల్లా కమిటీ నాయకులను బలవంతంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్భందించడాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు ఓ ప్రకటనలో ఖండించారు. శుక్రవారం గుండాలలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో నిర్వహిస్తున్న నిరసన దీక్షకు ఏసీపీ రాహుల్ రెడ్డితో జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ గారు మాట్లాడి లిఖితపూర్వకంగా తెలిపినప్పటికి పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి టెంటును తొలగించి నిరసన దీక్షను భగ్నం చేశారని తెలిపారు.ఆయన వెంట మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ,యండి ఖలీల్,సైదులు ఉన్నారు.

# వృద్ధురాలి హత్య ఘటనపై కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

-ప్రేమలత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే సత్యం,మాజీ మంత్రి జీవన్ రెడ్డి

కొడిమ్యాల, ఆగస్టు 08:(తెలంగాణ పత్రిక)

కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామం.సింగిల్ విండో చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు మేనేని రాజనర్సింగరావు తల్లి మేనేని ప్రేమలత ఇటీవల హత్యకు గురైన విషయం తెలిసిందే.ఈ దారుణ ఘటనపై చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, మాజీ మంత్రి శ్రీ జీవన్ రెడ్డి శుక్రవారం ప్రేమలత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారు బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, హత్యకు దారి తీసిన కారణాలపై కుటుంబ సభ్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని



వేగవంతమైన న్యాయం కోసం పిలుపునిచ్చారు.ఈ పరామర్శలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరి నారాయణ,నాయకులు గాజుల శంకర్ గౌడ్,గాజుల అజయ్ గౌడ్, శంకర్ గౌడ్. గోల్కొండ రాజు, చిర్ర చింటూ,



అంతడుపుల జలంధర్, అజయ్ రెడ్డి, రమణా రెడ్డి, తాళ్ళపెల్లి విక్రమ్, మహ్మద్ సుల్తాన్ అనంతరం టి యు డబ్ల్యూ జె ఐజేయు.పాత్రికేయ మిత్రులు పరామర్శించారు.

# దండేపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన ఏసిపి



-బాధితులకు వెంటనే న్యాయం జరిగేలా చూడాలి మంచిర్యాల డీసీపీ భాస్కర్

తెలంగాణ పత్రిక ఆగస్టు 8 దండేపల్లి

రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ దండేపల్లి పోలీస్ స్టేషన్ ను మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్.,జోన్ పోలీస్ స్టేషన్ ల విజిట్ లో భాగంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న డీసీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ సందర్శించి పిటిషన్ లను వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి పోలీస్



స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, లా అండ్ ఆర్డర్ ఇష్యూస్, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. డీసీపీ పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల, పిడియస్ రైస్, గుడుంబా సరఫరా, విక్రయం,



అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, చట్టం వ్యతిరేకమైన కార్యకలా పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, దండేపల్లి ఎస్ ఐ తైసినద్దీన్ సిబ్బంది పాల్గొన్నారు

# లక్ష్మీ సాయి మోడరన్ హాస్పిటల్ లో ఆరోగ్య శ్రీ సేవలు అందుబాటులో

ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

– డాక్టర్ రవికుమార్

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 8:

మిర్యాలగూడ పట్టణంలోని ప్రముఖ లక్ష్మీ సాయి మోడరన్ కంటి, ప్రసూతి హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ ఈ హెచ్ ఎస్ ద్వారా వర్తించే కంటి పరీక్షలు ఆపరేషన్ లను పూర్తి ఉచితంగా నిర్వహిస్తున్నామని డాక్టర్ రవికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వారు హాస్పిటల్ లో నిర్వహించిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ 2011లో మా యొక్క హాస్పిటల్ ను ప్రారంభించడం జరిగిందని నేటి వరకు ఎంతోమంది కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి సరైన



ఆపరేషన్లు సలహాలు సూచనలతో వైద్యం చేసి కంటి చూపును మెరుగుపరిచామని తెలిపారు.నల్గొండ జిల్లాలోని ప్రథమంగా మా హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ సేవలతో పాటు పూర్తి ఉచితంగా ఈ హెచ్ ఎస్ పథకం ద్వారా ఎ స్కాన్ బి స్కాన్ లతోపాటు పలు రక్త పరీక్షలు ఈ హెచ్ ఎస్ ద్వారా నూతన టెక్నాలజీ అయిన లేజర్ ట్రీట్మెంట్ తో పూర్తి ఆపరేషన్ నగదు రహితంగా నిర్వహించడానికి ప్రభుత్వం ద్వారా అనుమతులు లభించాయని తెలిపారు.ఆరోగ్యశ్రీ లో లేనటువంటి క్యాటరాక్ట్ ఆపరేషన్లు పూర్తి ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు ఆపరేషన్ చేయించుకున్న రెండు గంటల వ్యవధిలో డిశ్చార్జి చేయడం జరుగుతుందని మరుసటి రోజు నుండి వారి సొంత పనులను సులభంగా చేసుకోవచ్చని ఆయన అన్నారు.ఈ యొక్క సేవలను మిర్యాలగూడ పరిసర ప్రాంత ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.

# శ్రావణ పౌర్ణమియే రాఖీ పండగ

-ఇదేరోజు యజ్ఞోపవీత ధారణ

తిరుమల,ఆగస్ట్8తెలంగాణ పత్రిక:

శ్రావణమాసంలో అనేక పర్వదినాలు వస్తుంటాయి. విష్ణుమూర్తి జన్మనక్షత్రం శ్రవణం. ఈ నక్షత్రం చంద్రునితో కూడిన మాసం కావడంతో శ్రావణమాసం అంటారు. ఈ మాసంలో వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. ఆకాశం మబ్బులతో వెండికొండలను తలపిస్తుంటుంది. పూర్వకాలం వేద అధ్యయనం శ్రావణమాసంలోనే ప్రారంభమయ్యేది. విష్యత్‌పురాణంలో రక్షాబంధన్ గురించి వివరించారు. బలి చక్రవర్తిని విష్ణుమూర్తి దేవతల కోరిక మేరకు బంధిస్తాడు. అయితే ఈ బంధం అతనికి రక్షణగా నిలుస్తుందని వరమిచ్చినట్టు తెలుస్తోంది. పాల్కురికి సోమనాథుడు ఈ పౌర్ణమిని నూలి పున్నమిగా అభివర్ణించాడు. కర్ణాటకలో నారికేళ పున్నమిగా పండగ నిర్వహిస్తారు. శ్రావణ పూర్ణిమను భారతదేశమంతా స్థానిక సంప్రదాయాల నేపథ్యంలో వేడుకగా నిర్వహిస్తుంటారు. నార్లీ పండగ, నూలి పున్నమి ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. భారతావనిలో శ్రావణ పౌర్ణమిని పర్వదినంగా పాటించడం వేదకాలం నుంచీ ఉంది. వేదాధ్యయనం చేసేవారు ఉపాకర్మ అనే పేరుతో శ్రావణ పౌర్ణమి రోజున విశేష కార్యాలను నిర్వర్తిస్తుం దేవారు. వారి నియమాలలో ఒకటైన యజ్ఞోపవీతధారణకు ఈ రోజున ప్రాధాన్యాన్ని ఇస్తుండేవారు. ఉపనయనం అనే విధి సంస్కారం దీనికి ఆధారంగా ఉండేది. యజ్ఞోపవీతాన్నే యజ్ఞ సూత్రం అని కూడా అంటారు. ఈ పౌర్ణమినాడు మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో సముద్రతీర వాసులు సముద్రం దగ్గరకు వెళ్లి సముద్రుడిని పూజించి కొబ్బరికాయలను కొడతారు. అందుకే దాన్ని నార్లీ పౌర్ణమి అనిపిలుస్తారు. వేదకాలంలో ఇది సాక్షాత్తు విష్ణుశక్తి స్వరూపంగా ఉన్నట్లు తెలుస్తోంది. రక్షా బంధాన్ని ఇప్పట్లోలా సోదరి, సోదరుడికి కట్టడమనేది తొలిరోజుల్లో ఉండేది కాదు. భర్త చేతికి భార్య కట్టేది. శత్రు జయాన్ని కలిగిస్తాయన్న నమ్మకంతో ఆవాలు, అక్షతలను వేసి పొట్లం కట్టేవారు. ఆవాలు, అక్షితలను రక్షాద్రవ్యం అనేవారు. ఈ రక్షాద్రవ్యాలున్న పొట్లాన్ని ఒక పరిశుభ్రమైన వస్త్రంలో ఉంచి మూటకట్టేవారు. దాన్ని పీఠంపై ఉంచి పూజించిన తర్వాత దాన్ని పురోహితుడితో చేతికి కట్టించుకునేవారు. పూజ చేసిన ఆ పొట్లం విష్ణుశక్తికి ప్రతిరూపమని నమ్మకం. ఆరోజుల్లో రాక్షసులకు, దేవతలకు చాలాకాలం యుద్ధం జరిగింది. రోజురోజుకూ దేవతల శక్తి సన్నగిల్లడం చూసిన ఇంద్రుని భార్య శచీదేవి శ్రావణ పౌర్ణమి నాడు విధివిధానంగా రక్షను రూపొందించి విష్ణుశక్తి స్వరూపమైన ఆ రక్ష మహిమను,




శ్రావణ పౌర్ణమి విశేషాలను వివరించి దాన్ని ఇంద్రుడి చేతికి కట్టింది. ఆ తర్వాతే ఇంద్రుడు రాక్షసులను జయించగలిగాడు... ఇలా ఆనాడు ఒక భార్య భర్త చేతికి రక్షా బంధాన్ని కట్టిన సందర్భం ఉంది. కాలక్రమంలో ఆవాలు, అక్షతలు వేసి పూజించి కట్టిన పొట్లం నేడు రాఖీకి మధ్యలో పువ్వుగానో, కుచ్చుగానో మారిపోయి ఉండవచ్చని చెబుతారు. తర్వాత కాలంలో ఇది అన్నకు చెల్లెలు రాఖీగా కట్టే సంప్రదాయంగా మారిపోయి ఉండవచ్చు.

# ఫసల్‌బీమా యోజనతో రైతులకు అండ

-ప్రభుత్వ నిర్ణయంతో రైతుల్లో ఆనందం

హైదరాబాద్,ఆగస్ట్8:

కేంద్రం తీసుకుని వచ్చిన ఫసల్ బీమాలో చేరాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రైతులకు మేలు జరుతుందని కూడా తెలిపింది. రైతులను ఆదుకునే క్రమంలో పసల్ బీమా యోజనలో చేరడం, రైతల కిస్తీకూడా ప్రభుత్వమే భరిస్తుందిన సిఎం, డిప్యూటి సిఎంలు కూడా వెల్లడించారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం రైతాంగానికి వెన్నుదన్నుగా నిలుస్తుంది..ప్రకృతి కరుణించక అనుకోని వైపరీత్యాలతో పంట నష్టపోతూ... ఇక వ్యవసాయం వద్దు అనుకునే రైతన్నకు ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన అండగా నిలుస్తోంది. దేశానికి వెన్నుముక రైతు , రైతు పంటలు పండిస్తేనే ప్రజలకు ఐదు వేళ్ళు నోట్లోకి వేలుతాయి. అలాంటి రైతు తాము పండించిన పంటకు అకాల వర్షాలతోనో అనుకోని వైపరీత్యాలతో పంట నష్టపోతే అ రైతు పరిస్తితి ఏంటి అనుకునే తరుణంలో ఫసల్ బీమాయోజన వారికి ఆసరాగా నిలిచింది. పంట నష్టపోయిన రైతన్నను అమ్మలా అదుకుంటూతుంది. వ్యవసాయం దండుగ అని గతంలో అన్న రైతుకు వ్యవసాయం పండుగా అనేలా ప్రతి రైతు ప్రకృతి వైపరీత్యాలకు బెదరకుండా తమ భూమిని సాగు చేసి వ్యవసాయాన్ని చేసే ధైర్యాన్ని ఇస్తుంది.. ఫసల్ బీమా యోజన పథకం. రైతు తాము పండించే పంట పెట్టుబడి ఎకరాకు అందులో రెండు శాతం ఫసల్ బీమా పథకం ప్రీమియం కడితే చాలు వరిపంటకు ఎకరాకు 34 వేల బీమా ఉండగా అందులో రెండు శాతం అంటే 680 రూపాయలు ప్రీమియం కడితే చాలు అలగే మొక్క జొన్న ... వేరుశనిగే పంటలకు రెండు శాతం ఉండగా పసుపు పంటకు మాత్రం 3.5 శాతం ప్రీమియం చెల్లించాల్సి ఉంది.. దీంతో రైతుకు ఎదురయ్యే ఇబ్బందులు తెగుళ్ళు .. వడగళ్ళు.. పిడుగులు.. అకాల వర్షాలతో పంట నష్టపోతే ఆ రైతుకు ఫసల్ బీమా రక్షణగా నిలుస్తుంది.. వీటితో పాటు ఇందులోనే వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ద్వారా పత్తి పంటతో పాటు మిర్చిపంటకు కూడా రైతు 5 శాతం ప్రీమియం చెల్లిస్తే వాతావరణం అనుకులించ కున్న వేసిన విత్తనం మొలకేత్తకపోయిన రైతుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంట పెట్టుబడి నష్ట పోకుండా ఫసల్ బీమా పథకం అండగా నిలుస్తుంది. పంటకోత తర్వాత జరిగే నష్టాలకూ బీమా వర్తిస్తుంది. పంటనష్టం జరిగిందని తెలియగానే బీమా మొత్తంలో 25 శాతం మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు. అంతేకాదు క్లెయిమ్ సెటిల్ కోసం పంట నష్టాన్ని అంచనా వేయటానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడతారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా పంట కోత సమాచారాన్ని ఫొటోలు తీసి, అప్‌లోడ్ చేస్తారు. గతంలో ఎన్నో పంట బీమా పథకాలు ఉన్న కూడా తాము అకాల వర్షాలతో నష్టపోయే వాళ్ళమని... ఇప్పుడు ఫసల్ బీమాపై వ్యవసాయ అధికారులతో పాటు బ్యాంకు అధికారులు అవగాహన కల్పించడంతో తాము వ్యవసాయం అంటే కష్టం కాదని వ్యవసాయాన్ని ఇష్టంతో చేసుకుతున్నామని రైతులు తెలుపుతున్నారు.